

మరవరాని మన చరిత్ర
రూ॥40/-
పేజీలు:40
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★



రాష్ట్రానికి 7 నవోదయాలు
కేంద్రమంత్రివర్గం నిర్ణయం

ఆటో కార్మికుల సమ్మె
తాత్కాలిక విరమణ

అలా విదేశీపర్యటనలు...
ఇలా ఒప్పందాలు ఎలా!

లోపలి పేజీల్లో



సంపుటి 27, సంచిక: 171 | శనివారం | 07-12-2024 | హైదరాబాద్ Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar పేజీలు: 12 | వెల రూ. 5.00




## గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు కుదరదు

### తేల్చిచెప్పిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ :** గ్రూప్–1 అంశంలో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. గ్రూప్–1 నోటిఫికేషన్ రద్దు కుదరదని సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. నోటిఫికేషన్ రద్దు, మెయిన్స్ వాయిదా వేయాలని కోరుతూ వేసిన పిటిషన్ కొట్టివేసింది. కొత్త నోటిఫికేషన్ చట్టవిరుద్ధమని కొందరు అభ్యర్థులు గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రిలిమ్స్‌లో 14 తప్పులున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. గ్రూప్–1 మెయిన్స్ వాయిదా తరువాయి 2లో

# 6 కాదు.. 160

కాంగ్రెస్ ప్రజా పాలనలో తొలి ఏడాదిలోనే వినూత్న కార్యక్రమాలు

'మహాలక్ష్మి' పథకంతో మొదలు

రోజుకో వినూత్న ఆలోచనతో అడుగులేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

తెలంగాణలో అన్ని రంగాల్లో సమ్మిళిత అభివృద్ధి

ప్రజాపక్షం / హైదరాబాద్

"కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఆరు నూరైంది. మార్పు మొదలైంది. ప్రజలకు ఇచ్చిన మాటను ప్రజా ప్రభుత్వం నూటికి నూరు పాళ్ల నిలబెట్టుకుంది. తొలి ఏడాదిలోనే సుస్థిర ప్రజాస్వామిక పాలనతో దేశంలోనే తెలంగాణను ఆదర్శంగా నిలబెట్టింది. అధికారం చేపట్టినప్పటిన తొలి రోజు నుంచే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని రంగాల్లో తెలంగాణ సమ్మిళిత అభివృద్ధికి నిరంతరం సమీక్షలు, సమావేశాలు నిర్వహించారు. కేవలం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలకే పరిమితం తరువాయి 2లో






## కాంగ్రెస్ ప్రజాప్రభుత్వానికి ఏడాది

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి శనివారం నాటికి ఏడాది పూర్తయింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014 నుంచి 2023 వరకు బిఆర్‌ఎస్ అధికారంలో ఉండగా, 2023 నవంబర్ 30న జరిగిన ఎన్నికల్లో 64 ఎంఎల్‌ఎ స్థానాలతో కాంగ్రెస్ అధికారంలోనికి వచ్చింది. అనంతరం 2023 డిసెంబర్ 7న ఎల్. బి స్టేడియంలో అప్పటి టిపిసిసి అధ్యక్షుడు ఎ.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత 2024 మేలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఎనిమిది ఎంపి స్థానాలను కైవసం చేసుకుని, తన విజయ పరంపరను కొనసాగించింది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన పలు నిధులను రాబట్టడంతో పాటు ప్రత్యేక నిధులు, పలు ప్రాజెక్ట్‌ల నిమిత్తం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ శాఖలకు తరువాయి 2లో


(ఫైల్ ఫోటోలు)



## ఇరిగేషన్ ఎఇఇకి 19 బ్యాంక్ లాకర్లు!

రెండు లాకర్లలోనే రెండు కిలోల బంగారం

ఇంకా 17 లాకర్లు తెరవాల్సి ఉంది

ఆరు నెలల నుంచి సోదాలు

ప్రజాపక్షం/హైదరాబాద్

నీటిపారుదల శాఖ హైదరాబాద్ విభాగంలో ఎఇఇ హేరూర్ నికేష్ కుమార్‌కు మొత్తం 19 బ్యాంక్ లాకర్లు ఉన్నట్లు ఎసిబి అధికారులు గుర్తించారు. వీటిలో రెండు లాకర్లు నికేష్ కుమార్ పేరుతో ఉండగా మిగతా 17 లాకర్లు బినామీలైన స్నేహితులు, తరువాయి 12లో

# టియర్ గ్యాస్‌తో రైతులపై పోలీస్ దాడి

కొందరు రైతులకు గాయాలు, ఆసుపత్రికి తరలింపు

ఉక్కిరిబిక్కిరై వెనక్కు పరుగు తీసిన 101మంది జాతా రైతులు

అర్థాంతరంగా ఆగిన ఢిల్లీ పాదయాత్ర

**శంభు :** పంజాబ్–హర్యానా సరిహద్దుల నుండి ఢిల్లీ వరకూ 101 మంది రైతులు ప్రారంభించిన పాదయాత్రను పోలీసులు అడ్డుకున్నారు. పెద్దసంఖ్యలో బాష్పవాయుగోళాలు ప్రయోగించి రైతులను ఉక్కిరిబిక్కిరి చేశారు. రైతులు నోళ్ళు, ముక్కులూ, కళ్ళూ మూసుకుని వెనక్కు పరుగులు తీశారు. భాష్పవాయువు పొగ మబ్బులా వారిని చుట్టుముట్టడంతో దాని నుండి తప్పించుకునేందుకు మరికొందరు రైతులు గోనె సంచులను తలమీదనుండి శరీరమంతా కప్పుకుని వెనక్కు వెళ్ళారు. బలప్రయోగంతో వారు బయలుదేరిన ప్రదేశం తరువాయి 2లో






# ఎవరికీ భయపడొద్దు

తగిన మేరకే ప్రోటోకాల్ పాటించాలి

బాధితులు, పోలీసులు ఫ్రెండ్లీగా ఉండాలి

హోంగార్డులకు జనవరి నుంచి జీతాల పెంపు

ఎస్‌డిఆర్‌ఎఫ్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

పోలీసులు ఎవరికీ భయపడాల్సిన పనిలేదని, ప్రోటోకాల్స్ ఎంతవరకు పాటించాలో అంతే పాటించాలని సిఎం రేవంత్‌రెడ్డి పోలీసులకు సూచించారు. తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని ఎన్‌టిఆర్ మార్గ్‌లోని హెచ్‌ఎండిఎ గ్రౌండ్స్‌లో జరిగిన ప్రజా పాలన విజయోత్సవాల్లో రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే.. పోలీసులు బాధితులతో ఫ్రెండ్లీగా ఉండాలని.. తరువాయి 12లో


అరుణాంజలి

నీవు ఉన్న క్షణాలు ఆనందమయం
మా ఆశ, శ్వాస నీవై బతికాం
మా నుంచి దూరమై విషాదాన్ని మిగిల్చావు
నీ గమ్యం పేదల అభ్యున్నతి
నీ లక్ష్యం సమసమాజ నిర్మాణం
నీ గమ్యం వైపు నడుస్తూ
నీ లక్ష్యసాధనకు పున:రంకితమవుతూ...



అమరజీవి పోటు ప్రసాద్ గారు
సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి
జననం : 01-09-1960 మరణం : 27-11-2024

భాష్పాంజలి ఘటిస్తూ...

మాతృమూర్తి: పోటు సక్కుబాయి
సతీమణి : పోటు నిర్మల
కుమారుడు - కోడలు : పోటు రాజా సాత్విక్ - మౌనిక
మరియు కుటుంబ సభ్యులు

సంస్మరణ
ది.08-12-2024 ఆదివారం ఉదయం 10-00 గం॥లకు
స్థలం : ఎస్ఆర్ కళాశాల (పాత మమత మెడికల్ కళాశాల, పువ్వాడ ఆడిటోరియం) రోటరీ నగర్, ఖమ్మం .
గమనిక : ఇదే కార్డుగా భావించగలరు



అశ్రునివాళి



కీ॥శే॥ గరికపాటి రాఘవయ్య గారు
మరణం : 28-11-2024

అనురాగం, ఆప్యాయత, మంచితనానికి
మారుపేరుగా నిలిచిన
మీ నిష్క్రమణం మాకు తీరని లోటు
మీ జ్ఞాపకాలు మా మదిలో
ఎల్లప్పుడు మెదులుతూనే
ఉంటాయి. మీ పవిత్రాత్మకు
శాంతి చేకూరాలని
భగవంతున్ని ప్రార్థిస్తూ..
శోకతప్త హృదయాలతో...

కుటుంబ సభ్యులు
సహచరిణి : గరికపాటి వెంకటరత్నమ్మ

కుమార్తెలు - అల్లుళ్లు :
చల్లా సత్యావతి - వెంకటరామారావు
బోయపాటి నాగశిరోమణి-అప్పారావు(లేటు)
మునగాల సంధ్యారాణి - వెంకటేశ్వరరావు

కుమారులు - కోడళ్లు :
గరికపాటి వెంకటరావు-అన్నపూర్ణ
గరికపాటి ఆంజనేయప్రసాద్-నాగమణి
మరియు మనుమలు, మనుమరాండ్రు

పెద్ద కర్మ : ది.08-12-2024 ఆదివారం
స్థలం : మా స్వగృహం సాయిబాబా టెంపుల్ రోడ్, కరుణగిరి ఎదురుగా, కేంద్రీయ విశ్వవిద్యాలయం దగ్గర, ఖమ్మం.

# ఫోకస్ సైన్స్

# భూమి దిగువ కక్ష్యలో పెరుగుతున్న ఉపగ్రహాలు.. అంతరిక్ష శిథిలాలు

భూమి దిగువ కక్ష (లో ఎర్త్ ఆర్బిట్/ ఎల్‌ఇఒ)లో పెరుగుతున్న ఉపగ్రహాలు, అంతరిక్ష శిథిలాలు సవాళ్లను విసురుతున్నాయి. ప్రపంచ దేశాలు పరస్పర సహకారంతో, ఈ సమస్యను పరిష్కరించకపోతే, భవిష్యత్తులో ఈ కక్షగల కీలక ప్రాంతం నిరుపయోగంగా మారే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ ఏడాది అక్టోబర్‌లో ఐక్యరాజ్య సమితి ప్యానెల్ కూడా అంతరిక్ష ట్రాఫిక్ సమన్వయంపై చర్చించింది. తక్షణ పరిష్కారానికి చర్యలు అవసరమని సూచించింది. లో ఎర్త్ ఆర్బిట్ లేదా ఎల్‌ఇఒ అనేది సాధారణంగా భూమికి 180 నుంచి 2000 కిలోమీటర్ల ఎత్తులో, భూమి చుట్టూ ఆవరించి ఉండే కక్ష. ఈ ప్రాంతం భూమి ఉపరితలానికి దగ్గరగా ఉంటుంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్‌ఎస్) ఈ కక్షలోనే ఉంది. అత్యంత తరచుగా ఉపగ్రహాలను తరచు ఈ కక్షలోనే ప్రవేశపెడతారు. ఏదైనా ఒక ఉపగ్రహం 'ఎల్‌ఇఒ'లో ఉండాలంటే, అది సెకనుకు దాదాపు 7.8 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించాలి. ఈ వేగంతో, ఉపగ్రహ చలనం ద్వారా ఉత్పన్నమయ్యే సెంట్రిఫ్యూగల్ ఫోర్స్ భూమికి ఉన్న గురుత్వాకర్షణ శక్తిని సమతుల్యం చేస్తుంది. తత్ఫలితంగా తన కక్ష్యలో ప్రయాణాన్ని కొనసాగించగలుగుతుంది. 'ఎల్‌ఇఒ'లోని ఉపగ్రహాలు భూమి చుట్టూ ఒకసారి భ్రమణాన్ని పూర్తి చేయడానికి దాదాపు 90 నిమిషాలు పడుతుంది. ఉపగ్రహాలు తిరిగి భూమికి తిరిగి వచ్చే సబ్‌ఆర్బిటల్ వస్తువులు లేదా ఎస్కేప్ వేగాన్ని (గంటకు 25,000 మైళ్ల వేగం) మించిన వస్తువులు కాకుండా, మిగతావన్నీ ఈ కక్షలవోనే తిరుగాడుతూ ఉంటాయి. పాడైన లేదా నిరుపయోగంగా మారిన లేదా కాలంచెల్లిన ఉపగ్రహాలు, అంతరిక్ష శిథిలాలు కూడా ఈ కక్షలో తిరుగుతుంటాయి. ఒకవైపు ఉపగ్రహాలు... మరోవైపు శిథిలాలు.. ఏదైనా అనూహ్యమైన మార్పులు సంభవించి, వాతావరణ డ్రాగ్ లేదా కక్ష క్షయం వంటి బాహ్య శక్తులు ప్రభావితం చేసే వరకూ 'ఎల్‌ఇఒ'లో తిరుగుతునే ఉంటాయి. భూ పరిశీలన ఉపగ్రహాలకు ఈ కక్షనే ప్రాథమిక ఎంపికగా పేర్కొంటారు. ఎందుకంటే అక్కడి నుంచి భూమి ఉపరితలంతో సామీప్యత కారణంగా అధిక రిజల్యూషన్ చిత్రాలు, డేటాను ఉపగ్రహాలు అందిస్తాయి. అనేక సమాచార ఉపగ్రహాలు, శాస్త్రీయ మిషన్లు కూడా మెరుగైన ప్రసార వేగం కోసం కూడా 'ఎల్‌ఇఒ'ని ఉపయోగించుకుంటాయి. గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్స్ (జిపిఎస్S) కి కూడా 'ఎల్‌ఇఒ' ఉపగ్రహాలు కీలకం. గూగుల్ వంటి సర్చ్ ఇంజన్లు అందించే జిపిఎస్ సేవలను విస్తృతంగా ఉపయోగించుకుంటునే ఉన్నాం. ఈ కక్షలో ఉన్న ఐఎస్‌ఎస్ అనేక శాస్త్రీయ పరిశోధనలకు కేంద్రంగా మారింది. జియోస్టేషనరీ ఆర్బిట్ (జిఇఒ) వంటి అధిక కక్ష్యలలో ఉన్న ఉపగ్రహాలతో పోలిస్తే 'ఎల్‌ఇఒ'లోని ఉపగ్రహాలు ప్రయోగించడం సులభం. అంతేగాక ఖర్చు తక్కువ. కక్ష ఎంత ఎత్తులో ఉంటే, చేరుకోవడానికి అంత ఎక్కువ శక్తి అవసరమవుతుంది. అధిక శక్తికి అధిక వ్యయం తప్పదు. ఈ కారణంగానే 'ఎల్‌ఇఒ'లోకి ఉపగ్రహాలను పంపేందుకు ప్రపంచ దేశాలు ఆసక్తి చూపుతున్నాయి. దీనితో ఉపగ్రహాలతోపాటు, అంతరిక్ష వ్యర్థాల సంఖ్య కూడా పెరుగుతున్నది. ఎందుకూ పనికిరాని అనేక ఉపగ్రహాలు, విరిగిన భాగాలు, కాలం తీరిన ఉపగ్రహాలు, ఈ కక్ష్యలో పేరుకుపోతున్నాయి. ఈ పరిస్థితి క్రియాశీల ఉపగ్రహాలు, అంతరిక్ష నౌకలకు ఢీకొనే ప్రమాదాలకు కారణం కావచ్చని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. 'ఎల్‌ఇఒ'లో ప్రస్తుతం 14,000 కంటే ఎక్కువ ఉపగ్రహాలు ఉన్నాయి. వీటిలో 3,500 క్రియారహితమైనవే. వీటితో పాటు దాదాపు 120 మిలియన్ (1.2 కోట్లు) శిథిలాల శకలాలు కూడా



ఉన్నాయి. ఈ రద్దీ మరింత పెరుగుతుందని, 2024–29 మధ్యకాలంలో 556 మిలియన్ డాలర్ల నష్టం తప్పకపోవచ్చని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అదే విధంగా ఉపగ్రహాలు, గ్రహశకలాలు ఢీకొనే అవకాశం 3.13 శాతం పెరిగింది. గత ఏడాది ఒక్కో గ్రహం ఢీకొనే ప్రమాదం, అంతకు ముందు కాలంతో పోలిస్తే 17 శాతం పెరిగింది. స్పేస్‌ఎక్స్ చేపట్టిన స్టార్‌లింక్ (6,764 ఉపగ్రహాలు) వంటి ప్రాజెక్టుల కారణంగా, ఉపగ్రహ ప్రయోగాల్లో వేగం మరింత పెరిగింది. పోటీ ఏర్పడింది. సమర్థమైన నిర్వహణ, అంతర్జాతీయ సహకారం అనివార్యంగా మారింది.

# శాస్త్ర సాంకేతికాభివృద్ధికి ఐఐఎస్‌ఎఫ్ బాటలు




ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ (ఐఐఎస్‌ఎఫ్) గత తొమ్మిది సంవత్సరాలుగా శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధికి బాటలు వేస్తున్నది. గౌహతిలో నవంబర్ 30న ప్రారంభమై, డిసెంబర్ 3వ తేదీన ముగిసిన ఈ సదస్సులో పలు అంశాలపై దృష్టి సారించారు. ఈ ఏడాది కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సిఎస్ఐఆర్) నాయకత్వం వహించింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇంటర్ డిసిప్లినరీ సైన్స్ అండ్ టెక్నాలజీ (సిఎస్ఐఆర్‌ఎన్ఐఎస్‌టి) మద్దతునిచ్చింది. భారత దేశాన్ని గ్లోబల్ మానుఫాక్చరింగ్ హబ్‌గా మారచడం, పారిశ్రామిక వృద్ధితో శాస్త్ర సాంకేతికతను ఏకీకృతం చేయడం వంటి అంశాలను ఈసారి థీమ్‌గా నిర్ధారించారు. ఐఐఎస్‌ఎఫ్ అనేక రకాలుగా ప్రభుత్వ, ప్రైవేటు సంఘాల కోసం వివిధ కార్యకలాపాలను నిర్వహించింది. చంద్రుడి కళాత్మక నమూనాను ప్రదర్శించే 'చంద్రయాన్... ది మ్యూజియం ఆఫ్ ది మూన్' ఈ ఫెస్టివల్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. మెగా సైన్స్ అండ్ టెక్నాలజీ ఎగ్జిబిషన్ (ఎస్‌టిఇఎం)లో భారత్ సాధించిన విజయాలను హైలైట్ చేసే వివిధ అంశాలను పొందుపరిచారు.'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్' పథకాల ద్వారా తయారీ రంగంలో ప్రపంచ దేశాలతో పోటీపడేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఈ సైన్స్ ఫెస్టివల్‌లో ప్రకటించారు. 'న్యూ నలంద' ఈవెంట్ ఇంటరాక్టివ్ ఎగ్జిబిట్ల ద్వారా ఎస్‌టిఇఎంతో విద్యార్థులను ఎంగేజ్ చేయడం లక్ష్యంగా పెట్టుకునాఇరు. 'ప్రజ్ఞా భారత్' కొత్త పరిశోధనా సరిహద్దులను అన్వేషిస్తుంది. ఎస్‌టిఇఎంకు 'నారీ శక్తి ' మహిళల సహకారాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. పలు రంగాల్లో స్వావలంబన కోసం భారత్ చేస్తున్న ప్రయోగాలు, సాధిస్తున్న వినూత్న పరిష్కారాలు, అందుకుంటున్న అభివృద్ధిని ఇందులో స్పష్టంగా చూపారు. ఎంతో మంది విద్యార్థులు ఈ పరిణామాలను ఆసక్తిగా గమనించడమేగాక, లోతైన అధ్యయనం కోసం ఉత్సాహం చూపించడం విశేషం. 'యంగ్ సైంటిస్ట్స్ కాన్‌క్లేవ్' ద్వారా యువ పరిశోధకులు, ఆవిష్కర్తలకు ప్రోత్సాహం లభిస్తుంది. 'థాట్ లీడర్స్ రౌండ్ టేబుల్ భారతదేశంలో సైన్స్ భవిష్యత్తు గురించి చర్చించడానికి విధాన రూపకర్తలను సేకరించింది. ఉపాధ్యాయులకు ప్రత్యేకించిన కార్యక్రమాలను ఇందులో చేర్చడంతో, శాస్త్ర సాంకేతిక విజ్ఞానంపై వారికి మరింత అవగాహన లభించింది. విద్యార్థులకు పాఠాలు చెప్పే సమయంలో ఈ అనుభవం వారికి ఉపయోగపడుతుంది. 2015లో ప్రారంభమైన ఈ ఎఐఐఎస్‌ఎఫ్ నిర్వహణ, క్రమం తప్పకుండా కొనసాగుతున్నది. దేశవిదేశాల నుంచి ఎంతో మంది శాస్త్రవేత్తలను, ఔత్సాహికులను ఆకర్షిస్తున్నది. ప్రత్యేకించి కొత్త ఆవిష్కరణల దిశగా యువ శాస్త్రవేత్తలు, సంస్థలు, కంపెనీలు అడుగులు వేయడానికి అవసరమైన సమాచారాన్ని, ప్రోత్సాహాన్ని అందిస్తున్నది.



సాధారణ మనిషి మెదడు స్టోరేజ్ 2.5 మిలియన్ గిగాబైట్స్. అయితే, మెదడు అన్ని రకాల జ్ఞాపకాలను ఒకే దగ్గర స్టోర్ చేయదు. అనేకానేక విభాగాలు మార్చేస్తూ నిల్వ చేసుకుంటుంది.ఈ స్టోరేజ్ ఫుల్ అవు తుందా? అనుమానం ఎవరికైనా రావచ్చు. అందుకు సమాధానం 'కాదు'. మెదడు స్టోరేజ్ అవసరాన్ని బట్టి మరింత పెరుగుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే, మెదడు జ్ఞాపకశక్తికి ఎలాంటి ఎల్లలు లేవు. ఇంత మహత్తరమైన మెదడును సక్రమంగా వినియోగించుకోకపోతే నష్టపోయేది మనమే..

## తొలిసారి సమీప నక్షత్ర క్లోజప్ ఫొటో



సూర్యుడిలా కనిపిస్తున్నది మన సౌర మండలం వెలుపల ఉన్న నక్షత్రం. సూర్యుడు కూడా నక్షత్రమే.. కానీ, మన సౌర కుటుంబానికి చెందింది. డబ్ల్యుఒహెచ్ జి64గా పిలిచే ఈ నక్షత్రం మన సౌర కుటుంబానికి దూరంగా ఉన్నది. మన గెలాక్సీ ఆవల ఉన్న ఒక నక్షత్ర క్లోజప్ ఫొటోను యూరోపియన్ సదరన్ అబ్జర్వేటరీ (ఇఎస్‌ఎ)కు చెందిన అత్యంత పెద్దపైన టెలిస్కోప్‌లలోని 'ఇంటర్ఫెరోమీటర్'లను ఉపయోగించి తీశారు. ఆ నాలుగు టెలిస్కోప్‌ల సమాచారాన్ని సమ్మిళితం చేసి, మనకు అందించిన ఈ నక్షత్రం 'గుడ్డు' కారంలో ఉంది. దాని చుట్టూ ఉన్న వలయాలు వాయువు, ధూళి ఉద్గారాల కోకన్‌గా శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. మన పాలపుంత వెలుపల ఉన్న నక్షత్రానికి సంబంధించిన జూమ్‌ఇన ఫొటో ఎన్నో పరిశోధనలకు కొత్త రూపాన్నిస్తుందని అంటున్నారు. మన సూర్యుడి కంటే 1,500 రెట్లు పరిమాణం గల ఈ నక్షత్రం భూమికి 160,000 కాంతి సంవత్సరాల దూరంలో ఉంది. ఇది పాలపుంత చుట్టూ తిరిగే చిన్న గెలాక్సీ అయిన లార్జ్ మాగెల్లానిక్ క్లౌడ్ లోపల దర్శనమిచ్చింది. ఇప్పటి వరకు, డబ్ల్యుఒహెచ్ జి64 ను స్పష్టంగా స్పష్టంగా ఫొటో తీయ డం దాదాపు అసాధ్యం అనిపించింది. అందుకు 100 మీటర్ల కంటే పెద్ద టెలిస్కోప్ అవసరం. బదులుగా, ఖగోళ శాస్త్రవేత్తలు నాలుగు 1.8 మీటర్ల టెలిస్కోప్‌ల నుండి సమాచారాన్ని కలిపి చిత్రాన్ని కలిపి ఉంచారు. ఒక నక్షత్రం పేలిపోవడానికి (సూపర్‌నోవా) ముందు ఏం జరుగుతుందనే వివరాలను ఈ ఫొటోలు అందిస్తాయని శాంటియాగోలోని యూనివర్సిడాడ్ ఆండ్రెస్ బెల్లోకు చెందిన ఖగోళ శాస్త్రవేత్త కెయిచి ఓహ్నోకా చెప్పారు. డబ్ల్యుఒహెచ్ జి64 ఒక సూపర్నోవాగా పేలడానికి 10,000 నుండి 100,000 సంవత్సరాల వరకు పట్టవచ్చు. అయితే, సూపర్‌నోవా క్రమాన్ని తెలుసుకోవడానికి ఇలాంటి చిత్రాలు ఉపయోగపడతాయి. నక్షత్రాలు చనిపోతున్నప్పుడు వాయువు, ధూళి కణాలు విడుదల చేసే పదార్థాన్ని అధ్యయనం చేయడానికి కూడా ఫొటోలు ఆధారమవుతాయి.

# స్థానికులకే ఉద్యోగ అవకాశాలు

- పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని జిల్లా వ్యాప్తంగా భూ పోరాటాలు ఉధృతం
- సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఇటి నరసింహ్మా



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సమావేశం స్థానిక జిల్లా కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముందు ఈ మద్యకాలంలో అమరులైనటువంటి ఉమ్మడి మెదక్ జిల్లా సీనియర్ నాయకులు పన్నె వజీర్ బేగ్, ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాల మల్లేష్‌కు నివాళులర్పించి సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఇటి నరసింహ మాట్లాడుతూ దేశంలో త్యాగాలు, పోరాటాల చరిత్రలో 100 సంవత్సరాలలో అడుగుపెడుతున్న మహోన్నత చరిత్ర కలిగినటువంటి పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని అన్నారు. ముఖ్యంగా కార్మికులు పేదలు, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం అను నిత్యం ముందుండి పోరాడుతున్నటువంటి పార్టీ సిపిఐ అని కొనియాడారు. జిల్లాలో నిరుద్యోగులకు స్థానిక పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నారాయణ ఖేడ్ లాంటి వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఈ జిల్లాలో ఉమ్మడి మెదక్ జిల్లాలో పేదలకు వేలాది మందికి ఇళ్ల స్థలాలు పంచినటువంటి చరిత్ర సిపిఐదేనని ఆయన అన్నారు. ఈ శతవార్షికోత్సవాల సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లాలో పూర్వ వైభవం తీసుకురావడం కోసం ప్రతి గ్రామ మండల స్థాయిలో ప్రజల వద్దకు వెళుతుందని ఆ దిశగా కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏడాది పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తూనే ప్రభుత్వం ఇచ్చినటు వంటి హామీలు అమలు చేయాలని ఆయన కోరారు. ముఖ్యంగా రేషన్ కార్డులు నూతన పెన్షన్లు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ, ఇంటి ఋణాలు, వంటి కార్యక్రమాలను వేగవంతం చేయాలని కోరారు. ఈ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా వాడ వాడాల పల్లె పల్లెలా సిపిఐ జెండా ఎగరవేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.ప్రకాష్ రావు ,జిల్లా ప్రధాన కార్యదర్శి, సయ్యద్ జలాలొద్దీన్ జిల్లా కార్యవర్గ సభ్యులు బాల్‌రెడ్డి, ఆనంద్, మహబూబ్ ఖాన్, దత్తు, రెడ్డి రుబినా , బేగం జిల్లా కౌన్సిల్‌సభ్యులు అనురాధ, శంకరప్ప ,లక్ష్మి , చిరంజీవి, అశోక్ రమేష్, సత్యనారాయణ ,పూజ తదితరలు పాల్గొన్నారు.

# అమరుల ఆశయాలు సాధించాలి

బాల మల్లేష్, పోటు ప్రసాద్ మృతి పార్టీకి తీరని లోటు

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు



**ప్రజపక్షం/హనుమకొండ ప్రతినిధి :** అమరవీరుల ఆశయాలను సాధించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఇటీవల అమరులైన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్, ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సంస్మరణ సభ జరిగింది. సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన ఈ ఉమ్మడి వరంగల్ జిల్లా సంస్మరణ సభలో తక్కళ్లపల్లి శ్రీనివాస రావు పాల్గొని మాట్లాడుతూ ఎర్ర జెండా నీడన చివరి వరకూ ప్రజల కోసం పోరాడిన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బికెఎంయు బాల మల్లేష్, ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శి పోటు ప్రసాద్‌ల మృతి పార్టీ, ప్రజా సంఘాలకు తీరని లోటు అని అన్నారు. ఈ సందర్భంగా బాల మల్లేష్ చిత్రపటానికి సిపిఐ, బికెఎంయు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి హనుమకొండ జిల్లా సిపిఐ కార్యదర్శి బిక్షపతి హాజరై మాట్లాడుతూ బాల మల్లేష్ మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు అని అన్నారు. సిపిఐ ఆద్వర్యంలో ఎర్రజెండా పోరాటాలకు విద్యార్థి దశలోనే ఆకర్షితులై విద్యార్థి ఉద్యమంలో పనిచేసిన బాల మల్లేష్, పోటు ప్రసాద్ జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉద్యమాలు నడిపారని గుర్తు చేశారు. పార్టీ, ప్రజాసంఘాల బలోపేతానికి, ప్రజా పోరాటాలకు వారు ఆదర్శంగా నిలిచి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. బాల మల్లేష్, పోటు ప్రసాద్ ఇద్దరూ అకస్మిక గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని, వారి ఆశయాలను ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మహబూబాబాద్, జనగామ, వరంగల్, ములుగు జిల్లాల కార్యదర్శులు బి. విజయ సారథి, సిహెచ్ రాజారెడ్డి, మేకల రవి, తోట మల్లిఖార్జున రావు, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, బి. అజయ్, ఆదరి శ్రీనివాస్,నల్లు సుధాకర్ రెడ్డి, ఎస్కే బాషమియా, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

**బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్**

బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి బాబా సాహెబ్ అంబేద్కర్ అని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. శుక్రవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా హనుమకొండ బాల సముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి సిపిఐ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా గిరిజన, బలహీనవర్గాలకు రిజర్వేషన్లు కల్పించారన్నారు. తన జీవితాంతం దేశంలో నిమ్న వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పోరాడిన అంబేద్కర్ అందరికీ స్ఫూర్తి దాయకంగా నిలిచారని కొనియాడారు.

## నిష్కలంక ప్రజా నాయకుడు పోటు ప్రసాద్

సంస్మరణ సభలో బాగం హేమంతరావు



**ప్రజాపక్షం/ఖమ్మం :** మూడున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఏ కళంకం అంటని నిష్కలంక ప్రజా నాయకునిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పేరొందారని ఆయన మరణం ప్రజా పోరాటాలకు తీరని లోటని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. నిస్వార్థంగా పేదల అభ్యున్నతి కోసం ప్రసాద్ పాటు పడ్డారని ఆయన అన్నారు. దివంగత సిపిఐ నేత పోటు ప్రసాద్ సంస్మరణ సభ ఖమ్మం హవేలీ సిపిఐ సమితి ఆధ్వర్యంలో స్థానిక సిటీ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఏనుగు గాంధీ అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ సంపన్న, రైతు కుటుంబంలో జన్మించిన పోటు ప్రసాద్ కుటుంబం యావత్ కమ్యూనిస్టు పార్టీ కోసం అనేక త్యాగాలు చేసిందని, అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నదన్నారు. కమ్యూనిస్టు ఉద్యమ కుటుంబం నుంచి వారసుడిగా వచ్చిన ప్రసాద్ విద్యార్థి దశలో ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శిగా బహుముఖ పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు. ఎఐటియుసి నాయకునిగా సంఘటిత, అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం, హక్కుల కోసం పోరాడారని తెలిపారు. శత వసంత సంబురాలను ఘనంగా నిర్వహించాలని భావించిన ప్రసాద్ ఆకస్మిక మరణానికి గురయ్యారన్నారు. ఈ సభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎస్‌కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, సిపిఎం నాయకులు దొంగల తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** కుమురం భీం అసిఫాబాద్ జిల్లాల్లో ఫారెస్ట్ నర్స రీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేం ద్రంలోని డిఎఫ్ఒ కార్యాలయంలో ఎఒ వెంకటకృష్ణకు వేతనాలు చెల్లించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోగే ఉపేందర్ మాట్లాడుతూ గత తొమ్మిది నెలల నుంచి వేతనాలు చెల్లించకపోవడంతో రెబ్బెన, తిర్యాణి, సిర్పూర్(టి)లోని పెదబండ ఫారెస్ట్ నర్సరీలలో పనిచేస్తున్న కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని ఫారెస్ట్ అధికారుల దృష్టికి పలు సార్లు తీసుకెళ్లినా కాలయాపన చేస్తున్నారన్నారు. వేతనాలు చెల్లించని అధికారులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో డిఎఫ్ఒ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫారెస్ట్ నర్సరీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్, ఉపాధ్యక్షుడు సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం సంఘమిత్ర, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలు, కష్టజీవులు, కార్మికుల పార్టీ సిపిఐ



**ప్రజాపక్షం/పాల్వంచ టౌన్:** పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా పునరుద్ఘాటించారు. శుక్రవారం స్థానిక పాత పాల్వంచ బొడ్రాయి సెంటర్‌లో జరిగిన సిపిఐ 1వ. 2వ వార్డు శాఖల సమావేశం ఎస్‌ఏ రెహమాన్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సిపిఐది వందేళ్ల చరిత్ర అని మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా ప్రజాక్షేత్రంలో మనగలుగుతామన్నారు. నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు.డిసెంబర్ 26 నాటి కి పార్టీ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో గ్రామ గ్రామాన వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. పాల్వ పాల్వంచకు చెందిన 50 కుటుంబాలు సిపిఐలో చేరాయి. ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీ సంసెట్టి పూర్ణచందర్‌రావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, రాహుల్, నాగరాజు, పద్మజ, సిపిఐ,ఎఐటియుసి నాయకులు పాల్గొన్నారు.

# మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సమాయత్తం

సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి పిలుపు

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి పిలుపునిచ్చారు. వరంగల్ పట్టణంలో శివనగర్ తమ్మెర భవన్ సిపిఐ జిల్లా కార్యాలయంలో ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి హాజరై డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం గత 11ల పాలన నుండి రాజ్యాంగ స్ఫూర్తిగా విరుద్ధంగా కొనసాగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని, ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను మానుకోవాలని, రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ తన జీవితాంతం కుల, మత తత్వాలకు వ్యతిరేకంగా కృషి చేశాడని, ఆయన ఆశయ సాధన కోసం నేటి తరం యువతీ యువకులు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సభ్యులు పంజాల రమేష్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాష్ మియా, పనాస ప్రసాద్, గన్నారపు రమేష్, బుస రవీందర్, గుండె బద్రి, మహ్మద్ అక్బర్ బాషా, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు



తెలుగు జాతీయ దినపత్రిక
ప్రజాపక్షం
PRAJAPAKSHAM
శనివారం, డిసెంబరు 07

## వడ్డీ రేట్ల తగ్గింపు కుదరదు : ఆర్‌బిఐ

జిడిపి వృద్ధిరేటు తిరోముఖంలో ఉన్నందున, ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహమిచ్చేందుకు వడ్డీరేట్లు తగ్గించాలని కొందరు ఆర్థికవేత్తలు, విధాన రూపకర్తలు చేస్తున్న డిమాండ్‌ను రిజర్వుబ్యాంక్ అంగీకరించలేదు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం నియంత్రణకే దాని మానిటరీ విధానం ప్రాధాన్యం ఇచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో వృద్ధి రేటు 5.4 శాతం మాత్రమే. తొలి త్రైమాసికం (ఏప్రిల్–జూన్)లో వృద్ధిరేటు 7.4శాతం. వస్తూత్పత్తి రంగంలో వృద్ధి 2.1శాతానికి దిగజారింది. అధిక వర్షాలవల్ల సిమెంటుకు డిమాండ్, ఉత్పత్తి రెండూ తగ్గాయి. అయితే వృద్ధిరేటు తీవ్రంగా 2 శాతం పడిపోవటానికి కారణాలను ఇంకనూ లోతుగా అంచనా వేయాల్సి ఉంది. అయితే కొందరు ఆర్థిక పండితులు వడ్డీరేట్లు హెచ్చుగా ఉన్నందున ఉత్పత్తి వ్యయం పెరుగుతోందని, అందువల్ల వడ్డీరేట్లు తగ్గించాలని, ప్రభుత్వ పెట్టుబడులు పెంచాలని కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నాయి. ధరలు పెరిగినా ఫరవాలేదన్నది వారి భావం. ఆహార పదార్థాల ధరలు హెచ్చు గా ఉండటంవల్లనే ద్రవ్యోల్బణ సూచీ ఆందోళనకరంగా కనిపిస్తోందని, అందువల్ల ద్రవ్యోల్బణం లెక్కకు తీసుకునే వస్తు సముదాయం(బాస్కెట్)నుండి ఆహార పదార్థాలను తొలగించాలని కూడా కొందరు సూచించారు. అత్యధిక జనాభా జీవనాన్ని ప్రభావితం చేసే ఆహార పదార్థాలను ద్రవ్యోల్బణ సూచీ బాస్కెట్ నుంచి తొలగిస్తే ద్రవ్యోల్బణ నిజరూపాన్ని మరుగుపరచవచ్చు. కాని జీవితాలను మెరుగుపరచగలరా? ఉత్పత్తి పెరిగితే ధరలు తగ్గుతాయనే పాత శుద్ధ డిమాండ్ – సరఫరా సిద్ధాంతం ఆ వాదనకు ప్రాతిపదిక కావచ్చు. అయితే రిజర్వుబ్యాంక్ మాత్రం శుక్రవారం ప్రకటించిన తాజా మానిటరీ విధాన సమీక్షలో ద్రవ్యోల్బణం నియంత్రణకు ప్రాధాన్యత కొనసాగిస్తూ, వడ్డీరేట్లను యథాతథంగా ఉంచింది.

ద్రవ్యోల్బణంలో పెరుగుదలను 4శాతం (2శాతం ఎక్కువ, తక్కువతో) వద్ద నియంత్రణలో ఉంచటం రిజర్వుబ్యాంక్ విధానం. అయితే ఈ సంవత్సరం ఇంతవరకు ఆందోళనకరంగా ఆపైనే నమోదవుతున్నది. వినిమయ వస్తువుల ధరల సూచీ (సిపిఐ)లో సగటు పెరుగుదల జులై–ఆగస్టులో 3.6శాతం కాగా, సెప్టెంబర్‌లో 5శాతానికి, అక్టోబర్‌లో 6.2శాతానికీ పెరిగింది. 2023 సెప్టెంబర్ నుండి పెరుగుదల తప్ప తిరోగమనం లేదు. కాగా ఆహార వస్తువుల ధరలు మరీ పెరుగుదలలో ఉన్నాయి. ఆ సూచీ సెప్టెంబర్‌లో 8.4శాతం కాగా అక్టోబర్‌లో 9.7శాతానికి చేరింది. జులై–ఆగస్టులో దాని సగటు 5.2శాతం. వినిమయ వస్తువుల ధరలు పెరుగుతూ కుటుంబ వంటింటి బడ్జెట్లు నెలనెలా పెరగటం సామాన్య కుటుంబాలన్నిటికీ అనుభవమే. సిపిఐ బాస్కెట్‌కు ఆహార పదార్థాల దోహదం 45.9శాతంగా ఉన్నందున, స్థూల ద్రవ్యోల్బణం జులై–ఆగస్టులోని సుమారు 68శాతం నుంచి అక్టోబర్‌లో 74శాతానికి చేరుకుంది. అన్ని రకాల కూరగాయలు, వంట నూనెలు, ముతకధాన్యాలు, పప్పులు, మాంసం, చేపలు, పండ్లు–ఒకటేమిటి అన్ని రకాల ఆహార పదార్థాల రేట్లు పెరిగాయి. ప్రస్తుత పంట, శీతాకాల కూరగాయలు మార్కెట్‌లోకి వచ్చేవరకు – అనగా వచ్చే మార్చి నెలాఖరు వరకు ధరలు పెరుగుదలలోనే ఉంటాయన్న అంచనాతో రిజర్వుబ్యాంక్ ముందు జాగ్రత్తగా వడ్డీరేట్ల తగ్గింపును తలపెట్టలేదు.

వచ్చే పండగల సీజన్‌లో వస్తువులకు పెరిగే గిరాకీ, గ్రామీణ కార్యకలాపాలు పుంజుకోవటంవల్ల ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటుందని రిజర్వుబ్యాంక్ భావిస్తున్నది. ఖరీఫ్ పంట ఉత్పత్తి మంచిగా ఉండటం, రబీ సాగు మెరుగ్గా ఉండటం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుంది. పారిశ్రామిక కార్యకలాపాలు మెరుగవుతాయి. వర్షాకాలం ముగియటంతో సిమెంట్, ఇనుము, ఉక్కు రంగాలకు ప్రభుత్వ పెట్టుబడులవల్ల ప్రోత్సాహం లభిస్తుందని అంచనా. ఏదిఏమైనా, ఇప్పటికి పెరుగుతున్న ధరల విషయంలో శ్రద్ధ తీసుకుందామని రిజర్వుబ్యాంక్ నిర్ణయించింది. అధిక ధరలను అదుపులోకి తెచ్చాక, వృద్ధి గతిపై – అనగా వడ్డీ రేట్ల తగ్గింపు ఆలోచించుదామని ఆర్‌బిఐ భావించినట్లుంది.

# అలా విదేశీ పర్యటనలు..ఇలా ఒప్పందాలు

జనం కళ్లుమూసుకొని ఉన్నంత వరకు ఎవరేమనుకుంటే నాకేం అనుకొనే వాళ్లు రెచ్చిపోతూనే ఉంటారు. వివాదాస్పద కార్పొరేట్ అధిపతి అదానీ కంపెనీల అవకతవకల గురించి ఏ సంస్థ లేదా ఎవరైనా వెల్లడిస్తే వెంటనే బిజెపి, దాని అనుచరగణం, అమ్ముడు పోయిన మీడియా పెద్దలు కొందరు దేశ సార్వభౌమత్వం మీద జరుగుతున్న కుట్ర అంటూ గోలగోల చేస్తున్నారు. గట్టిగా నిలదీస్తే మాకు అధికారం రాకముందే అదానీ పెరిగాడు, అతనికీ మాకు సంబంధం ఏమిటి అని అడ్డంగా బిజెపి మాట్లాడుతుంది. అదానీ కంపెనీలు ఎప్పటినుంచో ఉన్నమాట నిజం, గత పదేండ్లలో అతని కంపెనీల విస్తరణను చూస్తే ''మోదానీ'' ని విడదీసి చూడలేము. తాజాగా అమెరికా న్యాయశాఖ, సెక్యూరిటీలు మరియు ఎక్స్చేంజ్ కమిషన్(సెక్) దాఖలు చేసిన కేసుల వెనుక కుట్ర ఉందని బిజెపి అంటోంది. అమెరికాలో కేసులు ఏమౌతాయి? ఏం జరుగుతుందో తెలియదు గానీ, కేసులు ఏమైనా అక్కడి మదుపుదార్లు మనదేశంలో పెట్టుబడులు పెట్టేందుకు ఒకటికి పదిసార్లు ఆలోచిస్తారు. అదానీ కంపెనీ ఇచ్చిన లేదా వాగ్దానం చేసిన 26.5కోట్ల డాలర్లు లేదా 2,200 కోట్ల రూపాయల ముడుపుల గురించి విచారణ జరిపేందుకు సుముఖత కేంద్ర ప్రభుత్వం నుంచి వెలువడలేదు. కొన్ని దేశాలు వెంటనే స్పందించిన తీరు చూస్తే మోదీ సర్కార్ మౌనం ఎందుకో ఊహించుకోవచ్చు.

నరేంద్రమోదీ విదేశాలలో మనదేశ ప్రతిష్ట పెంచేందుకు విరివిగా పర్యటనలు చేస్తున్నారు. ఎక్కడికి మోదీ వెళితే అక్కడ అదానీ ప్రత్యక్షం. ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, గ్రీస్, మయన్మార్, ఇండోనేషి యా, ఇజ్రాయెల్, కెన్యా, టాంజానియా, నేపాల్, శ్రీలంక ఇలా అనేక ఉదంతాలు బహిరంగంగా తెలిసినవే ఉన్నాయి. అమెరికా కేసు ల గురించి తెలియగానే అదానీతో కుదుర్చుకున్న ఒప్పందాల గురించి దర్యాప్తు జరపాలని ఆస్ట్రేలియాకు చెందిన బాబ్ బ్రౌన్ ఫౌండేషన్ తరఫున అదానీ(పైనిఘా) వాచ్ నిర్వహిస్తున్న సమన్వయకర్త జెఫ్ లా ఆ దేశ ప్రధాని అల్బనీస్‌కు విజ్ఞప్తి చేశాడు. ఆస్ట్రేలియాలో వాణిజ్యలావాదేవీలు నిర్వహిస్తూ పన్నులు ఎగవేసేందుకు లేదా నామమాత్రంగా చెల్లించేందుకు వీలుగా బ్రిటీష్ వర్జిన్ ఐలాండ్స్ వంటి ''పన్నుల స్వర్గాల''లో కంపెనీలు ఏర్పాటు చేశారని, ఈ విషయాల్లో గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీ ప్రముఖుడని హిండెన్‌బర్గ్ నివేదిక వెల్లడించిందని, అంతకు ముందు 2017లోనే ఆస్ట్రేలియా మీడియా సంస్థ ఎబిసి సందిగ్ధమైన అదానీ కంపెనీల గురించి బయటపెట్టిందని అన్నాడు.

గత ప్రభుత్వాలు 2009 నుంచి 2024వరకు కుదుర్చుకున్న వివిధ ఒప్పందాలు, వాటిమీద వచ్చిన అవినీతి ఆరోపణల గురించి సమీక్ష, దర్యాప్తు చేసేందుకు బంగ్లాదేశ్ ప్రభుత్వం విశ్రాంత హైకోర్టు జడ్జితో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. వీటిలో అదానీ కంపెనీతో కుదుర్చుకున్న విద్యుత్ ఒప్పందాలు కూడా ఉన్నాయి. వీటిలో మన దేశంలోని 1,234 మెగావాట్ల గొడ్డా బొగ్గు ఆధారిత విద్యుత్ ప్రాజెక్టు కూడా ఉంది. దీని నుంచి బంగ్లాదేశ్‌కు విద్యుత్ సరఫరా చేసేందుకు ఒప్పందం కుదిరింది. ఇటీవల కేంద్రప్రభుత్వం సవరించిన చట్టం ప్రకారం ఎగుమతికి ఉద్దేశించి ఏర్పాటు చేసిన గొడ్డా విద్యుత్‌ను మన మార్కెట్లో కూడా విక్రయించుకొనేందుకు వీలు కల్పించింది. దీంతో బంగ్లాదేశ్ ఆందోళన వెల్లడించింది. ఇలాంటి విద్యుత్ ప్రాజెక్టు ప్రపంచంలో ఎక్కడా లేదు. బొగ్గు నిల్వలు పుష్కలంగా ఉన్న జార్కండ్‌లో దీన్ని ఏర్పాటు చేశారు. అక్కడ ఉత్పత్తి మొత్తాన్ని బంగ్లాదేశ్‌కు ఎగుమతి చేస్తారు. చిత్రం ఏమిటంటే దీనికి అవసరమయ్యే బొగ్గును తొమ్మిదివేల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆస్ట్రేలియాలోని అదానీ గనుల నుంచి రవాణా చేసి ఒడిషాలోని అదానీ పోర్టుకు చేర్చి ఇక్కడ వినియోగిస్తారు. ఆ కేంద్రాన్ని బంగ్లాదేశ్‌లోనే నిర్మించవచ్చు. మనకు కాలుష్యాన్ని పంచి అదానీకి లాభాలు తెచ్చే ఈ ప్రాజెక్టును మోదీ సర్కార్ ఆమోదించింది. దీనికోసం ప్రత్యేకంగా రైలు మార్గాన్ని విస్తరించి అదానీకి అప్పగించింది. బంగ్లాదేశ్‌తో ఒప్పందం కుదిరిన తరువాత పన్నురాయితీలు ఇచ్చేందుకు ప్రత్యేక ఆర్థిక జోన్‌గా గుర్తింపు ఇచ్చింది. అదానీ కంపెనీకే ఎక్కువ లాభం కలిగే ఆ ప్రాజెక్టు వద్దని స్వదేశంలో వ్యతిరేకత వెల్లడైనా నాటి ప్రధాని హసీనా ఒప్పందం చేసుకున్నారు. బంగ్లాలో తయారయ్యే విద్యుత్ ధర కంటే ఐదు రెట్లు ఎక్కువ చెల్లించటంతో పాటు, విద్యుత్ ఉత్పత్తి చేయకపోయినా పాతికేండ్లలో 45కోట్ల డాలర్లను అదానీకి చెల్లించాల్సి ఉంటుంది. కొత్త ప్రభుత్వం దీన్ని సమీక్షిస్తామని ప్రకటించింది.

అదానీ కంపెనీలతో కుదుర్చుకున్న 250కోట్ల డాలర్ల విలువ గల ఒప్పందాలను రద్దుచేస్తూ కెన్యా అధ్యక్షుడు విలియం రూటో ప్రకటించాడు. అమెరికా కేసుల వార్త తెలియగానే ఈ నిర్ణయం తీసుకున్నారు. వీటిలో జోమో కెన్యాట్టా అంతర్జాతీయ విమానాశ్రయంలో రెండవ రన్‌వే, విద్యుత్ సరఫరా లైన్ల నిర్మాణం వంటివి ఉన్నాయి. ఈ




లావాదేవీల గురించి తనకు దర్యాప్తు సంస్థలు, భాగస్వామ్య దేశా ల నుంచి వచ్చిన కొత్త సమాచారం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు రూటో చెప్పాడు. ఈ ఒప్పందాలలో పారదర్శకత లేదని, జనం సొమ్ము దుర్వినియోగం చేస్తున్నట్లు ప్రతిపక్షాలు, మీడియా ధ్వజమెత్తాయి. అదానీ కంపెనీల అక్రమాల గురించి హిండెన్‌బర్గ్ పరిశోధనా సంస్థ నివేదిక వెల్లడి తరువాత కూడా అధ్యక్షుడు రూటో ఒప్పందాలను గట్టిగా సమర్థించాడు. చిత్రం ఏమిటంటే అదానీతో ఒప్పందాలను రద్దు చేయనున్నట్లు ప్రకటించటానికి కొద్ది గంటల ముందు కెన్యా విద్యుత్ శాఖ మంత్రి ఓపియో వాండాయ్ పార్లమెంటు సభ్యులతో మాట్లాడుతూ ఒప్పందంలో ఎలాంటి అవినీతి లేదు గనుక విద్యుత్ లైన్ల నిర్మాణం ముందుకు సాగుతుందని ప్రకటించాడు. కెన్యా అధ్యక్షుడు రూటో 2023 డిసెంబరు ఐదున ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీని కలుసుకున్నారు. హైదరాబాద్ హౌస్‌లో వారి భేటీ సందర్భంగా అక్కడ గౌతమ్ అదానీ ప్రత్యక్షం. మోదీ–అదానీ మధ్య ఎంత సాన్నిహిత్యం లేకపోతే ఇద్దరు దేశాధినేతల మధ్య దూరగలరు ?

డిసెంబరులో మోదీ–రూటో భేటీ, మూడునెలలు తిరక్కుండానే ఈ ఏడాది మార్చినెలలో నైరోబీ విమానాశ్రయ రెండవ రన్‌వే ఏర్పాటుకు అదానీ కంపెనీ డిపిఆర్ సమర్పించటం వెంటనే ఆమోదం చకచకా జరిగిపోయాయి. అంతిమ ఒప్పందం మినహా ముప్ఫై సంవత్సరాల కౌలు అవగాహన, ఇతర నిబంధనల మీద ఏకీభావం కుదిరింది. దీనిమీద దేశంలో గగ్గోలుతో రూటో పరువు పోయింది. దాని వివరాలు బయటకు పొక్కనీయలేదు. జూలైనెలలో ఒక వ్యక్తి సామాజిక మాధ్యమంలో దీని గురించి పోస్టు పెట్టటంతో మరింత రచ్చ యింది. సెప్టెంబరు పదకొండున విమానాశ్రయ సిబ్బంది ఈ ఒప్పందానికి వ్యతిరేకంగా సమ్మె చేశారు. కౌలు గడువు ముగిసిన తరువాత 18శాతం వాటాను అదానీ కంపెనీకి ఇవ్వాల్సి ఉంటుంది. ఇలాంటివి ఆరు రాయితీలు ఉన్నాయని, ఇతర విమానాశ్రయాల కాంట్రాక్టులు కూడా ఇచ్చేందుకు వీలు కల్పించే విధంగా ఒప్పందం ఉన్నట్లు బయటపడింది. విమానాశ్రయ విస్తరణ గురించి ఎలాంటి బహిరంగ ప్రకటన లేదు, అంతా గుట్టుగా జరిగింది. ఈ వ్యవహారం కోర్టుకు ఎక్కటంతో ఇంకా ఎలాంటి ఒప్పందం జరగలేదని ప్రభుత్వం చెప్పుకోవాల్సి వచ్చింది. అక్కడి సుప్రీం కోర్టు ఆ ఒప్పందాలను పక్కనబెట్టటంతో విధిలేక అధ్యక్షుడు రూటో రద్దు చేస్తున్నట్లు ప్రకటించక తప్పలేదు. తూర్పు ఆఫ్రికాలోని టాంజానియాలో బాగామోయో రేవు అభివృద్ధికి చైనా కంపెనీతో కుదిరిన అవగాహనను అక్కడి ప్రభుత్వం 2019లో రద్దు చేసుకుంది. ఆ రేవుతో పాటు మరో రెండు రేవులను అభివృద్ధి చేసేందుకు సుముఖంగా ఉన్నట్లు అదానీ కంపెనీ, అబుదాబీ కంపెనీ, సంయుక్తంగా ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. 2023 అక్టోబరులో అధ్యక్షురాలు సమియా సులు హసన్ భారత సందర్శనకు వచ్చినపుడు మన దేశంతో అనేక ఒప్పందాలు కుదిరాయి. ఈ ఏడాది మే నెలలో అదానీ కంపెనీ టాంజానియా దారుసలామ్ రేవులో కంటెయినర్ జెట్టీని అభివృద్ధి చేసేందుకు 30 ఏండ్ల రాయితీ ఒప్పందం చేసుకుంది. విద్యుత్ లైన్ నిర్మాణం గురించి కూడా అదానీ కంపెనీ అమెరికా కంపెనీతో కలసి చేపట్టేందు కు టాంజానియా సంప్రదింపులు జరుపుతోంది.

మయన్మార్‌లోని యంగూన్ రేవులో ఒక జెట్టీని అభివృద్ధి చేసేందు కు 2019లో కాంట్రాక్టు పొందినట్లు అదానీ కంపెనీ ప్రకటించింది. అంతకుముందు మయన్మార్ మిలిటరీ జనరల్ మిన్ అంగ్ లైయింగ్ తో గౌతమ్ అదానీ కుమారుడు కరన్ అదానీ భేటీ అయ్యాడు. సదరు అధికారి గుజరాత్‌లోని ముంద్రా రేవును సందర్శించాడు. ఆ సందర్భంగా మిలిటరీ జనరల్, అతనితో పాటు వచ్చిన అధికారులకు ''బహుమతులు'' ముట్టచెప్పారని వార్తలు వచ్చాయి. ఆ తరువాత అంగ్ సాన్ సూకీ ప్రభుత్వాన్ని కూలదోసి లైయింగ్ అధికారాన్ని హస్తగతం చేసుకున్నాడు. నియంతలతో కూడా అదానీ తన కంపెనీల కోసం చేతులు కలిపారన్నది ఇక్కడ గమనించాల్సిన అంశం. తరువాత కాలంలో పశ్చిమ దేశాల ఆంక్షలు తీవ్రం కావటంతో ఆ రేవు ప్రాజెక్టు నుంచి వైదొలుగుతామని, పెట్టిన పెట్టుబడి 19.5 కోట్ల డాలర్లు ఇస్తే ఎవరికైనా విక్రయిస్తామని ప్రకటించింది. ఎవరూ ముందుకు రాకపోవటంతో 2023లో మూడు కోట్ల డాలర్లకే విక్రయించింది. తమకు 15.2కోట్ల డాలర్ల నష్టం వచ్చినట్లు పేర్కొన్నది.

శ్రీలంక ప్రభుత్వంతో గతంలో అదానీ కంపెనీ కుదుర్చుకున్న ఒప్పందాలను సమీక్షించనున్నట్లు ఇటీవల ఎన్నికైన అధ్యక్షుడు అనుర కుమార దిశన్నాయకే ప్రకటించాడు. ఈ మేరకు 44 కోట్ల డాలర్లతో తలపెట్టిన గాలిమరల విద్యుత్ ప్రాజెక్టు గురించి పునరాలోచించనున్నట్లు సుప్రీం కోర్టుకు ప్రభుత్వం నివేదించింది. భారత వత్తిడి కారణంగా గాలి మరల విద్యుత్ ప్రాజెక్టును కట్టబెట్టినట్లు అక్కడి అధికారే స్వయంగా పార్లమెంటరీ కమిటీ ముందు వెల్లడించాడు, అతని ప్రాణానికి ముప్పురావటంతో ఆ ప్రకటనను వెనక్కు తీసుకున్నట్లు చెబుతున్నారు. అదానీకి కట్టబెట్టేందుకు పోటీ లేకుండా అక్కడి చట్టాన్నే మార్పించారు. మోదీ సర్కార్ దన్నుతో కొలంబో రేవులో సగం వాటాతో తూర్పు కంటెయినర్ జట్టీ అభివృద్ధి, నిర్వహణకు అదానీ రంగంలోకి దిగాడు. కీలకమైన ఆ ప్రాజెక్టు ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని రేవు కార్మికులు, ప్రతిపక్ష పార్టీలు పెద్ద ఎత్తున ఆందోళన చేశాయి. ఇప్పుడు కొత్త ప్రభు త్వం వీటన్నింటినీ సమీక్షిస్తున్నందున ఏమవుతుందో చూడాలి.

**ఎం. కోటేశ్వరరావు**

# వలస జీవుల వెతలు

వ్యవసాయమే రైతుల జీవనాధారం. పంటలు పండించ డం తప్ప వేరే పనులు వారికి తెలియవు. దేశానికి తిండి పెట్టే రైతన్నలు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక, చేసిన అప్పులు తీర్చలేక, ఉన్న ఊరులో బతకలేక, ఆర్థిక భారాన్ని మోసుకుంటూ, భార్యా బిడ్డలతో పొట్ట చేతపట్టుకుని బతుకుతెరువుకోసం పట్టణాలకు వలసపోతున్నారు. ఇలా వలస వెళ్ళే వారిలో రైతులు, వ్యవసాయ కూలీలు ఎక్కువగా ఉంటున్నారు. పూలు అమ్మినచోటే కట్టెలు అమ్మలేక ఆత్మగౌరవం చంపుకుని బంధువుల ముందు బతకలేని దుస్థితి వారిది. పనులకోసం పట్నం వలస వచ్చి అడ్డామీద కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. కాలాలు, రుతువుల్లో వచ్చిన మార్పును బట్టి ఫ్లెమింగ్ లాంటి పక్షులు కూడా ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి మన వలస కూలీలు లాగానే అవి కూడా వలస పోతుంటాయి. ఇవి ఆహారం కోసం మరియు తమను తాము పరిస్థితుల నుంచి రక్షించుకోవటానికి వలస వెళుతుంటాయి. ఈ ప్రయత్నంలో కొన్ని మార్గమధ్యంలోనే చనిపోతుంటాయి. రాజకీయ నాయకులు కూడా ఒక పార్టీ నుండి మరో పార్టీకి వారి అవసరాల కోసం వలస వెళుతుంటారు. వీరు కూడా మన వలస కూలీలు, వలస పక్షుల్లాంటి వారే. పక్షులు, కూలీలు వలస వెళ్ళేది మేతకోసం అయితే, రాజకీయ నాయకులు వెళ్ళేది మాత్రం వారి మేసింది దాచుకోవటానికి. పైన చెప్పిన వలస జీవులది జీవన పోరాటం. రాజకీయ వలస వాదులది ఆస్తులు కాపాడుకునే ఆరాటం. కాని రెండూ ఒకటి కాదు. మన రాష్ట్రంలో నల్గొండ, మెదక్, మహబూబ్ నగర్, రంగారెడ్డి తదితర జిల్లాల నుండి హైదరాబాద్ నగరంతో పాటు దేశంలోని ఇతర నగరాలకు కూలీలు వలసపోతున్నారు. వలస పోయి న కార్మికులకు ప్రతిరోజూ పని దొరకదు. నెలలో వారికి పని దొరికేది కేవలం పదిహేను రోజులే. మిగిలిన రోజులు పని లేక పస్తులుంటున్నారు. దీనికి ఉదాహరణ మల్లన్న సాగర్ నిర్వాసితులైన రైతు కుటుంబాలే. ఉదయం 6 గంటలకు లేబర్ అడ్డా మీదకు వెళ్ళి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎవరైనా పని ఇస్తారేమోనని ఎదురు చూస్తుంటారు. ఒక్కొక్క అడ్డామీద సుమారు 300 మంది పనులకోసం పడిగాపులు కాస్తుంటారు. పని దొరికితే సంతోషం, లేదంటే 5 రూపాయల భోజనంతో కడుపు నింపుకుంటున్నారు. అన్ని అడ్డాల దగ్గర ఈ సౌకర్యం లేదు. ఈ రైతు కూలీలతో పాటు వారి భార్యాబిడ్డలు కూడా కూలీ పనికోసం ఎదురు చూస్తున్నారు. రోజు కూలీ మగవారికైతే 800, మహిళలకైతే 600చొప్పున యజమానులు చెల్లిస్తుంటారు. ఎకరం, 2 ఎకరాలు ఉన్న రైతులు కూడా బతుకు బండి లాగటానికి వలస కూలీలుగా అవతారమెత్తాల్సి న దుస్థితి ఏర్పడింది. అతివృష్టి, అనావృష్టులతో పంటలు పండక, పండిన పంటలు వరద ముంపుకు గురవడం, అప్పులు తెచ్చి బోర్లు వేయించినా నీళ్ళు పడకపోవడంతో ఏం చేయాలో పాలుపోక గోస పడుతున్నారు. అన్నదాతలు. కొందరు మహిళలకి అడ్డామీద పనులు దొరకక ఇళ్ళల్లో పనిమనుషులుగా మారుతున్నారు. కొందరు మహిళలపై పని ప్రదేశంలో లైంగిక దాడులు జరుగుతున్నాయి. మరికొంతమంది అఘాయిత్యాలకు గురై హత్య చేయబడుతున్నారు. నాగర్ కర్నూల్‌లో ఓ మహిళా కూలీపై అత్యాచారం జరిగి, హత్యకు గురైన విషయం వార్తాపత్రికల్లో చూశాం. వికారాబాద్‌లో ఓ సైకో కిల్లర్ చేతి లో రోజువారీ మహిళా కూలీ హత్య చేయబడింది. ఇలాంటి నేరాలు, ఘోరా లు ప్రతిరోజూ ఎక్కడో ఓ మూల జరుగుతూనే ఉన్నాయి. గత 10 సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ రంగం దూసుకుపోతోంది. భూముల రేట్లు



ఆకాశాన్నంటుతున్నాయి. మారుమూల ప్రాంతా ల్లో కూడా ఎకరం కోటి రూపాయలు పైన ధర పలకడంతో అనేకమంది రైతులు తమ భూములను అమ్ముకొని వారి పొలాలలోనే వ్యవసాయ కూలీలుగా మారుతున్నారు. బహుళ జాతి సంస్థలు, బడా వ్యాపారవేత్తలు, రియల్టర్లు, రైతుల భూములపై కన్నేయడంతో యజమానిగా ఉన్న రైతు.. కూలీగా మారాల్సిన పరిస్థితి నెలకొంది. రైతులను, వ్యవసాయ కూలీలను ఓటు బ్యాంకు గా చూస్తున్న పార్టీలు, ఎన్నికలైన తరువాత వారి సమస్యలు పట్టించుకోవడం లేదు. దేశానికి అన్నం పెట్టే అన్నదాత అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నాడు. రియల్ ఎస్టేట్ వ్యాపారం వల్ల పచ్చటి పొలాలు కాంక్రీట్ జంగిల్స్‌గా మారిపోతున్నాయి. దాని వల్ల వాతావర ణం వేడెక్కి పర్యావరణం సమతుల్యత దెబ్బ తింటుంది. గ్లోబల్ వార్మింగ్ వల్ల ప్రకృతి విధ్వంసమై మానవాళికి ప్రమాదం జరుగుతుందని స్టీఫెన్ హాకింగ్ లాంటి భౌతిక శాస్త్రవేత్తలు తేల్చిచెప్పారు. వ్యవసాయ భూముల్లో ఆకాశ హర్మ్యాల నిర్మాణంతో ఆహార ధాన్యాల ఉత్పత్తి రైతన్న చేయలేక పోతున్నాడు. ఫలితంగా దళారులు కృత్రిమ కొరత సృష్టించడం వల్ల దేశ ఎకానమీ దెబ్బ తింటోంది. ప్రభుత్వపరంగా కూడా కార్మిక శాఖ నుండి కూలీల కోసం కొన్ని సౌకర్యాలు కల్పించినా, ఆ విషయాలు చాలామంది కూలీలకు తెలియవు. కారణం నిరక్షరాస్యతే. రోజువారీ అడ్డమీద కూలీగా పనికి వెళ్ళేవారు 110 రూపాయలు మీ సేవలో చెల్లించి తమ పేరును రిజిస్టర్ చేసుకుని లేబర్ కార్డు పొందవచ్చు. ఈ కార్డు ఉన్నవారు ప్రమాదవశాత్తు మరణిస్తే 6,00,000, సహజ మరణం పొందితే 1,00,000 రూపాయలు పొందే వెసులుబాటు ఉంది. అంతేకాకుండా వారి కూతుర్ల పెళ్ళికి 30,000 రూపాయలు కార్మిక శాఖ నుండి ఇచ్చే సౌకర్యం కల్పించబడింది. గ్రామాల నుండి తాత్కాలిక జీవనోపాధి కోసం నగరాలకు వలస వచ్చినవారు రోజు కూలీ కోసం వెతుక్కుంటున్నారే తప్ప సౌకర్యాల గురించి ఆలోచిస్తున్నట్లు కనిపించదు. రోజువారీ కూలీ ల్లో అలజడి రేగినా, వారు సమ్మెలు చేసిన సందర్భాలలో చిన్న చిన్న పరిశ్రమ లు మూసివేతలకు గురవుతున్నాయి. ఆ పరిశ్రమల్లో పనిచేస్తున్న రోజువారీ కూలీలు వారి జీవనోపాధి కోసం వలస కూలీలుగా మారిపోవటం బాధాకరం. రాజన్న సిరిసిల్లా జిల్లాలోని టెక్స్ టైల్ పార్కులో ఉన్న ఇండస్ట్రీని మూసివేసినప్పుడు కార్మికులు రోడ్లమీదికి వచ్చి నిరసన తెలపడం జరిగింది. ఆ కార్మికులే తదుపరి లేబర్ అడ్డాల వద్ద రోజువారీ కూలీలుగా మారిపోయారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి కూడా అనేక మంది వలస వచ్చి భవన నిర్మాణ కూలీలుగాను, హోటళ్ళలో పనిచేసేవారిగానో, సెక్యూరిటీ సిబ్బంది గానో తమ జీవనం గడుపుతున్నారు. వలస కూలీల బ్రతుకులకు ఏమాత్రం భద్రత లేదు. ప్రభుత్వాలు కూడా ఈ కూలీల భద్రతకోసం చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రైతన్న కన్నీరు కార్చిన ఏ దేశం కూడా బాగుపడిన దాఖలాలు లేవు. ప్రభుత్వం రైతుబంధు, రుణమాఫీ లాంటి పైపూతలు పూస్తున్నారే తప్ప వారు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించడం, దళారీలు లేకుండా వారి పంటలు వారే విఫణి వీధుల్లో అమ్ముకోవడం లాంటి అవకాశాలు కల్పిస్తే వారి బతుకు లు బాగుపడటమే కాకుండా ఆర్థికంగానే అవకాశం ఉంటుంది. ప్రభుత్వాల ను నడిపిస్తున్న రాజకీయ పార్టీలు 'సొంత లాభం కొంత మానుకొని పొరుగువాడికి తోడుపడవోయ్' అన్న గురజాడ వాక్యాన్ని గుర్తుపెట్టుకుని వలస జీవుల్ని ఆదుకునే దిశగా చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.

**ఎస్. బాబు,** అధ్యక్షులు
టిజిఎస్ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్

# దేశ రక్షణకు కంకణం

సాయుధ దళాల పతాక దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబరు ఏడవ తేదిన జరుపుకుంటారు. సాయుధ దళాలు దేశరక్షణ కొరకు అహర్నిశలు చేయుచున్న కృషి, శత్రువుల బారినుండి దేశాన్ని రక్షిస్తూ వారుచేసిన త్యాగా లు గుర్తు చేసుకుంటూ వారు, వారి కుటుంబాలకు మనం అండగా ఉన్నట్లు తెలియచేయుట ఈ దినోత్సవం ప్రాముఖ్యత.

1949లో రక్షణ మంత్రి కమిటీ పతాకదినోత్సవం ప్రతి ఏటా డిసెంబరు 7న జరుపుకోవాలని నిర్ణయించారు. మన భారత సైన్యం, వైమానిక దళం, నావికా దళం దేశసరిహద్దులను కాపాడటమే కాకుండా దేశంలో అంతర్గతంగా జరిగే అనేక విపత్కర పరిస్థితులను చక్క దిద్దడంలో ముఖ్య పాత్ర పోషిస్తూ దేశ ప్రజల ధన, మాన ప్రాణాలను రక్షించడంలో సాయుధ ధళాలు ముందు వుంటారు. వివిధ రాష్ట్రాలలో వచ్చిన వరదలు, భూకంపాలలో వేలమంది ప్రజలు కొండలు, గుట్టల్లో చిక్కుకున్నపుడు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండ వారిని కాపాడి సురక్షిత స్థలాలకు చేర్చడం లో వారి పాత్ర ఎనలేనిది. పలుచోట్ల జరిగిన ఉగ్రవాద కార్యకలాపాలను అరికట్టుచూ వేలమంది ప్రజలను రక్షిస్తూ వీరమరణం పొందిన విషయం కూడా మనందరికీ తెలుసు. ఎరుపు, లోతైన నీలం, కాంతి నీలం రంగుల్లో టోకెన్ జెండా లు, కారు జెండాలు విరాళాలు ప్రతిఫలం గా కేంద్రీయ సైనిక్ బోర్డు ద్వారా రాజ్యసభ, జిల్లా సైనిక్ బోర్డ్ ద్వారా ప్రజలకు పంపిణీ చేస్తారు. దేశరక్షణకోసం పోరాడే సైనిక సిబ్బంది కుటుంబీకులు, వారిపై ఆధారపడి జీవించేవారి పరిరక్షణ గురించి పట్టించుకోవాల్సిన బాధ్యత సాధారణ ప్రజలు పాలు పంచుకోవాలనే ఉద్దేశముతో విరాళాలు వసూలు చేస్తున్న దృష్ట్యా ఫ్లాగ్ డేకు అత్యధిక ప్రాధాన్యత లభించింది. ఫ్లాగ్ డే ప్రధానంగా మూడు ప్రయోజనాల్ని దృష్టిలో ఉంచుకుంటుంది.

1.యుద్ధంలో గాయపడినవారికి పునరావాసం కల్పించడం,
2.సర్వీసులో గల సిబ్బంది, వారి కుటుంబీకుల సంక్షేమం.
3. మాజీ సైనికోద్యోగులు, వారి కుటుంబీకుల సంక్షేమం. పునర్నివాసము కల్పించడం,




సైనిక సంక్షేమ శాఖ అమరవీరుల కుటుంబాలు, మాజీ సైనికులు, వారి కుటుంబాల సంక్షేమం కొరకు ప్రత్యేకంగా స్థాపించబడింది. ఈ శాఖ రాష్ట్రంలో హోం శాఖ ఆధ్వర్యం లో పనిచేస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరుపున అందించే అన్ని రాయితీలను వారికి సక్రమముగా చేర్చుట కొరకు ఈ శాఖ ప్రత్యేకంగా కృషి చేస్తుంది.

ఇలాంటి వీర సైనికుల సంక్షేమం చూడటం మన వంతు బాధ్యత వారికి, వారి కుటుంబాలకు సహాయం చేయడం మన ప్రజల కర్తవ్యం. ఇందుకోసం సాయుధ ధళాల పతాక దినోత్సవ నిధిని ప్రభుత్వం ఏర్పాటు చేసారు. ఈ నిధికి గవర్నర్ చైర్మన్‌గా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వైస్ చైర్మన్‌గా, సంచాలకులు, సైనిక సంక్షేమ శాఖ వారు సెక్రటరీగా ఇంకా అనేకమంది సైనిక అధికార్లు, ప్రభుత్వఅధికార్లు మెంబర్లుగా వ్యవహరిస్తారు. ఈ నిధి నుండి మాజీ సైనికులకు, వితంతువులకు, వారిపై ఆధారపడిన వారికి ఆర్థిక సహాయం అందిస్తారు.

సంక్షేమ నిధుల్ని 1993లో రక్షణమంత్రిత్వ శాఖ 'ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే ఫండ్' గా మార్చింది. ఇతరత్రా నిధులు కూడా దీనిలో కలిసి ఉంటాయి. ఇందుకోసం సాయుధ దళాల పతాక దినోత్సవం డిసెంబరు మాసంలో జరుపుకొని సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి విరాళాలు ప్రజల వద్దనుండి సేకరిస్తారు. ఇందుకోసంగాను స్టిక్కర్ ఫ్లాగ్, కార్ ఫ్లాగ్ లను ప్రజలకు అందచేసి వారినుండి విరాళాలను సేకరిస్తుంది, కొన్ని హుండీ డబ్బాల ను వివిధ విద్యాలయాలకు, కార్యాలయాలకు పంపి వాటి ద్వారా కూడా విరాళాలు స్వీకరిస్తారు. భారతదేశ రక్షణలో సాయుధ దళాల పనితీరు అమోఘం. అజరామరం. అమరులైన వారికి నివాళులు అర్పిద్దాం. సాయుధ దళాల కీర్తిని దశ దిశన వ్యాప్తి చేద్దాం. వారిని ఉన్నతంగా గౌరవిద్దాం.

**కామిడి సతీష్ రెడ్డి,**
9848445134.

# గిరిజన సాంప్రదాయాలకు పునర్వైభవం రావాలి

తెలంగాణలో సుసంపన్నమైన జానపద గిరిజన సంగీతాన్ని ప్రపంచవ్యాప్తం చేయడానికి సంగీత కచేరీని పెద్ద ఎత్తున తెలంగాణ సాంస్కృతిక సారథి ఏర్పాటు చేస్తుంది. తెలంగాణ ప్రాంతం విభిన్న సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించడానికి ఇది అద్భుతమైన మార్గం. ఈ కచేరీలో తెలంగాణలోని వివిధ వర్గాల నుండి ప్రతిభావంతులైన జానపద, గిరిజన సంగీత కళాకారులు ప్రజావేదిక ద్వారా ప్రదర్శిస్తారు, అంతరించిపోతున్న కళలు, ప్రత్యేక సంగీత సంప్రదాయాలు, వాయిద్యాలను హైలైట్ చేస్తుంది. వేదికను తెలంగాణ సాంప్రదాయ మూలాంశాలతో, అలంకారాలతో అలంకరించి మ్యూజియం ఏర్పాటు చేస్తుంది. తెలంగాణ లంబాడీ, గుస్సాడి, డప్పు, కోలాటం, పేరిణి వంటి విభిన్న జానపద కళా ప్రక్రియలకు ప్రసిద్ధి చెందింది. ఈ రూపాలను గోండ్, కోయా మారియా వంటి గిరిజన సంగీత శైలులతో పాటు ప్రదర్శించాలి. ప్రతి ప్రదర్శన ఆయా వర్గాల ప్రత్యేక లయలు, శ్రావ్యత నృత్య రూపాల్లో ఒక సంగ్రహావలోకనం అందిస్తుంది. కచేరీ జానపద మరియు గిరిజన సంగీతకారుల మధ్య సహకారాన్ని కూడా కలిగి ఉంటుంది, వారి విభిన్న శైలుల యొక్క అందమైన కలయికను అనుమతిస్తుంది. ఈ ఏకీకరణ తెలంగాణ సంగీతంలోని వైవిధ్యాన్ని ప్రదర్శించడమే కాకుండా వివిధ వర్గాల మధ్య ఐక్యత సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహిస్తుం ది. ఇది లీనమయ్యే అనుభూతిని సృష్టిస్తుంది, ప్రేక్షకులు జానపద సంగీతం సంస్కృతితో మరింత లోతుగా కనెక్ట్ అయ్యేలా చేస్తుంది. ప్రతి ప్రదర్శనకు ముందు సంక్షిప్త కథనా లు లేదా పరిచయాలను చేర్చడం అర్థవంతంగా ఉంటుంది, ఇక్కడ సంగీతకారులు వారి సంగీతం యొక్క చారిత్రక మరియు సాంస్కృతిక ప్రాముఖ్యతపై అంతర్దృష్టు



లను పంచుకోవచ్చు. ఇది తెలంగాణ విశిష్ట సంగీత సంప్రదాయాలపై ప్రేక్షకులకు అవగాహన ప్రశంసలను పెంచుతుంది. బుర్ర వీణ తెలంగాణకు ప్రత్యేకమైన తంత్ర వాయిద్యం, ఇది త్వరలో అంతరించిపోవచ్చు. నారాయణ పేట జిల్లాలోని దామరగిద్ద గ్రామానికి చెందిన దాసరి కొండప్ప వాయించగల చివరి సంగీత విద్వాంసుడు. కొండప్ప కూడా బుర్రవీణతో పాటలు పాడు తూ కథలు చెబుతూ జీవనం సాగించేవాడు. 'బుర్ర వీణ 'భూమి వీణ' మరియు గిరిజనుల 'విల్లాడి వద్యాలు' (విల్లు తీగతో వాయించే వాయిద్యం)కి సంబంధించినది. బుర్ర వీణ వాయించగల ఏకైక సజీవ మానవుడు కొండప్ప. తెలంగాణలో చిన్న చిన్న జలదరింపు గంటలతో వాయించి, 24 శబ్దాలను వినిపించగలరు, తాను వాయించే రాగాలను వదిలేయగలడు. 'బుర్ర వీణని సమాజంలోకి తీసుకుడానికి అడ్డంకి దాసరి కొండప్ప కులం కావచ్చు. అతను మాల దాసరి (దళితుడు.) అందుకే ప్రజలు తన వద్దకు రాకపోవడానికి కారణం. షెహనాయి ఒక సంగీత వాయిద్యం, ఇది భారత ఉపఖండం నుండి ఉద్భవించింది. కిక్రి అనేది ఖోన్ అని పిలువబడే విల్లుతో వాయించే ఒక సున్నితమైన గోండ్ వాయిద్యం, దీని తయారీలో చెట్టు కాండంపై రంధ్రం చేసి మేక చర్మంతో కప్పి చతురస్రాకారపు రెసొనేటర్ను తయారు చేయడం చాలా శ్రమతో కూడుకున్న ప్రక్రియ. ఒకసారి అందులో వెదురు ముక్కను అమర్చారు, పూటీలు అని పిలువబడే మూడు రంధ్రాలలో చెక్క కర్రలు వేయబడతాయి. ఇది మధురమైన ధ్వనిని సృష్టిస్తుంది.

**డా జి. వెన్నల గద్దర్,**
8374057569

# ఈ నెల 31లోగా తెలంగాణ నూతన టూరిజం పాలసీ రూపొందించాలి

### పర్యాటక శాఖ అధికారుల సమీక్ష సమావేశంలో ఆదేశించిన సిఎం



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర నూతన టూరిజం పాలసీని ఈ నెల 31వ తేదీ లోపు రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధిపై పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులతో శుక్రవారం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..గత 10 యేళ్లలో తెలంగాణ కు ప్రత్యేక టూరిజం పాలసీ బిఆర్‌ఎస్ ప్రభుత్వం తయారు చేయలేదన్నారు. దుబాయ్, సింగపూర్, చైనా దేశాలను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. దుబాయ్, సింగపూర్ తరహా షాపింగ్ మాల్స్ హైదరాబాద్ లో ఏర్పాటు చేయాలన్నారు. హైదరాబాద్ వాతావరణం 365 రోజులు బాగుంటుందని దానికి అనుగుణంగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలన్నారు. తమిళనాడు తరహా ఆటోమొబైల్ పరిశ్రమ హైదరాబాద్ లో అభివృద్ధి అయ్యేలా చూడాలని,టైగర్ రిజర్వు ఫారెస్ట్ ప్రాంతాల్లో పర్యాటకులను పెరిగేలా చూడాలి, టైగర్ రిజర్వు ఫారెస్ట్ లను దేవాలయాలతో కనెక్ట్ చేయాలని, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర నుంచి పులులు తెలంగాణ వైపు వచ్చే వాతావరణాన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పట్ల టెంపుల్ టూరిజం పెరిగిందన్నారు. రోటిన్ టూరిజం కాకుండా కాన్సెప్ట్ టూరిజం పైన దృష్టి సారించాలని సూచించారు. ఎయిర్ ఫోర్ట్ నుంచి 20 నిమిషాల్లో మెగా కన్వెన్షన్ సెంటర్ కు చేరుకునేలా..ఫ్యూచర్ సిటీ లో మెగా కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు పైన అధ్యయనం చేయాలన్నారు. డెస్టినేషన్ వెడ్డింగ్ లకు అనువైన ప్రదేశాలను గుర్తించి అభివృద్ధి చేయాలన్నారు.

**లీజు స్థలాలపై సిఎం ఆరా...**

టూరిజం స్థలాలు,లీజు లపైన సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

లీజు ముగిసినా ఖాళీ చేయని వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని,కోర్టు కేసులను సీరియస్ తీసుకోని స్టే లు ఎత్తివేసే లా చూడాలని స్పష్టం చేశారు. అడ్వకేట్ జనరల్ తో చర్చించి మంచి న్యాయవాదులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మంచి గుర్తింపు ఉన్న కంపెనీలకు పర్యటక స్థలాలు లీజ్ కు ఇవ్వాలన్నారు. తెలంగాణ లో టూరిజం అభివృద్ధి కి మంచి అవకాశాలు ఉన్నాయని, ఎయిర్ ఫోర్ట్ నుంచి మూడు గంటల్లో తెలంగాణలో ఎక్కడికైనా చేరుకోవచ్చన్నారు.తెలంగాణ లో శాంతిభద్రతలు బాగున్నాయి, గ్రామీణ రోడ్లు బాగున్నాయి...అన్ని రకాల ఆహారం దొరుకుతుందన్నారు.

ఉస్మానియా ఆసుపత్రి ని ఖాళీ చేయించి మంచి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామన్నారు. అలాగే ఛార్మినార్ కు పర్యాటకులు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అసెంబ్లీ లో నూతన టూరిజం పాలసీ ని ప్రవేశ పెట్టి సమగ్రంగా చర్చ జరిగేలా చూద్దాం అని అధికారులతో అన్నారు. సొంత కాళ్ల పైన నిలబడేలా టూరిజం శాఖ కసరత్తు చేయాలని సూచించారు. వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న టూరిజం పాలసీ లను ముఖ్యమంత్రి కి అధికారులు వివరించారు.సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, టూరిజం శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, టూరిజం శాఖ ఎండి ప్రకాష్ రెడ్డి, సిఎంవో ఓఎస్‌సి వేముల శ్రీనివాసులు,సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డిలు పాల్గొన్నారు.

# ‘ఏడాది పాలనపై ’ కెసిఆర్ మౌనం!



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రధాన ప్రతిపక్ష నేత, బిఆర్‌ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ఏడాదిగా మౌనంగానే ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నప్పటికీ ప్రధాన ప్రతిపక్ష నేతగా కెసిఆర్ మాత్రం నోరు మెదపలేదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్‌ఎస్ నిర్వహించిన ఏ ఒక్క నిరసన కార్యక్రమంలో కూడా కెసిఆర్ పాల్గొనలేదు. అలాగే ప్రభుత్వ ఏడాది పాలనపైన కూడా కనీసం తన స్పందనను వెల్లడించకపోవడం విడ్డూరమని రాజకీయ వర్గాలు అంటున్నాయి. రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమని, కొత్త ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఆ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రధాన ప్రతిపక్ష నాయకులు స్వయంగా స్పందించేవారని, ముఖ్యమైన కార్యక్రమాలు, ధర్నాలలో పాల్గొనేవారని, ప్రభుత్వ పాలసీలపై తమ వైఖరిని వెల్లడించేవారని, కానీ కెసిఆర్ మాత్రం తమ పార్టీ అధికారాన్ని కోల్పోయిన తర్వాత ఏ ఒక్క కార్యక్రమంలో స్వయంగా పాల్గొన్న దాఖాలాలు లేవని పలువురు రాజకీయ నాయకులు చర్చించుకుంటున్నారు. కనీసం శాసనసభ సమావేశాలకు కూడా హాజరుకాకపోవడం చర్చనీయంశంగా మారింది. ప్రస్తుత సిఎం రేవంత్‌రెడ్డి పాలనకు తాము సరిపోతామని, కెసిఆర్ స్థాయి నాయకుడు అవసరం లేదని పలు మార్లు బిఆర్‌ఎస్ ముఖ్యనేతలు బహిరంగంగానే ప్రకటించారు. కానీ ప్రధాన ప్రతిపక్ష నేత శాసనసభ సమావేశాలకు కూడా హాజరుకాకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో మంచిది కాదని, ముఖ్యమైన ప్రధానప్రతిపక్ష నేత కుర్చీ ఖాళీగా ఉండడం శోభినివ్వబోదని సాక్షాత్తూ సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించడం గమనార్హం. శాసనసభకు రావాలని ప్రధాన ప్రతిపక్షనేతను సిఎం రేవంత్ రెడ్డి పదే పదే ఆహ్వానించడం ఇదొక విచిత్ర పరిస్థితి అని పలువురు అభిప్రాయపడుతున్నారు. గతంలో ప్రభుత్వంలో ఎవరు ఉన్నప్పటికీ ప్రధానప్రతిపక్ష నేతలు నిత్యం శాసనసభ సమావేశాలకు హాజరయ్యేవారు. ముఖ్యమైన ధర్నాలకు, వివిధ పార్టీ కార్యక్రమాలలో కూడా వారు పాల్గొని, తమ పార్టీ వైఖరిని తెలియజేసేవారు. వివిధ వర్గాలు, బాధితులు కూడా ప్రధాప్రతిపక్ష నేతను స్వయంగా కలిసి తమ డిమాండ్లను, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కోరేవారు. కానీ ఇప్పటివరకు బాధితులు కేవలం కెటిఆర్, హరీశ్‌రావులను మాత్రమే కలిసి తమ సమస్యలను చెప్పుకుంటున్నారు.

**సభకు ఒక్కసారే...**

బిఆర్‌ఎస్ అధికారాన్ని కోల్పోయిన ఏడాది కాలంలో కెసిఆర్ ఒకే ఒక్కసారి శాసనసభ సమావేశాలకు హాజరయ్యారు. అది కూడా బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టే రోజున సభకు వచ్చారు. ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌పై శాసనసభ మీడియా పాయింట్ వద్ద స్పందిస్తూ బడ్జెట్‌పై చీల్చి చెండాడబోతున్నామని ప్రకటించారు. దీంతో ఇక సభలో ప్రధాన ప్రతిపక్షనేతగా కెసిఆర్ పాత్ర ఎలా ఉండబోతుందనే అంశంపైన రాజకీయవర్గాలతో పాటు సొంత బిఆర్‌ఎస్ శ్రేణుల్లో కూడా ఆసక్తి నెలకొన్నది. కానీ బడ్జెట్ సమావేశాలు, ఆ తర్వాత జరిగిన సమావేశాల్లో కూడా కెసిఆర్ సభకు హాజరుకాలేదు. ఆ తర్వాత తన ఫామ్‌హౌజ్‌లో బిఆర్‌ఎస్ నాయకులనుద్దేశించి ‘ఏం కోల్పోయారో ప్రజలకు తెలిసింది’ అని కెసిఆర్ మాట్లాడిన వీడియో బయటికి వచ్చింది.

## అంబేడ్కర్ యూనివర్సిటీ విసిగా ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి..

### జెఎన్‌టియు ఇన్‌చార్ విసిగా ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి నియమితుల య్యారు. ప్రభుత్వ సిఫారసును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదించారు. అలాగే జెఎన్‌టియు ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్సలర్‌గా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డిని నియమించారు. ఈ మేరకు ఉన్నత విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి ఎన్.శ్రీధర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడితన తర్వాత టిఎస్‌పిఎస్‌సికి మొదటి ఛైర్మన్‌గా ఘంటా చక్రపాణి బాధ్యతలను నిర్వహించిన విషయం తెలిసిందే.

## ప్రజా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం




**ప్రజాపక్షం/హైదరాబాద్:** శాసనసభ సమావేశాలను కనీసం నెల రోజుల పాటు నిర్వహించాలని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు డిమాండ్ చేశారు. లగచర్ల ఘటన,రాష్ట్రంలో కొనసాగుతున్న ఆత్మహత్యలు, కాంగ్రెస్ 420 హామీల అమలు, వ్యవసాయ రంగ సంక్షేమంతో పాటు ప్రజా సమస్యలపైన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం అంబేడ్కర్ చిత్రపటానికి కెటిఆర్ పూల మాలతో నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ అధ్యక్షుడు కెసిఆర్‌పైన కాకికూతలు, కారుకూతలు మానకుంటే ముఖ్యమంత్రికి, ఆయన పదవికి కూడా గౌరవం ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. తమ ప్రవర్తనతోనే పదవులకు, వ్యక్తులకు గౌరవం వస్తుందని, అడుక్కుంటే రాదనే విషయం సిఎం రేవంత్ రెడ్డి తెలుసుకోవాలని కెటిఆర్ సూచించారు. సచివాలయంలో ఏర్పాటు చేస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహమా?,కాంగ్రెస్ తల్లి విగ్రహమా అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా విగ్రహాల రూపులు, చరిత్రను మారుస్తామంటే ఎవ్వరూ ఒప్పుకోబోరని చెప్పారు. తాము ప్రభుత్వంలోకి రాగానే రాహుల్ గాంధీ తండ్రి విగ్రహం ఏర్పాటు చేసిన చోట తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఘనంగా ఏర్పాటు చేస్తామని కెటిఆర్ పునరుద్ఘాటించారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం కనీసం పూలమాల వేయాలన్న సోయి కూడా లేదని ఆరోపించారు. అంబేడ్కర్ భారీ విగ్రహాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలే లక్ష్యం

### కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్




**ప్రజాపక్షం/హైదరాబాద్:** పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. గ్రీన్ వర్క్స్‌బయో, సిఎస్‌ఐఆర్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సహకారంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా రూపొందించిన ఉత్పత్తులను హైదరాబాద్‌లోని హబ్సిగూడ స్వామి వివేకానంద ఆడిటోరియంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ సమస్యలను ఎదుర్కొనడంలో విజ్ఞాన ఆధారిత పరిష్కారాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. సిఎస్‌ఐఆర్ ఐఐసిటీతో గ్రీన్‌వర్క్స్ బయో సహకారం సాంకేతికత ద్వారా స్థిరమైన అభివృద్ధిని ఎలా నడిపిస్తుందో చూపిస్తుందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిర్మూలించే తమ ప్రయత్నాలలో ఈ ప్రయోగం ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. ప్రపంచంలోని పర్యావరణ సవాళ్లను పరిష్కరించడానికి సైన్స్, టెక్నాలజీ సామర్థ్యం ఎనలేనిదన్నారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖమంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పచ్చదనం వైపుగా సరికొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడమే తమ లక్ష్యమన్నారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు దోహదపడే కార్యక్రమాలకు ఆతిథ్యం ఇవ్వడం గర్వంగా ఉందన్నారు. గ్రీన్‌వర్క్స్ బయో ఉత్పత్తులు ప్లాస్టిక్ కాలుష్యానికి వ్యతిరేకంగా మన సామూహిక పోరాటంలో ముందడుగు అన్నారు. గ్రీన్‌వర్క్స్ బయో డైరెక్టర్ రిషికా రెడ్డి మాట్లాడుతూ ఈ ఉత్పత్తులు ప్రపంచ ప్లాస్టిక్ సంక్షోభాన్ని పరిష్కరించడంలో ఒక ముందడుగు అన్నారు. పర్యావరణ స్పృహతో నిర్ణయాలు తీసుకునేలా ప్రజలను శక్తివంతం చేస్తాయన్నారు. సిఎస్‌ఐఆర్ ఐఐసిటీ సహకారంతో అభివృద్ధి చేసిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ద్వారా ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడం, ప్రపంచవ్యాప్తంగా పరిశ్రమలలో సానుకూల మార్పును తీసుకురావడంపై ప్రభావం చూపుతున్నామన్నారు. ఈ ఆవిష్కరణ ఒక గ్రీన్ వరల్డ్ సృష్టించడంలో మా నిబద్ధతకు నిదర్శనమన్నారు.

## డైరీ ట్రెండ్స్ ప్రోడక్ట్ సంస్థను ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు



**ప్రజాపక్షం/కొత్తూరు:** డైరీ ట్రెండ్స్ ప్రోడక్ట్ సంస్థను తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. శుక్రవారం కొత్తూరు మండల మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన డైరీ ట్రెండ్స్ ప్రోడక్ట్ సంస్థను మంత్రి శ్రీధర్‌బాబుతోపాటు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, సినీనటుడు బండ్ల గణేష్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థికంగా, రాజకీయంగా రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. చిన్న చిన్న వ్యాపార సంస్థలే నేడు పెద్దగా విస్తరించేందుకు అవకాశాలు ఉంటాయని, వ్యాపార, వాణిజ్య రంగాలను కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రానికి అనేక ఐటి రంగాల కంపెనీలను తీసుకురావడం జరిగిందని, రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత కాశీనాథ్‌రెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ బాబర్‌ఖాన్, మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, అగ్గనూరి బస్వం, కృష్ణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, తులసిరాంనాయక్, నర్సింలు, హరినాథ్‌రెడ్డి, కెకె కృష్ణ, సాజిద్, బాలరాజ్‌గౌడ్, శ్రీశైలం, రాజు, లింగారెడ్డి గూడ అశోక్‌లు ఉన్నారు.

## సిపిఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ పథకం అమలు చేయాలి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** సిపిఎస్ రద్దు సమిష్టిగా పోరాడుదామని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్(జిహెచ్‌ఎంఇయు) అధ్యక్షుడు ఊదరి గోపాల్ అన్నారు. జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో గోపాల్ మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేయాలని కోరారు. పాత పెన్షన్ పథకాన్ని తిరిగి ప్రారంభించాలన్నారు. టిజి సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్. దర్శన్ గౌడ్ మాట్లాడుతూ సిపిఎస్ కింద ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు చాలా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సిపిఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ పథకాన్ని అమల్లోకి తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిహెచ్‌ఎంఇయు ప్రధాన కార్యదర్శి డి.నర్సింగ్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.కన్నా, జి.నర్సింగ్ రావు, ఉపాధ్యక్షుడు ఎం. కృష్ణ, కె.శేఖర్, శ్రీనివాస్, నాయకులు చంద్రమౌళి, కృష్ణ, సంజీవ, హనుమంత, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## డాబిఆర్ అంబేడ్కర్ 68వ వర్ధంతి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల హక్కుల కోసం, సమాజంలోని అసమానతలను రూపుమాపడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అంబేడ్కర్ అని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ 68వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్‌నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ లో అంబేడ్కర్ చిత్రపటానికి కల్లూరు ధర్మేంధ్ర,ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.సత్యప్రసాద్, నాయకులు కళ్యాణ్, అనీల్ కుమార్, లక్ష్మ ణ్, నదీమ్, అరవింద్ తదితరులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ విద్య,రాజకీయ అంశాలు అభివృద్ధికి రెండు చిహ్నాలు అని గుర్తించిన మొదటి వ్యక్తి అంబేడ్కర్ అని అన్నారు

## అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: మొగిలి సునీతరావు




**ప్రజాపక్షం/హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన విజయోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలకు పాలాభిషేకం చేశారు.ఆ తరువాత మహిళా ప్రయాణికులకు బస్సులో మిఠాయిలు పంచి ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర ప్రజా పరిపాలన విజయోత్సవాల వేడుకలు పురస్కరించుకొని సిఎం రేవంత్ రెడ్డి హయాంలో నిరుపేద కుటుంబాలకు కార్పొరేటర్ స్థాయిలో వైద్యం అందజేయడం ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ముఖ్యంగా మహిళలకు రైతులకు యువకులకు పెద్ద పీట వేస్తుందని సునీత రావు గారు అన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ప్రెసిడెంట్ పుస్తకాల కవిత ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షురాలు శంభు ఉష్రశీ మేడ్చల్ అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు జయమ్మ స్టేట్ ఆఫీసు బేరర్స్ బ్లాక్ ప్రెసిడెంట్స్ డివిజన్ ప్రెసిడెంట్స్ మొదలగు వారు పాల్గొన్నారు

## మధ్యప్రదేశ్‌కు బెస్ట్ అడ్వెంచర్ టూరిజం స్టేట్ అవార్డు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** మధ్యప్రదేశ్ బెస్ట్ అడ్వెంచర్ టూరిజం స్టేట్ అవార్డు దక్కించుకుంది. అరుణాచల్ ప్రదేశ్ తవాంగ్లో జరిగిన అడ్వెంచర్ టూర్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎటిఒఎఐ) జాతీయ సదస్సులో మధ్యప్రదేశ్ టూరిజం బోర్డు 'బెస్ట్ అడ్వెంచర్ టూరిజం స్టేట్ అవార్డును అందుకుంది. భోపాల్‌లో అడ్వెంచర్ టూరిజం హబ్‌గా స్థాపించడానికి మధ్యప్రదేశ్ టూరిజం బోర్డు చేసిన కృషికి ఈ అవార్డు ఎంపికయ్యారు అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ ఈ అవార్డును మధ్యప్రదేశ్ టూరిజం బోర్డు జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.కె. శ్రీవాస్తవకు అందజేశారు. మౌలిక సదుపాయాలు, విభిన్న కార్యకలాపాలు మరియు ఆవిష్కరణల ద్వారా అడ్వెంచర్ టూరిజంను ప్రోత్సహించడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రాష్ట్రాలకు బెస్ట్ అడ్వెంచర్ స్టేట్ అవార్డులను అందజేస్తుంది.ఈ సందర్భంగామధ్యప్రదేశ్ టూరిజం బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ షియో శేఖర్ శుక్లా మాట్లాడుతూ పర్యాటక, సంస్కృతి మతపరమైన ట్రస్టు, దేవాదాయ శాఖ మంత్రి (స్వతంత్ర బాధ్యత) శ్రీ ధర్మేంద్ర భావ్ సింగ్ లోధి మార్గదర్శకత్వంలో వివిధ స్థాయిలలో ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రాన్ని అడ్వెంచర్ టూరిజం హబ్‌గా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ అవార్డు రాష్ట్రానికి చెందిన విశిష్టమైన సహజ వనరులు, విభిన్న పర్యాటక అనుభవాలకు మాత్రమే కాకుండా అడ్వెంచర్ టూరిజం రంగంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న నిరంతర కృషి ఫలితంగా అవార్డు రావడం అదృష్టమన్నారు.

# సిహెచ్‌ఆర్‌డి మాజీ డైరెక్టర్ లక్ష్మి అరెస్టు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రముఖ జాతీయ సంస్థ హైదరాబాద్‌లోని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఎఎస్‌సిఐ)లో జరిగిన కోటి రూపాయల కుంభకోణం కేసులో సెంటర్ ఫర్ హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ (సిహెచ్ ఆర్‌డి) మాజీ డైరెక్టర్ బి.లక్ష్మి (63)ని సిసిఎస్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. సెంటర్ ఫర్ హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ పేరుతో ఎఎస్‌సిఐ ఖజాన నుంచి నకిలీ ఇన్‌వాయిస్‌లు సృష్టించి నిధులను దారి మళ్ళించి నష్టం కలిగించారని ఎఎస్‌సిఐ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.జగదీష్‌కుమార్ హైదరాబాద్ సిసిఎస్ పోలీసులకు గత నెల 24న ఫిర్యాదు చేయడంతో ఆరుగురు నిందితులపై పోలీసులు కేసు నమోదు చేశారు.ఎఎస్‌సిఐలో సెంటర్ ఫర్ హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ పేరుతో ఆయా కోర్సులపై డాక్టర్ బి.లక్ష్మి (రిటైర్మెంట్ తర్వాత అనుబంధ ప్రొఫెసర్‌గా నియమితులయ్యారు) శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఆయా శిక్షణ కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక అంశాలను లక్ష్మి పర్యవేక్షిస్తుంటారు. అయితే ఎఎస్‌సిఐ ఖాజానను లూటీ చేసేందుకు లక్ష్మి స్కెచ్ వేశారు. ఈ క్రమంలోనే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించకుండానే నిర్వహించినట్లుగా కార్యక్రమాలకు అయ్యే ఖర్చులపై నకిలీ బిల్లులు పెట్టి డబ్బును దారి మళ్లించారు. ఈ లావాదేవీలు 202124 మధ్య జరిగినట్లు తేల్చారు. ఈ మేరకు సిసిఎస్ పోలీసులకు ఫిర్యాదు చేయడతో లక్ష్మి తో పాటు షేక్ అభిషేక్ ఇమ్లాక్, బెల్లపు శృతి, ఎం.బురయ్య, ఎం.ధనలక్ష్మి, ఎన్.రజనీలపై కేసు నమోదు చేశారు. తాజాగా లక్ష్మి ని అరెస్టు చేసిన పోలీసులు మిగతా నిందితులను త్వరలో అరెస్టు చేస్తామని తెలిపారు.

**ఎఎస్‌సిఐ నుంచి నిందితుల అకౌట్‌కు వెళ్లిన నిధులు..**

షేక్ అభిషేక్ ఇమ్లాక్‌కు చెందిన బంజారాహిల్స్ లోని ఎస్‌బిఐ అకౌంట్ నెంబర్ 33584061633కి రూ.19.25లక్షలు వెళ్లాయి. అలాగే బెల్లపు శృతికి చెందిన బంజారాహిల్స్‌లోని ఎస్‌బిఐ అకౌంట్ నెంబర్ 39113720365కి రూ.10 లక్షలు వెళ్లాయి. ఇక బుర్యయ్య (లక్ష్మీ డ్రైవర్)కు చెందిన మహబూబ్‌నగర్‌లోని ఎస్‌బిఐ కందూర్ బ్రాంచ్‌లోని అకౌంట్ నెంబర్ 62418439045కి రూ.24.55కి వెళ్లాయి. ధనలక్ష్మీకి చెందిన మోతినగర్‌లోని ఓ బ్యాంక్ అకౌంట్ నెంబర్ 236601508334కి రూ.18.45లక్షలు వెళ్లాయి. ఎన్.రజనీకి చెందిన మనుగూరులోని యూబిఐ బ్యాంక్ అకౌంట్ నెంబర్ 085312010002643, ఎస్‌బిఐమనుగూరు అకౌంట్ నెంబర్ 62364555470లోకి రూ.15.66లక్షలు బదిలీ అయ్యాయి. ఇలా బదిలీ అయిన అమౌంట్‌ను లక్ష్మి తిరిగి తన వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలోకి మార్చుకున్నట్లు ఫిర్యాదుదారులు పేర్కొన్నారు.

## లైంగిక దాడి కేసులో పదేళ్ల జైలు శిక్ష

**ప్రజాపక్షం/ఖమ్మం లీగల్ :** మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడు బానోత్ దీప్లాకు పదేళ్ల జైలుశిక్ష, రూ. 5వేల జరిమానా విధిస్తూ ఖమ్మంజిల్లా ఫోక్స్ 2 ఇంచార్జి న్యాయాధికారి కె. ఉమాదేవి శుక్రవారం తీర్పు నిచ్చారు. కేసు వివరాల్లోకి వెళితే... 2021 ఆగస్టు 25న దీప్లా మైనర్ బాలికకు మాయ మాటలు చెప్పి ఇంట్లోకి తీసుకునిపోయి లైంగిక దాడికి పాల్పడ్డాడని నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో బాధితురాలి బంధువులు ఫిర్యాదు చేశారు. ఫోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసిన పోలీసులు అరెస్టు చేసి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన న్యాయాధికారి నేరం రుజువు కావడంతో పైవిధంగా తీర్పునిచ్చారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఎండి ఇర్షాద్ , లైజన్ అధికారిగా శ్రీనివాస్, హోంగార్డ్ చిట్టిబాబు సహకరించారు.

## మాజీ చిలీ అధ్యక్షులు మిచెల్‌కు ‘2024-ఇందిరాగాంధీ శాంతి బహుమతి’

### మాజీ భద్రతా సలహాదారు శివశంకర్ మీనన్ నేతృత్వంలోని అంతర్జాతీయ జ్యూరీ ప్రకటన



**న్యూఢిల్లీ :** 2024సంవత్సరానికి ఇందిరాగాంధీ శాంతి బహుమతిని చిలీ మాజీ అధ్యక్షులు, ప్రముఖ మానవ హక్కుల గొంతుక మిచెల్ బాచెలెట్ ఎంపికయ్యారు. శాంతి, నిరాయుధీకరణ, అభివృద్ధి కోసం పాటుపడిన ఆయనకు 2024సంవత్సరం ఇందిరాగాంధీ శాంతి బహుమతిని ప్రదానం చేయనున్నట్లు మాజీ జాతీయ భద్రతా సలహాదారు శివశంకర్ మీనన్ అధ్యక్షతన ఏర్పాటైన అంతర్జాతీయ జ్యూరీ శుక్రవారం నాడు ప్రకటించింది. అధ్యక్షుడు మిచెల్ బాచెలెట్ మానవహక్కులు , శాంతి సమానత్వం కోసం ప్రపంచంలోని ప్రముఖ మానవ హక్కుల స్వరాలలో ఒకరుగా పేరొందారు. ఐక్యరాజ్య సమితి మహిళా విభాగం వ్యవస్థాపక డైరెక్టర్‌గా, మానవ హక్కుల హైకమిషనర్‌గా, చిలీ అధ్యక్షులుగా ఆమె వివిధ హోదాలను సమర్థవంతంగా నిర్వర్తించారు. లింగసమానత్వం, హక్కుల కోసం మిచెల్ బాచెలెట్ ఆమె గట్టిగా గొంతెత్తారు. స్వదేశంలో, ప్రపంచవ్యాప్తంగా అత్యంత హీనస్థితిలో ఉన్న అణగారిన వర్గాల హక్కుల కోసం మిచెల్ బాచెలెట్ పోరాడారని ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో ఇందిరా గాంధీ మెమోరియల్ ట్రస్ట్ తెలిపింది. ఆమె వ్యక్తిగత ధైర్యంతో పేదలు, నిరుపేదల శాంతి, హక్కుల సాధన కోసం గట్టిగా నిలబడ్డారని ,ఆమె పోరాట పటిమ ప్రపంచ వ్యాప్తంగా పురుషులు, మహిళలకు కూడా ఎంతగానో స్ఫూర్తినిచ్చిందని పేర్కొంది. చిలీ దేశంతో భారత్ సంబంధాలను పెంపొందించడంలో మిచెల్ బాచెలెట్ చేసిన కృషి అనితర సాధ్యం అని వివరించింది. అత్యంత క్లిష్ట పరిస్థితులలో ప్రజాస్వామ్యం, అభివృద్ధి మానవ హక్కులు, లింగ సమానత్వం, శాంతిపరిరక్షణకు చేసిన కృషి ప్రపంచవ్యాప్తంగా పురుషులు, మహిళలకు కూడా ఆమె స్ఫూర్తిగా నిలవడాన్ని పరిగణనలోనికి తీసుకుని మిచెల్ బాచెలెట్‌కు ఇందిరా గాంధీ శాంతి బహుమతిని ప్రదానం చేయడానికి ముఖ్యకారణాలయ్యాయని ఆ ప్రకటన వెల్లడించింది.

## రెండు కిలోల గంజాయి.. నాలుగు బైకుల స్వాధీనం

### నలుగురి అరెస్టు-31 మంది వినియోగదారులపై కూడా కేసు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** కార్వాన్‌లోని ఒక ఇంట్లో గంజాయి అమ్మకాలు జరుపుతున్నారనే సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు,ఎస్‌టిఎఫ్ టీం సభ్యులు తనిఖీలు నిర్వహించారు.

శుక్రవారం జరిపిన దాడుల్లో అలీంఖాన్ అనే వ్యక్తి ఇంట్లో నలుగురు యువకులు గంజాయి అమ్మకాలు జరుపుతుండగా పట్టుకున్నారు. వీరివద్ద నుంచి 2.1 కిలోల గంజాయిని లభించింది. గంజాయి విక్రయాలకు ఉపయోగించిన నాలుగు బైకులు, ఆరు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.వీటి విలువ రూ. 3 లక్షలు ఉంటుందని అంచనా. ఈ కేసులోతొమ్మిది మంది నిందితులపై కేసు నమోదు చేశారు. గంజాయి అమ్మకాలతో పట్టు బడిన నిందితుల్లో ఎండి సలీం ఖాన్, ఎండి ఇంతియాస్ ఖాన్, వంశీ కృష్ణ, సోనులను అరెస్టు చేశారు. మిగిలిన ఐదుగురు అమర్, సల్మాన్, నరేందర్, తుజ్లా సింగ్, కృష్ణ కుమార్లు పరారీలో ఉన్నారని ఎక్సైజ్ సూపరిండెంట్, ఎస్టిఎఫ్ టీం లీడర్ నంద్యాల అంజి రెడ్డి తెలిపారు. వీరితోపాటు 31 మంది వినియోగదారుల పేర్లను కూడ కేసులో చేర్చారు. గంజాయిని పట్టుకున్న టీంలో దూల్‌పేట్ సిఐ మదుబాబు, గోపాల్, ఎస్‌టిఎఫ్ ఎస్ఐలు లలిత, భాస్కర్, హెడ్ కానిస్టేబుళ్లు భాస్కర్ రెడ్డి, అజీమ్, శ్రీధర్, కానిస్టేబుళ్లు ప్రకాష్, వికాస్‌లు ఉన్నారు. గంజాయిని పట్టుకున్న టీమ్‌లను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్‌రెడ్డి అభినందించారు.



## అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తాం

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాడు మహబూబ్‌నగర్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా చాలా మంది నాయకులు, రాజకీయ పార్టీలు విభజించు పాలించు అనే విధంగా పాలన సాగించారని అన్ని మతాలు, అన్ని కులాలు కలిస్తేనే భారత దేశ అభివృద్ధి సాద్యం అని ఆయన అన్నారు. భారత దేశం ఇంకా అఖండ భారతావని గా ఉందంటే అందుకు మూలా కారణం మన భరత రాజ్యాంగం కల్పించిన వెసులుబాటు రాజ్యాంగం కల్పించిన వెసులు బాటు అని ఆయన చెప్పారు. ఆనాడే అంబేద్కర్ ప్రతి మనిషికి కుల మాతాలకు అతీతంగా సమాన హక్కులు ఉండాలని భావించారని, వారి ఆశయాలను కొనసాగింపుగా తెలంగాణ లో కులగణన చేపట్టిన మొదటి ప్రభుత్వం మన తెలంగాణ రాష్టమే అని, పేదలు, అనగారిన వర్గాల అభున్నతికి అన్ని రకాల సంక్షేమానికి పథకాలు అందించడమే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మ ణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సీజె బెనహర్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మనన్ సాయి బాబా, ఏర్పులు నాగరాజు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, పురపాలక సంఘం కౌన్సిలర్లు పాల్గొన్నారు.



### అంబేద్కర్‌కు నివాళి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింలు, మాజీ ఎమ్‌యుడిఎ చైర్మన్ గంజి వెంకన్న, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, కౌన్సిలర్లు శ్రీనివాసులు, శ్రీనివాస్ రెడ్డి, నవకాంత్, రమేష్ నాయక్, వరద భాస్కర్, కిషన్ పవర్, ఇమ్రాన్ , రమేష్ తదితరులు ఉన్నారు.

### అడ్డాకులలో..

ప్రజాపక్షం/అడ్డాకుల : మండల వనరుల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్ ఎంఈఓ వి కురుమూర్తి జిహెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



## ఎస్ఎస్ఎ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

**ప్రజాపక్షం/అడ్డాకుల :** ఎస్ ఎస్ ఏ ఉద్యోగులుగా పనిచేస్తున్న తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ కాంట్రాక్టు సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు శుక్రవారం భోజన విరామసమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసి రాష్ట్ర కమిటీకి మద్దతుగా ఈ నెల 10న సమ్మె నోటీసును ఎంఈఓ కురుమూర్తికి అందజేశారు. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమగ్ర శిక్షా అభియాన్ లో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడుస్తున్నా మా గురించి పట్టించుకోవడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి శివ శంకర్, సి ఆర్ పి చెన్నయ్య, కంప్యూటర్ ఆపరేటర్ మంజుల, పి టి ఐ భాస్కరాచారి, శివ పార్వతి, కవిత, మాధవి, మెసెంజర్ కృష్ణమ్మ పాల్గొన్నారు.

## సిఎం కప్ సన్నాహక సమావేశం

**ప్రజాపక్షం/అడ్డాకుల :** క్రీడా పోటీలకు సంబంధించిన సన్నాహక సమావేశం మండల వనరుల కేంద్రంలో జరిగింది. ఈ సమావేశానికి ఎంపీడీవో శ్రీనివాస్ ఎంఈఓ వి కురుమూర్తి జిహెచ్‌ఎంలు పీడీలు పాల్గొన్నారు. మండల స్థాయిలో డిసెంబర్ 10,11,12 తేదీలలో పోటీలు నిర్వహిస్తారని తెలియజేశారు. కబ్బడి, కొక్కో, వాలీబాల్, అథ్లెటిక్స్ మొదలగునవి ఉంటాయని తెలియజేశారు. గ్రామస్థాయిలో సెలెక్ట్ అయినటువంటి క్రీడాకారులు మండల స్థాయిలో పోటీలలో పాల్గొన్నారు.



## పెబ్బేరు సంత భూమి ఓఆర్‌సిని రద్దు చేయాలని ఫిర్యాదు

**ప్రజాపక్షం / పెబ్బేరు :** పెబ్బేరు సంత భూమి శ్రీశ్రీశ్రీ వేణుగోపాలస్వామి ఆలయ భూమిని కాపాడాలంటూ హైదరాబాద్ ప్రజావాణిలో శుక్రవారం ఆలయ భూమి పరిరక్షణ సమితి సభ్యులు ఫిర్యాదు చేయడం జరిగింది. పెబ్బేరు వేణుగోపాల స్వామి ఆలయ భూమి సంత స్థలం సర్వే నంబర్ 392, 405లో 30,19 ఎకరాలను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని వారి నుండి ఆలయ భూమిని కాపాడాలని పెబ్బేరు మున్సిపాల్టీ చెందే విధంగా చేయాలని ఆ భూమికి గత ప్రభుత్వం ఇచ్చిన ఓఆర్‌సిని రద్దు చేయాలని పెబ్బేరు శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ భూమి పరిరక్షణ సమితి సభ్యులు , సంత పరిరక్షణ సభ్యులు ఫిర్యాదు చేయడం జరిగింది.

### రాజ్యాంగ ఫలాలు అందరికీ అందినప్పుడే

# అంబేద్కర్‌కు నిజమైన నివాళి

### తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియస్ (ఎఐటియుసి)




**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** రాజ్యాంగంలో పొందుపరిచిన పౌర హక్కులు సంక్షేమ ఫలాలు అందరికీ అందినప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి నిజమైన నివాళులని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియస్ ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పి. సురేష్ అన్నారు. భారత రత్న రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకోని శుక్రవారం ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ మెడికల్ యూనియన్స్ ఆధ్వర్య ంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ప్రాంగణంలో వివిధ విభాగాల వైద్య సిబ్బంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ డాక్టర్‌బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ ప్రజాస్వామ్యక వ్యవస్థ పితామహుడని అంబేద్కర్ అందించిన రాజ్యాంగం దేశ సర్వతో ముఖాభివృద్ధికి పునాదిగా మిగిలిందని అన్నారు. అగ్రవర్ణ ఆధిపత్య కులాహంకార వ్యవస్థలో అనేక అవమానాలు అస్పృశ్యత భరత రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు బహుజన వాదులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. గోపాల్ నాయక్ మాట్లాడుతూ అంటేద్కర్ ఆశయ సాధనకు అంబేద్కర్ భావజాలం వ్యాప్తికి ప్రతి ఒకరు కృషి చేయాలని అన్నారు. అండేద్కర్ కేవలం దళిత వాడలకే పరిమితం చేసేకుట్ర జరుగుతుందని అంబేద్కర్ అందరింవాడని అంబేద్కర్ లేకుంటే భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థనే లేదని అందరికీ ఓటు హక్కును అంబేద్కర్ కల్పించాడని అన్నారు. 75 సంవత్సరాల ఆధునిక కాలంలో కూడా నేటికీ దళిత గిరిజన ఆదివాసి అట్టడుగు బలహీన వర్గాల పై దాడులు దౌర్జన్యాలుఎ జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి బ్రాంచ్ ఏఐటీయూసీ మెడికల్ యూనియన్ నేతలు, వివిధ విభాగాల సిబ్బంది కార్మికులు గోపాల్ నాయక్, వెంకటేష్, ఖాదర్‌పాష, దేవానంద్, నాగరాజు,కేశువులు,యుగేందర్ రెడ్డి,రాఘ వేందర్ గోపాల్, శ్రీను,రాజు, మహేష్, శ్రీదేవీ, వీణ, వసంత, సరోజ, నిర్మల, వసంత తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అడుగు జాడల్లో నడుద్దాం

### టిపిసిసి ఉపాధ్యక్షుడు టిజిఎంఎఫ్ సి చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగు జాడల్లో నడుద్దామని టీపీసీసీ ఉపాధ్యక్షులు, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి కొత్వాల్ తదితర నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొత్వాల్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ బడుగు, బలహీనవర్గాలకు అన్యాయం జరగకూడదన్న భావనతో రాజ్యాంగంలో అణగారిన కులాలకు రిజర్వేషన్లు, ఇతర సామాజిక వెసులుబాట్లు కల్పించారని అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానం మేరకు రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, డీసీసీ ఉపాధ్యక్షులు చంద్ర కుమార్ గౌడ్, మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షులు ఎం.సాయిబాబా, పట్టణ అధ్యక్షులు ఏర్పుల నాగరాజు, నాయకులు జహీర్ అఖ్తర్, అవేజ్ అహ్మద్, అజ్మత్ అలీ, ఫక్రుద్దీన్, ఫహీం, పీర్ సాదిక్, అంతయ్య, ముబీబ్, అలీం, గులాం జహీర్ అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్.. :** అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో భారత రత్న డా. బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా నాయకులు అంబేద్కర్ అభిమానులు , అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే నేడు బహుజన వర్గాలకు చెందిన వ్యక్తిగా మక్తల్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని కీర్తించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు పృద్వీరాజ్ , ప్రధాన కార్యదర్శి బండారి కృష్ణ, ఉపాధ్యక్షులు వెంకటేష్ , మాజీ అధ్యక్షులు పొలప్ప, దత్తాత్రేయ న్యాయవాది, మక్తల్ మున్సిపాల్టీ కౌన్సిలర్లు రాములు, మొగులప్ప, శంకరమ్మ, నారాయణ, లింగన్న, నాగేష్ , జ్యోతి, రాజు, రామకృష్ణ, బాలరాజు, కృష్ణ, అంజప్ప, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పెబ్బేరు... :** ప్రపంచం గర్వించదగిన ప్రముఖులలో ముఖ్యుడు మన అంబేద్కర్ అని, భారతదేశంలో ఉన్న అన్ని రకాల వ్యవస్థలకు రూపకల్పన చేసి మన దేశాన్ని ప్రపంచానికి తెలిసేలా చేసిన మహోన్నత వ్యక్తి మన అంబేద్కర్ అని , ఆయన రచించిన రాజ్యాంగాన్ని గతంలో సవరించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేసిందని అలాంటి కుట్రలను మేధావుల సమాజం భగ్నం చేసిందని, ఇలాంటి భారత రాజ్యాంగం ఇచ్చిన డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రె స్వామి, కౌన్సిలర్లు , స్థానిక అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**వీపనగండ్లలో .. :** అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని నాగర్‌కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నర్సింహ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కల్వరాలలో బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశం కోసం వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు.

**కొత్తకోటలో ... :** అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని కొత్తకోట మున్సిపాల్టీ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోయోజ్ , శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మేస్త్రీ శ్రీనివాసులు, సలీంఖాన్ , ముంత లక్ష్మ య్య, ఇశాక్ , మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, జాన్ , వెంకటేష్ , జెకె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తిలో ... :** సిపిఐ వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వనపర్తి పట్టణ అంబేద్కర్ చౌక్‌లో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నారాయణ, రమణ, శ్రీదేవి, రాముదు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టానుసారం సర్వేలు మంచి పద్ధతి కాదు

### రైతుల కోసం ఎంతవరకైనా పోరాడుతాం
### ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి



ప్రజాపక్షం/సరూర్ నగర్: అధికారులు ఇష్టానుసారంగా సర్వేలు చేయడం మంచి పద్ధతి కాదని, రైతుల కోసం ఎంతవరకైనా పోరాడుతాం అని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో ఫ్యూచర్ సిటీ ఏర్పాటుకై 330 ఫీట్ల రోడ్డు కోసం భూములను కోల్పోతున్న రైతులను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి పరామర్శించి వారికి మనోధైర్యాన్ని అందించారు. ఈ సందర్భంగా కొండా మాట్లాడుతూ అధికారులు భూ సేకరణ చట్టానికి విరుద్ధంగా సర్వే నిర్వహించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని వారికి అండగా భారతీయ జనతా పార్టీ ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే శ్రీరాములు మాట్లాడుతూ త్వరలోనే రైతుల పక్షాన పెద్దఎత్తున నిరసన కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చే వరకు రైతులకు అండగా ఉంటామని తెలిపారు. అనంతరం రైతులందరూ కలిసి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బిజెపి జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, కందుకూరు మండల్ మాజీ ఎంపీపీ మంద పాండు జ్యోతి, బిజెపి సీనియర్ నాయకులు బిక్షపతి, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ పాండు, జగదీశ్వర్ రెడ్డి, వెంకటేష్ ముదిరాజ్, రైతు నాయకులు సుధాకర్ రెడ్డి, బిజెపి బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## మృతదేహాల అప్పగింత

### హైకోర్టు తీర్పును భేఖాతరు చేసి పోస్టుమార్టమ్



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టు ఏటూరునాగారం, మహాదేవపూర్ ఏరియా కమిటీ దళ సభ్యుడు ఎగోలపు మల్లయ్య మధు మృతదేహాన్ని హైకోర్టు తీర్పు మేరకు పోలీసులు బంధువులకు అప్పగించారు. ఏటూరునాగారం మండలం చెల్పాక పూలకొమ్మ వాగు సమీపంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన ఏడుగురు మావోయిస్టులలో ఎగోలపు మల్ల య్య బంధువులు ఆరోపణల మేరకు హైకోర్టు తీ ర్పు పోస్టుమార్టం నిలిపివేయాలని స్టే తెచ్చినా పోలీసుల పట్టించుకోకుండా పోస్టుమార్టం నిర్వహించారని మల్లయ్య భార్య మీన ఆరోపించారు. ఎన్‌కౌంటర్ మృతులపై విష ప్రయోగం చేసి హతమార్చారని అనుమానంతో తమ సమక్షంలోనే పోస్టుమా ర్టం నిర్వహించాలని కోరినా పోలీసులు మృతదేహాలను చూడడానికి కూడా అనుమతించకుండా పో స్టుమార్టం పూర్తి చేసి తమకు అప్పగించారని మీన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీ బిడ్డ, విప్లవ సారథ్యంలో పని చేశారని చెప్పుకొని తిరిగే మంత్రి సీ త క్క ఈ బూటకపు ఎన్‌కౌంటర్‌పై ప్రకటన విడుద ల చేయకపోగా మృతదేహాలను చూడకుండా బాధిత కుటుంబాలను పరామర్శించకపోవడంపై కాంగ్రెస్ పాశవిక పాలనపై తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ విప్లవకారులను, ప్రజా సంఘాలను అణిచివేతకు గురి చేస్తుందని ప్ర జలు కాంగ్రె స్ పార్టీకి రానున్న రోజుల్లో బుద్ధి చెప్పాలని అమరుల బంధుమిత్రుల సంఘం కోరారు.

## కరీంనగర్ డెయిరీ మిల్క్ కేక్‌లో ఫంగస్!

### ఫుడ్ ఇన్‌స్పెక్టర్ నోటీసులు జారీ



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని కరీంనగర్ రోడ్డులో ఉన్న కరీంనగర్ మిల్క్ డెయిరీలోని మిల్క్ కేకులో ఫంగస్ రావడంతో వినియోగదారుడు కంగుతిన్నాడు. జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన షఖీల్ ఈ నెల 3న కరీంనగర్ మిల్క్ డెయిరీలో మిల్క్ కేకు కొనుగోలు చేసి ఇంటికి వెళ్లి చుడగా ఫంగస్ ఉన్నట్టు గుర్తించి డెయిరీ నిర్వాహకులకు ప్రశ్నించగా కరీంనగర్ డైరీ నిర్వాహకులు, సిబ్బం ది నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో షఖీల్ జగిత్యాల ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అనూషకు ఫిర్యాదు చేయగా శుక్రవారం రోజున జగిత్యాల ఫుడ్ ఇన్‌స్పెక్టర్ దాడులు నిర్వహించారు. కరీంనగర్ డైరీలోని (ఫుడ్‌ఐటమ్స్) పాల పదార్థాలను పరిశీలించగా గడువు తేదీ ఉండగానే మిల్క్ కేకులో ఫంగస్ రావడం జరిగిందని కరీంనగర్ డైరీ వారికి మిల్క్ కేక్‌లో ఫంగస్ ఎందుకు వచ్చిందో రీ కాల్ చేసి వివరణ ఇవ్వాలని నోటీసు జారీ చేయడం జరిగిందని జగిత్యాల ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. కరీంనగర్ డైరీ వారు 7 రోజులలో వివరణ ఇవ్వకుంటే పెనల్టీ కేసు నమోదు చేయడం జరుగుతుందని జగిత్యాల ఫుడ్ ఇన్ స్పెక్టర్ అనూష తెలిపారు. ఈ సంఘటన జరగడంతో జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రజలు ఆహారపదార్థాలు తినాలంటే భయాందోళనకు గురవుతున్నారు పలువురు భావిస్తున్నారు.




### మధ్యాహ్న భోజన కార్మికుల

## పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల

**ప్రజాపక్షం / పెబ్బేరు :** పట్టణంలోని అంబేద్కర్ ఏరియా లెవెల్ ఫెడరేషన్‌లో శుక్రవారం లీడర్లను ఎన్నుకోవడం జరిగింది. సంఘానికి నూతనంగా గుర్రం గడ్డ వసంత అధ్యక్షురాలు గా , గంధం లలితమ్మ, కార్యదర్శిగా వట్టి ఉమా , కోశాధికారిగా ఎన్నుకున్నారు. గతం లీడర్లు ఇరవై సంవత్సరాలుగా వాళ్లే ఉన్నందుకే లీడర్లను మార్పిడి చేయడం జరిగిందని పెబ్బేరు పట్టణ రెండవ వార్డు కౌన్సిలర్ అక్కమ్మ ఒక ప్రకటనలో తెలియజేస్తూ వారికి శాలువా పూల మాలతో సన్మానిస్తూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజకీయ వేధింపులు అక్రమ తొలగింపులు అరికట్టాలని , కార్మికులకు కనీస వేతన రూ. 26వేలు ఇవ్వాలని , పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు లక్ష్మీ , పద్మ, గోవిందమ్మ, శ్రీదేవి, సరోజ, శేషమ్మ, అనురాధ, మహేశ్వరి, శారద, మన్నెమ్మ, మహిమూద్ , భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

### మానవత్వం చాటుకున్న పిసిసి సభ్యుడు



**ప్రజాపక్షం / నారాయణపేట :** నారాయణపేడ మండలం అంత్వార్ గ్రామ గేట్ సమీపంలో బైక్ అదుపు తప్పి కింద పడగా పేటలో శుభకార్యాలకు హాజరై అటు వైపు వెళ్తున్న పీసీసీ సభ్యులు చిట్టెం అభిజయ్ రెడ్డి వెంటనే స్పందించి గాయపడిన క్షత గాత్రులను తన కాన్వాయ్‌లోని ఒక వాహనంలో నారాయణపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఫోన్‌లో సూచించారు.

## రాజీ మార్గమే ... రాజమార్గం

### జిల్లా ఎస్‌పి యోగేష్ గౌతమ్

**ప్రజాపక్షం / నారాయణపేట :** డిసెంబర్ 14న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకొండి వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి. ఒకవేళ ఇంతటితో కలిసికుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయని రాజీమార్గమే రాజమార్గమని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులలోని కక్షీదారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేశారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 14వ తేదీ వరకు నారాయణపేట,కోస్గి, కోర్టులలో నేషనల్ లోక్ అదాలత్ సందర్భంగా కక్షిదారులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీని కోసం ఫిర్యాదు దారుడు , నేరస్తులు అందరూ తమ ఆధార్ కార్డు తీసుకొని సంబంధిత కోర్ట్ ప్రదేశంలో హాజరు కావాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం అని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.



## చోరీ బ్యాగ్‌ను బాధితుడికి అందజేత

**ప్రజాపక్షం / నారాయణపేట :** ధన్వాడకు చెందిన నారాయణ అనే ఆర్ఎంపీ డా. నారాయణపేటకి మందులు కొనడానికి రాగా అతని బ్యాగును నారాయణపేటలోని పెద్ద బ్రిడ్జి పక్కన ఉన్న షాప్‌లో మర్చిపోగా ఆ విషయం మర్చియోఇన బ్యాగ్ పోయింది. అని తనను నారాయణపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీస్ స్టేషన్ లోని సిబ్బంది అతనికి సీసీ కెమెరాల సహయంతో అతని బ్యాగును, అందులోని పదివేల రూపాయలను తిరిగి అప్పజెప్పడం జరిగిందని నారాయణపేట ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. తన బ్యాగును డబ్బులను తిరిగి అప్పజెప్పినందుకు నారాయణపేట పోలీసులకు ఆర్ఎంపీ డా. నారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

## దొంగతనాలపట్ల అప్రమత్తం

### సిసి కెమెరాలు ఏర్పాటుకు సహకరించాలి : ఎస్ఐ రాణి

**ప్రజాపక్షం / వీపనగండ్ల :** మండలంలో ఇటీవల కాలంలో పట్టపగలే దొంగలు మూసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారని , ముఖ్యంగా గ్రామాలలో ఊరు చివర ఉండే ఇండ్ల యజమానులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కె. రాణి హెచ్చరించారు. మండలంలో పట్టపగలు ఇండ్లకు తాళాలు వేసుకొని వ్యవసాయ పనుల కోసం ఇతర అవసరాల కోసం వెళ్లిపోతున్న విషయాన్ని పసిగట్టి దొంగతనాలకు పాల్పడుతున్నారని ఈ విషయం పట్ల వీపనగండ్ల ప్రజలు ముందుగానే తగు జాగ్రత్త పాటించాలని ఉద్దేశంతో ప్రజలను చైతన్యం చేయడం జరుగుతుందని తెలిపారు. శాంతి భద్రతలకు దొంగతనాలు , దోపిడిలు, హత్యలు అత్యాచారాలు, అనేక నేరాలు అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఎంతో కీలకంగా పని చేస్తాయని , సీసీ కెమెరాలు గ్రామాలలో దాతల సహకరంతో ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు. ఒక సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానం అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించి సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. అంతేకాక మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని యువత ముఖ్యంగా లైసెన్స్ లేకుండా తాగిన మైకంలో వాహనాలు నడిపితే కటకటాల పాలు తప్పదని ఆమె హెచ్చరించారు. ప్రతి ఒక్కరు శాంతి భద్రతలకు సహకరించాలని ఎస్ఐ కె. రాణి కోరారు.



## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/జడ్చర్ల :** జడ్చర్ల మండలంలోని పెద్ద ఆదిరాలలో 35 లక్షలు వేస్తున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఈ సందర్భంగా గ్రామంలోని జడ్‌పిహెచ్‌ఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే కానుక షూను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శుక్రవారం పెద్ద ఆదిరాల గ్రామంలో 35 లక్షలతో వేస్తున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అలాగే ఎస్సీ సబ్ ప్లాన్ కింద అదనంగా 25 లక్షల సాంక్షన్ చేయాఅలని ప్రపోజల్ పెట్టడం జరిగిందన్నారు. మార్చి తర్వాత నియోజకవర్గానికి మరిన్ని నిధులను తీసుకొచ్చి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అమ్మమ్మ గ్రామమైన పెద్దా ఆదిరాలను ఏమాత్రం అభివృద్ధి చేయలేదని విమర్శించారు. జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రతి తాండలకు లింకు రోడ్లు శాంక్షన్ చేయిస్తానని చెప్పారు. నా హయాంలో 80 % రోడ్లను పూర్తి చేస్తానని తెలిపారు. గత సంవత్సరం పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం నేడు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు షూను ఉచితంగా అందిస్తున్నామని గుర్తు చేశారు. వచ్చే విద్యా సంవత్సరం షూతో పాటు స్కూల్ బ్యాగ్,వాటర్ బాటిల్ అందజేస్తామని అన్నారు. సిఎస్ఆర్ కార్యకలాపాల ద్వారా నిధులను తీసుకొచ్చి పాఠశాలలను అభివృద్ధి చేస్తానని తెలిపారు. విద్యార్థులు విద్యాభ్యాసాన్ని సక్రమంగా అభ్యసించి మంచి ప్రయోజకులు కావాలని కోరారు.

## ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ధర్నా



**ప్రజాపక్షం/చండూరు :** సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసి కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు చండూరు మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు శుక్రవారం చండూరు మండల విద్యాధికారికి సమ్మె నోటీసు ఇచ్చి ఎంఇఒ కార్యాలయం ముందు మొదటి రోజు ధర్నా నిర్వహించి రిలే నిరాహార దీక్ష చేపట్టారు. మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు భీమరాజు సాయిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యూలర్ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు ఎస్ఎస్ఎలో పనిచేస్తున్న ఉద్యోగులందరిని రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు. రెగ్యులరైజేషన్ చేయడానికి సమయం తీసుకుంటే వెంటనే పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎంఆర్‌సి స్టాఫ్ రవికుమార్ , కోఆర్డినేటర్ నాగభూషనాచారి, డాటాఎంట్రీ ఆపరేటర్ సాయులు, మెసెంజర్ సిఆర్పీలు సైదులు , మహేష్, స్వామి, ఐఆర్పిలు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల ధర్నా



**ప్రజాపక్షం/ (నల్లగొండ)తిప్పర్తి :** తిప్పర్తి లో సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎంఆర్ సీ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు పే స్కేల్ ఇవ్వాలని, ప్రతి ఉద్యోగికి జీవిత బీమా రూ .10 లక్షలు, ఆరోగ్య బీమా కింద రూ. 10 లక్షలు ఇవ్వాలని, పదవీ విరమణ చేస్తున్న వారికి, చేసిన వారికి రూ. 25 లక్షలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నపార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లకు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ , వర్క్ ఎడ్యుకేషన్ టీచర్లకు రి ఎంగేజ్ విధానం లేకుండా 12 నెలల జీతం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎంఈఓ నరసింహ నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి లు కునుకుంట్ల కొండయ్య, రాజ్ దాస్, సత్యనారాయణ, బృ హిని, పుష్పలత, కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఆర్ట్ క్రాఫ్ట్ టీచర్లు, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు, డేటా ఎంటి ఆపరేటర్లు, ఐ.ఇ.ఆర్.పిలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్–2 ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు



**ప్రజాపక్షం/యాదాద్రి :** టిజిపిఎస్‌సి గ్రూప్ 2 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అధికారులకు సూచి ంచారు. శుక్రవారం కలెక్టరేట్ మినీమీటింగ్ హాల్‌లో టిజిపిఎస్‌సి గ్రూప్2 పరీక్ష నిర్వహణపై సమావేశం నిర్వ హించారు. సజావుగా, ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులు సూచ నలు చేశారు. పోలీస్, మెడికల్ అండ్ హెల్త్, ఆర్టీసీ, ట్రెజరీ, విద్యా సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ఏసిపి రవికిరణ్ రెడ్డి, పిల్ల ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ, రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ బాలాజీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గురు ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కేంద్రంలోని సిసిబ్యాంక్ పక్కన ఎండి కళ్లెం సైదులు, డైరెక్టర్ భవాని, మెడికల్ హాల్ ఫార్మాసిస్ట్ సాపిడి రాంప్రసాద్ నూతనంగా ఏర్పాటు చేసిన గురు ఆసుపత్రిని ఎమ్మెల్యే వేముల వీరే శం శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ కోట్యానాయక్, కాంగ్రెస్ నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, గుత్తా నర్సిరెడ్డి, కూనూరు సాయికుమార్, గాదె శోభారాణి, మాదూరి జ్యోతి, గోదాసు పృధ్వీరాజ్, బత్తుల కృష్ణ, ఎండి.అక్రమ్, మోటె రమేష్, ఎండి.నాసర్, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకార ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణకారుల సంక్షేమం కోసం స్వర్ణకార ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని స్వర్ణకార సంఘం రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు తొగిటి మురళి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షులు కర్రి వేణు మాధవ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రధాన పాత్ర పోషించిన స్వర్ణకార, వృత్తి కళాకారులు నేడు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం కేంద్ర బ్యాంకు లోన్ ద్వారా బంగారు బిస్కట్లను స్వర్ణకారులకు అందిస్తున్నారని, సర్ణకార ఫెడరేషన్ ఏర్పాటు చేసి స్వర్ణకారుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారులు నారాయణ్ దాసు రామాచారి, జిల్లా ఉపాధ్యక్షులు అనుముల బ్రహ్మాచారి, రాగి శ్రీనివాసచారి, అనుముల గోవిందచారి, భాస్కరచారి, రహీం, రమేష్, తంగేళ్ళపల్లి లక్ష్మ ణ్ పాల్గొన్నారు.

## దేవాలయ భూమి పరిశీలన



**ప్రజాపక్షం/చింతలపాలెం:** చింత్రియాల గ్రామలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలోని దేవాలయ భూమి 601,602 సర్వే నెంబర్‌లో ఎ.507 గుంటలు గతంలో ప్రభుత్వంవారు బలహీన వర్గాల కేటాయించగా ఇంత వరకు నష్ట పరిహారం దేవస్థానానికి రానందున, ఈ భూమిలో ఇంత వరకు నిర్మా ణాలు చేపట్టకపోవడంతో హు జూర్‌నగర్ ఆర్డీవో ఉత్తర్వుల మేరకు దేవాదాయ ధర్మదాయశాఖ సహాయ కమిషనర్ అన్నెపర్తి సులోచన, చిం తలపాలెం తహసిల్దార్ తుమ్మల సురేందర్‌రెడ్డిలు ఆ భూమిని పరిశీలించారు. రెవిన్యూ సిబ్బంది సత్యనారాయణ, సర్వేయర్ వాసుదేవరావు, దేవాలయ నిర్వాహణాధికారి యంపి లక్ష్మ ణ్‌రావు, దేవాలయ అర్చకులు అగ్నిహోత్రం కిషోర్‌బాబు, ఈవోలు గుజ్జుల కొండారెడ్డి, తదితరులున్నారు.

# అత్యాధునిక పద్ధతుల్లో బస్టాండ్ నిర్మిస్తాం

* ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పిస్తాం
* బస్టాండ్ ముందు బంక్ ఏర్పాటు చేస్తాం
* 50 ఏళ్ళ వరకు ఇబ్బందులు లేని రీతిలో నిర్మాణం

మంత్రులు పొన్నం ప్రభాకర్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** అత్యాధునిక పద్ధతుల్లో హుజూర్‌నగర్‌లో నూతన బస్టాండ్‌ను నిర్మిస్తామని రవాణా శాఖా, బిసి సంక్షేమశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ నియోజకవర్గంలో జరిగిన వివిధ కార్యక్రమాలలో భారీనీటిపారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావులతో కలిసి పాల్గొన్నారు. పట్టణంలోని కొత్తబస్టాండ్, పాతబస్టాండ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించేలా బస్టాండ్‌ను తీర్చిదిద్దుతామన్నారు. 40 ఏళ్ళ క్రితం కట్టిన బస్టాండ్‌ను పునర్నిర్మిస్తామమన్నారు. బస్టాండ్‌లో అదనపు ప్లాట్ ఫామ్,షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మించి, బస్టాండ్ ముందు పెట్రోల్‌బంక్ ఏర్పాటు చేస్తామని హామీఇచ్చారు. భవిష్యత్తులో 116 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేసినా ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంక ఆర్‌టిసి లాభాల బాటలో పయనిస్తుందన్నారు. ఆర్‌టిసి కార్మికుల సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. అనంతరం ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్లో రూ. 8 కోట్లతో నిర్మించనున్న ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌజ్, ఆర్‌అండ్‌బి సబ్ డివిజనల్ కార్యాలయంకు, రూ.2 కోట్లతో నిర్మాణాలు చేపట్టనున్న గోవిందాపురం బ్రిడ్జ్‌లకు శంకుస్థాపనలు చేశారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలందరికీ ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తి చేస్తామని రాష్ట్ర భారీనీటిపారుదల,పౌరసరఫరాల శాఖా మాత్యులు నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో లిఫ్ట్‌లను మరమ్మత్తులు చేయించి పూర్తి సామర్థ్యంతో పనిచేసేలా చేసి ఆయకట్టును పెంచుతామన్నారు. రహదారులన్నీ డబుల్ రోడ్లుగా చేపడుతున్నామన్నారు. ప్రభుత్వం సాగునీరు, విద్య, వైద్యం రహదారలతో ప్రగతి సాధిస్తుందని తెలిపారు. ఫణిగిరి సీతారామస్వామి గట్టు వద్ద నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన వారికి అందజేస్తామన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం మెస్ చార్జీలు,కాస్మోటెక్ చార్జీలను ప్రభుత్వం పెంచడం జరిగిందన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి



**ప్రజాపక్షం/చింతలపాలెం:** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యు లు ఉస్తేల నారాయణరెడ్డి అ న్నారు. భారత రాజ్యంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మం డల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలువేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చింతరాల రవి, గ్రామ కార్యదర్శి దొంగల అంకరాజు, సిపిఐ నాయకులు జియాలుద్దీన్, బాషా, గోనే అంకయ్య, సత్యం, తోకల సైదులు, ఉస్తేల కొండారెడ్డి, పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ ధర్మభిక్షం భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అనగారిన వర్గాల అభ్యునతికి, సమాజంలోని అసమానలతను రూపుమాపడానికి ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు మేకల శ్రీనివాస్, బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపగాని రవి, వెంకన్న పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజనం పరిశీలన



**ప్రజాపక్షం/దేవరకొండ :** మండల పరిధిలోని పెంచికల్ పహాడ్ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు గురువారం అస్వస్థతకు గురికావడంతో శుక్రవారం దేవరకొండ తహసీల్దార్ సంతోష్‌కిరణ్ అధికారులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించామని, ఆహారాన్ని స్వయంగా భోజనం చేసి పూర్తిగా నాణ్యమైనదిగా ఉండడంతో పాటు విద్యార్థుల్లో ఆహారం కారణంగా అస్వస్థత సమస్యలు లేవని గుర్తించామని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ పట్ల పాఠశాల సిబ్బంది శ్రద్ధ చూపాలని విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐ నర్సింహులు, మండల విద్యాధికారి మాతృనాయక్, ఆర్ఐ గోపరాజు, విద్యార్థి, యువజన, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలి



ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

**ప్రజాపక్షం/హాలియా :** మహిళలు హార్దిక అభివృద్ధి సాధించినప్పుడే రాష్ట్ర అభివృద్ధి గణనీయంగా పెరుగుతుందని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హాలియాలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో సాగర్ నియోజకవర్గం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలపై చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వానికి భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు వెన్నుదన్నుగా ఉంటుందని చెప్పారు. నియోజకవర్గంలో 28,290 మహిళా సంఘాలు ఉన్నట్లు తెలిపారు. వీరిలో 4272 సంఘాలకు రూ.191.41 కోట్ల రుణాలను టార్గెట్‌గా నిర్ణయించినట్లు చెప్పారు. 1105 సంఘాలకు 132.72 కోట్ల మేర రుణాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విధ మండలాల నాయకులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ 100 ఏళ్ల ప్రస్థానం అజేయం..అజరామరం

సిపిఐ 100 వసంతాల బహిరంగ సభను జయప్రదం చేయండి : పల్లా నర్సింహారెడ్డి



**ప్రజాపక్షం/డిండి :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100 ఏళ్ల సుధీర్ఘ పోరాట ప్రస్థానం అజేయం, అజ రామ రం అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. గురువారం రాత్రి డిండి మండలంలోని ఖానా పూర్ సిపిఐ గ్రామశాఖ సమావేశం కొత్తగొల్ల పెద్ద జంగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సిపిఐ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, దున్నేవాడికి భూమి కావాలని పేద ప్రజల పక్షాన పోరాటం చేసి వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ సిపిఐదని, నిజాం నిరంకుశ పాలనను అంతం చేసేందుకు మట్టి మనుషులే మర ఫిరంగులై బడిసెలు, ఒడిదెల రాళ్లతో దేశ్ ముఖ్‌లు, జగిర్ధార్లకు వ్యతిరేక పోరాటం చేసి నైజం నవాబును పరుగెత్తించిన చరిత్ర సిపిఐ పార్టీదని అన్నారు. రానున్న స్థానిక సంస్థలో పార్టీ నిర్మాణం ఉన్నటువంటి గ్రామాల్లో ప్రతినిధ్యం ఉండేలా పోటీకి సిద్ధం కావాలని, నూతన సభ్యత్వం అందించి పార్టీని పటిష్టం చేయాలని సూచించారు. డిసెంబర్ 26న సిపిఐ 100 వసంతాల సందర్భంగా గ్రామ గ్రామాన ఎర్ర జెండాలను ఎగరవేసి, దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో జరిగే రెడ్ షర్ట్ కవాతును జయప్రదం చేసేందుకు పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. నల్గొండ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ అనంతరం ఎన్జీ కళాశాలలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని,ఈ బహిరంగ సభ విజయవంతానికి పార్టీ కార్యకర్తలు, నా యకులు, మహిళలు, శ్రామికులు, రైతులు, పార్టీ ప్రజా సంఘాల నాయకులు అత్యధిక సంఖ్యలో తరలిరావాలని నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి,మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, మండల సహాయ కార్యదర్శి విజేందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు హుస్సేన్, గ్రామశాఖ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, సినియర్ నాయకులు లచ్చయ్య, సింగిల్ విండో డైరెక్టర్ మల్లికార్జున్, వెంకటయ్య, శాఖ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. బహుముఖ ప్రజ్ఞాశాలి, రచయిత, గొప్ప పండితుడు అయిన అంబేద్కర్ ఆలోచనలు, నిర్ణయాలు నేటికి మూలాధరాలేనన్నారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, గాయం ఉపేందర్‌రెడ్డి, స్కైలాబ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

**గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో** : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బలహీనవర్గాల అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ధీరావత్ లింగానాయక్, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ సయిద్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వలపట్ల వెంకన్నలు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్‌కె.రహీం, వెంకన్న, బాబా పాల్గొన్నారు.

## సిఎం పర్యటనకు పటిష్ట భద్రత ఏర్పాట్లు

* భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్



**ప్రజాపక్షం/నల్లగొండటౌన్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా నార్కట్ పల్లి మండలం బ్రమ్మణవెల్ళంల ప్రాజెక్ట్, మెడికల్ కళాశాల ప్రారంభ కార్యక్రమం హెలిప్యాడ్, సభా ప్రాంగణం,దామరచర్ల థర్మల్ విద్యుత్ పరిశీలించి ఏలాంటి అవాంచనీయ సం ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ తెలిపారు. సిఎం పర్యటనలో భాగంగా బందోబస్తుగా ఐజి, డిఐజి, ఐదుగురు ఎస్‌పిలు,10 మంది అడిషనల్ ఎస్‌పిలు,25 మంది డిఎస్‌పిలు,75 మంది సిఐలు 170 మంది ఎస్.ఐలు సిబ్బంది 2500 మందితో పటిష్ట బందోబస్తు, భద్రతా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెడికల్ కళాశాల ప్రారంభ అనంతరం పబ్లిక్ మీటింగ్ కి వచ్చే ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ మార్గదర్శకాలు, పార్కింగ్ స్థలాలు తదితర ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. బందోబస్తుకు వచ్చిన సిబ్బందికి పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశలలో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని, ట్రాఫిక్ డైవర్షన్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని తెలిపారు. సభ పూర్తి అయ్యేవరకు పటిష్ఠ భద్రత కల్పించాలని ఆదేశించారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**ప్రజాపక్షం/యాదాద్రి :** యోగాతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. శుక్రవారం ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలసి జ్యోతి ప్రజ్వలన గావించి యోగా కార్య క్రమం ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ దైనందిన జీవితంలో యోగ చాలా ము ఖ్యమైందని తెలిపారు. జీవితంలో సాధించాలంటే మొ దట ఆరోగ్యంగా ఉండాలన్నారు. యోగా వల్ల మానసిక పరిపక్వతతో పాటు శారీరక ఆరోగ్యం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. ఈ యోగా అనేది ఒక్క రోజుకే పరిమితం కాదని, సంపూర్ణ ఆరోగ్యానికి ప్రతి ఒక్కరూ నిత్యం యోగా సాధన చేయాలని సూచించారు. విద్యార్థి దశ నుండే విద్యార్థులకు యోగ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పాఠ్యాంశాలలో కూడా యోగ ప్రాముఖ్యత గురించి పొందుపరచాలన్నారు. యోగా వలన మెదడు కు ఆక్సిజన్ సంపూర్ణంగా అందుతుందన్నారు. ఉద్యోగంలో పని ఒత్తిడి తగ్గించుకోవాలంటే యోగా వలన ఒత్తిడిని తగ్గించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా రెవిన్యూ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా యూత్ వెల్ఫేర్ అధికారి ధనంజేయ, యోగ మాస్టర్ శివ పాల్గొన్నారు.

# నెర్మటలో పెద్దమనుషులతో పంచాయతీ!

## గ్రామ ప్రజలు విస్మయం

**ప్రజాపక్షం/చండూరు :** నల్లగొండ జిల్లా చండూరు మండలం నెర్మట గ్రామంలో. మండల కేంద్రానికి 12 కిలో మీటర్ల దూరంలో నెర్మట గ్రామానికి చెందిన కొంత మంది ఆగడాలు రోజు రోజుకు మితిమీరిపోతున్నాయని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను ఎవ్వరితో చెప్పుకుందామని వెళ్లిన కొద్ది గంటల్లోనే వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ తమ వైపు తిప్పుకొనికూడా తమ సమస్యను వినడానికి చేస్తూ అలాగే ఉంచి ఈ సమస్యను మేమే పరిష్కరించాలి గాని మీరు ఎవరు అని ఇబ్బందులకు గురి చేస్తూ కొంత కాలంగా సమస్యలు సృష్టించే పనిలో నాలుగు దోతులు ఆరు పా యింట్ల పెద్దమనుషులు చెలా మణి అ వుతున్నారు. గత కొంత కాలంగా చదువుల ని మిత్తం ,ఉద్యోగాల కోసం హైదరాబాద్‌లో చదువుతున్న విద్యార్థులను కూడా గ్రామ పంచాయితీ సమస్యలలో ఇరికించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, మహిళలను కుడా చేయని తప్పులకు బాధ్యులును చేస్తూ పోలీస్ స్టేషన్ పిటిషన్‌లో పెట్టి ఇబ్బందులకు గురి చేస్తూ తమ పంతం నెగ్గించుకుంటున్నారు. ఇదిఅన్యాయం అని ప్రశ్నిస్తే భూమి తగాదాలు , హద్దు రాళ్లను పీకడం , బాట సమస్యలు సృష్టించడం, ఒకరి భూమినుండి మరొకరి భూమిలోకి నీరు పోకుండ ఆపడం వంటి సమస్యలను సృష్టిస్తారని పలువురు తెలిపారు. ఈ పెద్ద మనుషులు చేసే ఆగడాలను చూసి గ్రామ ప్రజలు బెంబేలెత్తే పరిస్థితి వచ్చిందంటున్నారు.

### పెద్దమనుషులతో తీవ్రమైన ఇబ్బందులు

బాధితుడు నారపాక ముత్తయ్య



తమ సమస్యను పరిష్కరించమని పెద్దమనుషుల దగ్గరికి వెళ్లి తే సమస్య పరిష్కా రం కాని వ్వడం లేదని, ఇంత తొందరగా సమస్యను పరిష్కరిస్తే మేమేట్ల బతకాలని అంటున్నారని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. నాలుగు దోతు లు ఆరు పాయింట్ల గ్రామ పెద్దమనుషులో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నారపాక ముత్తయ్య అన్నారు.

## యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడిగా కిన్నెర హరికృష్ణ ఎన్నిక



**ప్రజాపక్షం/దేవరకొండ :** యువజన కాంగ్రెస్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో భాగంగా దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలంలోని తేల్దేవరపల్లి గ్రామానికి చెందిన కిన్నెర హరికృష్ణ నియోజకవర్గ అధ్యక్షులుగా రెండవ సారి ఎన్నికయ్యారు. తాను విద్యార్థి దశ నుండి నమ్ముకున్న రాజకీయ గురువు ఎంఎల్‌ఏ బాలు నాయక్ అడుగు జాడల్లో నడుస్తూ 2007 నుండి కాంగ్రెస్ విద్యార్థి సంఘంమైన ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కిన్నెర హరికృష్ణ బాలునాయక్ ప్రోత్సాహంతో నిరంతరం కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తూ అంచెలంచ లుగా రాజకీయంగా అభివృద్ధి చెందాడు. 4 సంవత్సరాల పాటు ఎన్ఎస్‌యూఐ లో పనిచేసిన అనంతరం 20 12లో యువజన కాంగ్రెస్ చందంపేట మండల అధ్యక్షులుగా పనిచేశారు. దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సమావేశాలు, ర్యాలీలు ఏర్పాట్లు చేస్తూ, తన బాధ్యతగా యువజన కాంగ్రెస్‌నీ బలోపేతం చేస్తూ, అనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాటాలు సాగించి, బాలునాయక్ నమ్మకస్తూలో ఒకరిగా ప్రధాన అనుచరునిగా ఎదిగిన హరికృష్ణని గత సెప్టెంబర్ నెలలో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో ఎంఎల్‌ఏ మరోసారి అవకాశం కల్పించి పోటీలో ఉం చా రు. ఇటీవల వెలువడి ఫలితాల్లో రెండోసారి దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా కిన్నెర హరికృష్ణ ఘన విజయం సాధించారు.

## సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి



**ప్రజాపక్షం/భువనగిరి :** ప్రజలందరికి విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ఇండ్ల విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్ అన్నారు. ధర్మ సమాజ్ పార్టీ విద్య,వైద్యం, ఉపాధి సాధన జేఏసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు రెండవ రోజు కొనసాగాయి. బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కొత్త నర్సింహాస్వామి, సాయిని యాదగిరిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్ మాట్లాడుతూ ప్రజలందరికి విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రిప్రసెంటేషన్ ఇచ్చినప్పటికీ, ధర్నా నిర్వహించినప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేనందున రిలే నిరాహారదీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్రా ప్రభుత్వం స్పందించి వెంటనే నిరుపేదలైన బిసి,ఎస్సి,ఎస్టీలకు నాణ్యమైన ఉచిత విద్య, నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలని, నిరుద్యోగుకు ఉపాధి, అర్హులైన వారికి సాగునీటి వసతి, ఇల్లు నిర్మించి ఇవ్వాలని డి మాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఆమరణ నిరాహారదీక్షకు సైతం పునుకుంటామని హెచ్చరించారు. ఈ దీక్షలకు సామాజికవేత్తలు బట్టు రాంచంద్రయ్య, కొడారి వెంకటేష్, కర్తల శ్రీను, బర్రె సుదర్శన్, రవివర్ధన్, మెడి కోటేష్, ఎస్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకులు రాజేష్ నాయక్, జిల్లా నాయకులు రాజు నాయక్, భాస్కర్ నాయక్, సంతోష్ నాయక్, శేకర్‌లు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు లిం గస్వామి మహారాజ్, మహేష్ మహారాజ్, శ్రీకాంత్ మహారాజ్, పాల్గొన్నారు.



అనారోగ్యంతో ఎల్‌బినగర్ కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎల్‌బినగర్ ఎసిపి కృష్ణయ్యని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్ శుక్రవారం పరామర్శించారు. తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# మహానగరి

## డాక్టర్ బిఆర్. అంబేద్కర్‌కు ఘన నివాళి



**ప్రజాపక్షం /ఖైరతాబాద్ :** అంబేద్కర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో డాక్ట ర్ బి.ఆర్.అంబేద్కర్ స్మారకోపన్యాసం – 39 కార్యక్రమం శుక్రవారం రాత్రి బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్‌లో నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఉమ్మడి ఎపి హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ జి.చంద్రయ్య తదితరులు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమంలో ట్ర స్టు చైర్మన్ డా.లింగయ్య, గడ్డం ఝాన్సీ, డి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ సన్మానం..



**ప్రజాపక్షం/యాచారం:** ఇబ్రహింపట్నం మార్కెటు కమిటీ చైర్మన్‌గా నూత నంగా ఎన్నికైన కంబాల పల్లి గురునాథ్ రెడ్డిని, ఇబ్రహింపట్నం మాజీ జెడ్‌పిటిసి మహిపాల్‌ను యాచారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామాని కి విష్ణువర్ధన్‌రెడ్డి, (మండల సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షులు ) ఆయ న నివాసంలో కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారికి వాలువా కప్పి ఘ నంగా సన్మానించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రె స్ పార్టీలో కష్టపడి పనిచేస్తున్న వారికి తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. గురునాధ్‌రెడ్డికి మార్కేటు కమిటీ చైర్మన్ పదవి రావడం ఎంతో హర్శించదగ్గ విషయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో గురునాధ్‌రెడ్డి ఎంతో కష్టపడి పని చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యక ర్తలు తదితరులు పాల్గోన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



**ప్రజాపక్షం/యాచారం:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యో గులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ శుక్రవారం కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎంపిడిఓ నరేంధర్‌రెడ్డి, తహశిల్దార్ అయ్యప్ప,మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖలో పని చేస్తున్న సమగ్ర ఉద్యోగులను తక్షణమే క్రమబద్దికరణ చేయాలని డి మాండ్ చేశారు. సుమారు 18 సంవత్సరాల నుండి సుమార్ 19325 మం దికి పైగా ఉద్యోగులు పాఠశాల విద్యాభివృద్ధి కోసం పనిచేస్తున్నారని అ న్నారు. అనేక మంది పనిచేస్తున్న ఉద్యోగులు అర్థికంగా వెనుకబడి ఉన్నా రన్నారు. వారందరికి మినిమం టైమ్ స్కేల్ కల్పించాలని అన్నారు. ప్రతి ఉద్యోగికి జీవిత భీమా 20 లక్షలు, ఆరోగ్య భీమా 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పదవి విరమణ చేస్తున్న ఉద్యోగులకు బెనిఫిట్స్ 25 లక్ష లు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం విధ్యాశాఖ నియాకాల్లో వెయిటేజి క ల్పించా లని కొరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదిరతులు పాల్గోన్నారు.

## పోలీసుల అదుపులోకి బిఆర్‌ఎస్ నేతలు



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** మాజీ మంత్రి హరిష్‌రావు అరెస్టుకు నిరసనగా స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. శుక్రవా రం షాద్‌నగర్ పోలీసులు మున్సిపల్ వైస్ చైర్మెన్ ఎంఎస్ నటరాజన్, కౌన్సి లర్ శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ యుగంధర్, చిన్న, అఖీలను ముంద స్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ నేతలు పూర్తిగా విఫలమయ్యారని వాపోయారు. అక్రమ అరెస్టులను నిలిపివేసి ప్రజా సమ స్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. లేని పక్షంలో బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు హెచ్చరించారు.

## బిఆర్‌ఎస్ నాయకుల అరెస్టు అక్రమం



**ప్రజాపక్షం/కొందుర్గు:** బిఆర్‌ఎస్ నాయకుల అరెస్టు అక్రమమని బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి శుక్రవారం అన్నారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్టును నిరసిస్తూ, ఎమ్మెల్యే ఇంటికి వెళ్లిన మాజీ మంత్రులు హారీష్ రావు, జగదీశ్వర్‌రెడ్డిలను అరెస్టు చేయడం హేయమైన చ ర్య అని, తాము నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాద్ వెళ్తుం డగా ముందస్తుగా అరెస్టు చేయడం తగదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్ర జా సంక్షేమాన్ని పట్టించుకోకుండా, ఇచ్చిన హామీలను అమలు పరచకుం డా, ప్రతిపక్షంగా ఉన్న బిఆర్‌ఎస నాయకులు ప్రశ్నించకుండా వాళ్ల గొంతు నొక్కుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు ఆరెస్ట్ చేసిన వారిలో ఎదిరె రామకృష్ణ, దర్గా రాంచంద్రయ్య, నర్సింలు గౌడ్, ఉన్నారు.

## వైభవంగా రాధా నృత్యనిలయ శివశక్తి సమ్మేళనం

**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** ప్రముఖ సాంస్కృతిక సంస్థ రాధా నృత్యనిలయం 22వ వార్షికోత్సవ వేడుకల్లో శివశక్తి సమ్మేళనం శుక్రవారం రాత్రి రవీంద్ర భారతిలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు ఇమ్మడి రాధామోహన్ శిష్యులు వంద మందితో పార్వతీ కల్యాణం భరత నాట్య నృత్యరూపకాన్ని భగవాన్ శ్రీ సత్యసాయిబాబా చరణాలవిందానికి సమర్పించుకొన్నారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన వీణావిద్వాన్ సీతారా మయ్య, వేదాంతం రాధేశ్యామ్, వెంపటి శ్రీవల్లిశర్మ, మంజుల శ్రీనివాస్, నీరజలు ముందుగా జ్యోతిప్రజ్వలనం చేసి, కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. అనంతరం ఇమ్మడి రాధామోహన్ విద్యార్థులచే భరత నాట్య శైలిలో పార్వతీ కల్యాణ నృత్యరూపకం, అష్టపుష్పాల నుంచి నృత్యపుష్పారణం గీతాలను ఆలపించారు. తర్వాత మంగళంపల్లి బాలమురళీకృష్ణ గరుడ ధ్వని థిల్లానా అంశాన్ని మొట్టమొదటిసారిగా కొరియోగ్రఫీ చేసి భరత నాట్య నృత్యంతో నటరాజుస్వామి పార్వతీదేవిలకు సమర్పించడం విశే షంగా చెప్పుకోవచ్చు.



# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మహిళలను కోటీశ్వ రులను చేయాలన్న ప్రభుత్వ సంకల్పానికి అను గుణంగా స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో వ్యాపారవేత్త లుగా రాణించాలని మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి అన్నారు. సికింద్రాబాద్ జోనల్ కార్యాల యం వద్ద ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఏర్పాటు చేసిన క్యాంటీన్‌ను శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మా ట్లాడుతూ, సామాజిక, ఆర్థిక స్థిరత్వం సాధించ డంలో మహిళల పాత్ర కీలకమైందన్నారు. వారు సామర్థ్యాలను పెంపొందించుకుని సొంత వ్యాపా రాల్లో నిలదొక్కుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదగ వచ్చు అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ మహిళల ఆర్థిక స్థితి మెరుగుపరిచేందుకు, వారి జీవనోపాధి అవకాశాలను పెంపొందించేందుకు సహాయపడుతుందన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా సంబంధిత గ్రూపు మహిళలు సమిష్టిగా తాము లబ్ధి పొందుతూ, ఇతరులకు ఉ పాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆశించారు. క్యాంటీన్ ద్వారా ప్రజలకు నాణ్యమైన పోషకా హారాన్ని అందించాలని సూచించారు. జిహెచ్‌ఎం సి వ్యాప్తంగా మరిన్ని క్యాంటీన్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా మొట్టమొదటి మహిళ క్యాంటిన్ ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఎన్. రవి కిరణ్, స్థానిక కార్పొరేటర్ల దీపిక పాల్గొన్నారు.

### ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడమే ధ్యేయం

ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడమే ప్రభు త్వ ధ్యేయమని మేయర్ అన్నారు. సంగీత్ జంక్ష న్, వైఎంసిఎ వద్ద రూ. 38.51 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ ఎల్‌ఈడి స్ట్రీట్ లైట్లను మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ నగరంలో అభివృద్ధి పను లు వేగవంతం చేసి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. సౌక ర్యాల కోసం ప్రభుత్వం అత్యుత్తమ సాంకేతికత ను వినియోగించుకుంటూ నగరాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తుందన్నారు. ఈ స్ట్రీట్ లైట్లు రహదా రి భద్రత దృష్ట్యా, రాత్రి సమయంలో ప్రజల రక్షణ కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కా ర్యక్రమంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎంఎ ల్‌ఎ శ్రీగణేష్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక ఎదు గుదలకు ప్రభుత్వం విశేష కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళని ఆర్థికంగా బలోపే తం చేయడానికి ఖర్చుకు వెనికాడటంలేదన్నారు. మహిళా సంఘాలు వ్యాపారం చేయడానికి ముం దుకు వస్తే సహకరిస్తామన్నారు. ప్రభుత్వ కార్యా లయాలలో వ్యాపారం చేసుకోవడానికి అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమి షనర్ ఎన్. రవి కిరణ్, స్థానిక కార్పొరేటర్ల దీపిక పాల్గొన్నారు.

## ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చిన ఇఎస్‌సిఐ



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా, సివిల్ అం డ్ ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీ రింగ్ డివిజన్, నేషనల్ స్పా న్సర్‌తో ఈనెల 2 నుండి 6వ తేదీ వరకు ఫ్లెక్సిబుల్ అండ్ రిజిడ్ పేవ్‌మెంట్స్ డిజైన్, కన్‌స్ట్రక్షన్, క్వాలిటీ కంట్రోల్‌పై 5 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించింది. రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఎన్ఆర్‌డిఎ), గ్రామీణాభివృద్ధి మంత్రి త్వ శాఖ భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ ద్వారా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి మొత్తం 36 మంది ఇంజనీర్లు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈఎస్‌సిఐ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు రోడ్డు నిర్మాణంలో కొత్త సాంకేతికతలను అమలు చేయడంపై సమాజానికి వాటి ప్రయోజనాలను వివరించా రు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ డిఎ డైరెక్టర్ ప్రదీప్ అగర్వాల్ హాజరయ్యారు, సీనియర్ ఫ్యాకల్టీ డాక్టర్ డి.ఆదినా రాయణ, ఇఎస్‌సిఐ ఫ్యాకల్టీ సభ్యులు తిలక్, శ్వేత, సునీత పాల్గొన్నారు.

## స్కాములో ఉన్నోళ్లకి కాంగ్రెస్‌లో స్థానం లేదు

**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** స్కాముల నుంచి వచ్చిన వారికి కాంగ్రెస్‌లో స్థానం లేదని కాంగ్రెస్ సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ కోటా నీలిమ అన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వానికి ఒక ఏడాది పూర్తయిన సంద ర్భంగా పాటిగడ్డ, బేగంపేట్ డివిజన్లలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన ఉత్స వాల్లో పాల్గొని, ఆమె మాట్లాడారు. ప్రజాపాలన కార్యాలయాలు సనత్‌నగర్ నియోజకవర్గంలో తొలిసారిగా ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. కాంగ్రెస్ అనేది "సేవాభావం" అని చెప్పారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజ లతో నేరుగా కలిసి సంక్షేమ పథకాలు అందుతున్నాయా అన్న విషయాన్ని ప్రతి ఇంటికెళ్లి పరిశీలించాలని ఆమె కోరారు.



## రైల్వేలో అక్రమాలు, అన్యాయాలపై జెపిసి వేయాలి

### కేంద్ర రైల్వే మంత్రి ప్రకటనలో నిజం ఉందా?

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వివిఎస్.బోస్

**ప్రజాపక్షం / హైదరాబాద్:** రైల్వేలో జరుగుతున్న అక్రమాలు, అన్యా యాలు తదితర మొత్తం వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీతో విచారణ జరిపించి రైల్వేను రక్షించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యు లు వి.ఎస్.బోస్ డిమాండ్ చేశారు. మోదీ ప్రధాని కాకముందు రైల్వేకు ప్రత్యేక బడ్జెట్ ఉన్న సంగతి ప్రజలందరికి తెలుసనని, మోదీ నాయకత్వం లో బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత రైల్వే బడ్జె ట్‌ను సాధారణ బడ్జెట్‌లో విలీనం చేయటమే పెద్ద కుట్రలో భాగమని ఆయ న ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ నెల 4వ తేదీ న రైల్వేలపై పార్లమెంటు సభ్యులు వేగంగా నడిచే రైళ్ళ వివరాలు అడిగితే దానిపై సమాధానం చెప్పకుండా సభ్యులను పక్కదోవ పట్టించటానికి కేంద్ర ప్రభుత్వం రైల్వేలో ప్రయాణించే ప్రతి ప్రయాణికుడి టికెట్‌పై 46శాతం ధర ను భరిస్తుందని ప్రకటించడం, రూపాయిలో 46 పైసలు కేంద్రం భరిస్తున్న ట్టుగా చెప్పడం అన్యాయమన్నారు. అంత భారం కేంద్రం భరిస్తుంటే రైల్వే సంస్థ లాభాల్లో ఉన్నట్లా లేక నష్టాల్లో ఉన్నట్లా అనే విషయాన్ని మం త్రి చెప్ప లేదన్నారు. రైల్వే సంస్థ సంపాదిస్తున్న లాభాల్లో 46 శాతం చెల్లిస్తున్నారా లేక కేంద్ర బడ్జెట్ నుంచి ప్రభుత్వం భరిస్తున్నదా అనే విషయాన్ని మంత్రి వి వరించాలని డిమాండ్ చేశారు. అదాని లాంటి పెట్టుబడిదారుల కు దాదా పు 150 రైల్వే లైన్లు, సుమారు 70 రైల్వేలు ప్రైవేటీకరించి అప్పచెప్పటంలో ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానం తెలియజేస్తుందని విమర్శించారు. రైల్వే బడ్జె ట్‌లో సాధారణ బడ్జెట్‌లో విలీనం చేయడం కారణంగా రైల్వే ను ప్రైవేటీక రించటానికి సులభతరం అవుతుందనేదే కేంద్ర ప్రభుత్వ కుట్రపూరిత ఆలో చనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేటు పెట్టుబడిదారులు రైల్వే ప్రై వేటీకరణ తర్వాత 46 శాతం రాయితీలు తీసివేస్తారని రై ల్వే మంత్రి జవా బుతో అర్థమవుతున్నది. ఒక వందేభారత్ రైలును నడపటానికి ఎన్ని సాధా రణమైన రైళ్లు, పేద ప్రజలు ప్రయాణించే రైళ్ళు బలవుతున్నాయో కేంద్ర మంత్రి పార్లమెంటు సభ్యులకు వివరించకపోవటం మోసపూరితమన్నారు.

## మూసీనీటిని తాగేలా మారుస్తాం

### త్వరలోనే 100 శాతం నీటిని శుద్ధి చేసిన.. తొలి దక్షిణాసియా నగరంగా హైదరాబాద్

### మూసీ పునరుజ్జీవమే ప్రాజెక్టు లక్ష్యం

### అంతర్జాతీయ అర్బన్ వర్క్‌షాప్‌లో..

### మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిషోర్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మూసీనదిలో నీటిని తాగగలిగేలా మార్చడమే మనమందరం లక్ష్యం గా చేసుకోవాలని మున్సిపల్ శాఖ ముఖ్యకార్యద ర్శి ఎం.దాన కిషోర్ అన్నారు. త్వరలోనే 100 శా తం మురుగునీటిని శుద్ధి చేసిన తొలి దక్షిణాసి యా నగరంగా హైదరాబాద్ అవతరించనుందని ఆయన చెప్పారు. మూసీ పునరుజ్జీవమే ప్రాజెక్టు లక్ష్యమని దాన కిషోర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, లెస్ అటెలియర్స్ డి సెర్జీ, ఫ్రెంచ్ డెవల ప్‌మెంట్ ఏజెన్సీ, ఫ్రెంచ్ సంయుక్త సహకారంతో హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరు ల అభివృద్ధి కేంద్రం(ఎంసిహెచ్‌ఆర్‌డి)లో 13 రోజుల పాటు నిర్వహించిన అంతర్జాతీయ అర్బన్ వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమం శుక్రవారం జరి గింది. ఈ వర్క్‌షాప్‌లో భాగంగా గ్రేటర్ హైదరా బాద్‌లో జల సంరక్షణ, నీటి నాణ్యత పునరుద్ధర ణ, మూసీ పునరుజ్జీవనానికి తీసుకోవాల్సిన చర్య లపై నిపుణులు తుది ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దాన కిషోర్ మాట్లాడుతూ ఫ్రెంచ్ యాత్రికుడు జీన్ బాప్టిస్ట్ టావెర్నియర్ (16వ శతాబ్దం) హైదరాబాద్‌లోని మూసీ నదిని ప్యారిస్ లోని సీన్ నదితో పోల్చారని గుర్తు చేశారు. ప్రత్యే కించి మూసీపై ఉన్న వంతెన 'పురానాపూల్'ను ప్యారిస్‌లోని పాంట్ న్యూఫ్ వంతెనతో పోల్చారని చెప్పారు. మూసీ నదికి మళ్లీ ఆ వైభవాన్ని తీసుకు రావడానికి ప్రభుత్వం సంకల్పం తీసుకుందన్నా రు. ఫ్రాన్స్ రాయబారి థియరీ మాథో మాట్లాడు తూ పట్టణాభివృద్ధి, పర్యావరణ సారథ్యం ఎలా సహజీవనం చేయవచ్చో ప్రదర్శిస్తూ హైదరాబా ద్‌కు మోడల్ సిటీగా ఉపయోగపడే అవకాశం ఉందన్నారు. ప్రకృతి ఆధారిత పరిష్కారాలు, అత్యాధునిక సాంకేతికతలు, కమ్యూనిటీ ఎంగేజ్ మెంట్ బలమైన దృష్టిని ఏకీకృతం చేయడం ద్వా రా హైదరాబాద్ వంటి నగరాలు తమ నీటి వనరు లను నిర్వహించడమే కాకుండా వాతావరణ మా ర్పుల నేప థ్యంలో కూడా అభివృద్ధి చెందు తాయని తెలిపారు. ఈ వర్క్‌షా ప్‌కు లాంటి కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి ఫ్రాన్స్ పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. వీటిని ప్రత్యక్షమైన, స్థిరమైన ప్రాజెక్టుగా మార్చడానికి అవసర మైన వనరులు, నైపు ణ్యం, పెట్టుబడిని ఫ్రాన్స్ అందిస్తుంద న్నారు. లెస్ అటెలియర్స్ బృంద సభ్యులు మాట్లాడుతూ ప్రె జెం టేషన్ల తర్వాత ప్రభుత్వం అనుసరిస్తున్న విధా నం రివర్ ఫ్రంట్ ఆలోచనకు మూసీ ఎకోసిస్టమ్ డెవలప్‌మెంట్‌కు అనుగుణంగా ఉంటుందన్నా రు. ఈ సమావేశంలో ఎంఆర్‌డిసిఎల్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ పూజారి గౌతమి, ఇడి సోలి పేట శ్రీనివాస్ రెడ్డి, టెక్నికల్ ఇడి సత్యనారాయ ణ, చీఫ్ ఇంజనీర్ దత్తు పంతు, ఎస్ఇ విద్యాసా గర్, ఇఇ శంకర్, సంస్థ డైరెక్టర్ లెస్ అటెలియర్స్( ఫ్రెంచ్), ప్రాజెక్టు డైరెక్టర్ వీరోనిక్యూ వాలెంజు ఎలా, వర్క్‌షాప్ పైలెట్‌లు సైమన్ బ్రోచర్డ్, ఫ్లోరెన్స్ బౌగ్నక్స్, రీనా మహాజన్, ఎన్ఐయుఎం మేనేజర్(ఆపరేషన్స్) సురేష్, మేనేజర్(నాలెడ్జ్) ఆసిం, కన్జర్వేటివ్ ఆర్కిటెక్ట్ నిత్య, నగరంలోని జల వనరుల నిపుణులు పాల్గొన్నారు.

# దార్శనికత కలిగిన నాయకుడు అంబేద్కర్



**ప్రజాపక్షం/అబ్దులాపూర్‌మెట్ :** రాజ్యాంగం నిర్మాత బాబాసాహైబ్ అంబేద్కర్ అనిచివేతకు గురిఅయినా పెద లకు అనుకులంగా రాయడంతోనే నేడు ప్రజల హాక్కులు ఉన్నావని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీం ద్రా చారి అన్నారు. సిపిఐ అబ్దులాపూర్‌మెట్ మండల సమితి అధ్యర్యంలో కూంట్లూర్ భూ పోరాట కేంద్రంలో రావినారాయణ రెడ్డి నగర్‌లో నిర్వాహించిన వర్ధతి సంద ర్భంగా ఆయన అంబేద్కర్ విగ్రహాని పూల మాలవేసి ని వాళ్లు అర్పించిచారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర పా ర్టీ కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి,కౌన్సిలర్ పబ్బ తి లక్షణ్, శేఖర్‌రెడ్డి, ఎఐటియుసి నాయకులు అజ్మీర్ హరిసింగ్‌నాయక్, నర్సింహ్మాస ప్రజా సంఘల నాయకు లు పాల్గోన్నారు.పెద్ద అంబర్‌పేటలో పెద్ద అంబర్‌పేట పురపాలక సంఘం చైర్మన్ పండుగుల జయశ్రీ రాజు అంబేద్కర్ సంఘం అధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిం చారులో అంబేద్కర్ పోటోకు నిహాళ్లు అర్పించినారు. అన తరం అమ్మ అదర్శ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ జన సంఘం నాయకులు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యలు పాల్గోన్నారు. అంబేద్కర్ వర్ధంతి సదర్భంగా పసుమలలో అంబేద్కర్ విగ్రహంకు జై భిమ్ యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో నిహాళ్లు అర్పించినారు.ఈ కార్యక్రమంలో సంగి బిక్షపతి,శ్రీనిహస్,రామస్వామి,ఏల శ్రీనివాస్, రాజు, రాకేష్,దారసనం జంగయ్య తదితరులున్నారు.

### ఎల్బీనగర్ రింగ్ రోడ్డు చౌరస్తాలో...



**సరూర్ నగర్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎల్బీన గర్ నియోజకవర్గం సహాయ కార్యదర్శి సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బాతరాజు నర్సింహ ఆధ్వ ర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని ఎల్బీన గర్ రింగ్ రోడ్డు చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం కార్యదర్శి సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో ఎఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సా మిడి వంశీ వర్ధన్ రెడ్డి, సిపిఐ వనస్థలిపురం డివిజన్ కా ర్యదర్శి బోయపల్లి రాములు గౌడ్, హయత్ నగర్ డివిజ న్ కార్యదర్శి సక్రు నాయక్, సిపిఐ నాయకులు నాగ రాజు, చెంది వెంకట్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

### ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో...



**శేరిలింగంపల్లి:** అంబేద్కర్‌ని భవిష్యత్తు తరాలకు తెలియ జేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్థానిక ఎమ్మె ల్యే, పిఎసి చైర్మన్ అరకపూడి గాంధీ అన్నారు. శుక్రవా రం భారత రాజ్యాంగ రూపశిల్పి"డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్" 68 వ వర్థంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ పిజెఆర్‌నగర్ లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో కలిసిఎమ్మెల్యే అర కపూడి గాంధీ,ఆ మహనీయునీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో యు వనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి,పాండు గౌడ్, జిల్లా గణేష్,శివరాజ్ గౌడ్,జి.రవి,మరేళ్ల శ్రీనివాస్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### మాదాపూర్‌లోని ఇజ్జత్ నగర్‌లో



**శేరిలింగంపల్లి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధం తిని పురస్కరించు కొని మాదాపూర్‌లో ని ఇజ్జత్ నగర్ లో గల అంబేద్కర్ విగ్ర హానికి సిపిఐ శేరిలిం గంపల్లి మండల కార్యదర్శి రామకృష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కొండలయ్య జెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు

### మణికొండలోని నెట్ పూర్ గ్రామ పరిధిలో



**నార్సింగి:** అంబేద్కర్ ఆశలను కొనసాగిద్దామని టిఆర్ ఎస్ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నా రు. శుక్రవారం మణికొండలోని నెట్ పూర్ గ్రామ పరిధి లో మహనీయులకు రేపు వర్షాలు నిర్వహించుకుని మనకు పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పద్మారావు, ధనరాజ్, గుట్ట మీది నరేందర్, ఉపేందర్నాథ్ రెడ్డి, యాలాల కిరణ్, షేక్ ఆరీఫ్ మొహమ్మద్, సుమన్, ప్రవీణ్, కృపాకర్, మోనేశ్, పాఠశాల విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.

### చంపాపేటలో...



**చంపాపేట :** మహా పరినిర్వాణ్ దివస్ అంబేద్కర్ వర్ధం తి పురస్కరించుకొని, చంపాపేట ఉమ్మడి విగ్రహాల కమి టీ చైర్మన్ బైగళ్ల రాము ఆధ్వర్యంలో శుక్రవారం చంపా పేట చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక నాయకులు యువజన సంఘాల ప్రతినిధులు యువ కులు హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో విగ్రహాల కమిటీ వైస్ చైర్మన్ జె.డి.సతీష్, పాశం శ్రీశైలం, యా ద య్య, శివకుమార్, సాయి, వినోద్, హబీబ్, చింటూ తది తరులు పాల్గొన్నారు.

### రాజ్యాంగమే దేశానికి మహోన్నత గ్రంథం



**షాద్‌నగర్:** సామాజిక, ఆర్థిక, రాజకీయాలకు సమా నత్వం కల్పించిన ఘనత డాక్టర్ బిఆర్ఎస్ అంబేద్కర్‌దే నన్న విషయాన్ని ప్రజలందరు గమనించాలని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం డా క్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ముఖ్య కూడలిలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. దళిత సంఘాలతో పాటు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ముఖ్యకూడలి వద్దకు చేరుకొని డాక్టర్ బిఆర్ ఎస్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మెన్ బాబర్‌ఖాన్, పట్టణ అధ్యక్షుడు కె.చెన్నయ్య, మాజీ ఎంపిటిసి భార్గవ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ దళిత సంఘాల నేతలు ఎర్రోళ్ల జగన్, రవి, మహేందర్ తదిరులు పాల్గొన్నారు.

### సిపిఐ ఆధ్వర్యంలో..

భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని ముఖ్యకూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కొందుర్గు కార్యదర్శి భాగాల నరసింహా, నంది గామ మండల కార్యదర్శి గడ్డం జంగయ్య, ఏఐటియుసి మండల కార్యదర్శి చంద్రబాబు, బికెఎంయు డివిజన్ నాయకుడు శేఖర్‌లు పాల్గొన్నారు.

## దివ్యాంగుల విద్యా సంస్థలకు రిజిస్ట్రేషన్లు లేకపోతే చర్యలు

**ప్రజాపక్షం/మేడ్చల్ జిల్లా ప్రతినిధి:** దివ్యాంగుల సంక్షేమానికి ఆశ్రమాలు, విద్యాసంస్థలు నిర్వహించేందుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుందని జిల్లా మహిళ, శిశు, దివ్యాంగుల, వృద్ధుల శాఖాధికారి స్వర్ణలత పేర్కొన్నారు. ఈ నెల 14 లోగా వీటికి సంబంధించిన రిజిస్ట్రేషన్లు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, ఆ తర్వాత రిజిస్ట్రేషన్లు లేకుండా నిడిపించే నిర్వాహకులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.

# మహానగరి

## కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘననివాళి

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి:** వికారాబాద్ జిల్లా కేంద్రంలో ని భారత రాజ్యాంగ నిర్మాత ,భారతరత్న అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ఘననివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు ,బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు కొనియడారు. ప్రతి పౌరుడు రాజ్యంగా విలువలు కాపాడాలని కోరడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గోన్నారు.



## కొంపల్లిలో కౌన్సిల్ సాధారణ సమావేశం

**ప్రజాపక్షం/దుండిగల్ :** కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. అన్నీ వార్డులలో వివిధ రకాల అభివృద్ధి పనులు రోడ్డు మర్మతులు, అండర్ గ్రౌండ్ డ్రైనజీలు, కల్వర్టు, ట్రాన్స్ఫార్మర్లను, విద్యుత్ స్థంబాలను వాటిని మరమత్తులు, పబ్లిక్ టాయిలెట్స్ సుమారు రూ.545 లక్షల నిధులు కేటాయిస్తూ ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి వైస్ చైర్మన్ రాత్లవాత్ గంగయ్య నాయక్, కౌన్సిల్ సభ్యులు, కొాప్షన్ సభ్యులు డిప్యూటీ ఇంజనీర్ ఆర్.నరేష్, మున్సిపల్ మేనేజర్ యస్.వెంకటేశం, కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ ఎనలేని కృషి



**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బాబా అంబేద్కర్ ఎనలేని కృషి చేసారని మల్కాజిగిరి వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్.వినయ్ అన్నారు. దళితవర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన అలుపెరిగిన పోరాటం ద్వారా నేడు అన్ని వర్గాల ప్రజలు ముందంజలో ఉన్నారన్నారు. వై.రాము తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఏడాది వేడుకల్లో పాటలతో కళాయాత్ర

**ప్రజాపక్షం/మేడ్చల్ జిల్లా ప్రతినిధి :** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తైన సందర్భంగా జిల్లాలో కొనసాగునతున్న ప్రజా పాలనప్రజా విజయోత్సవాలు2024 భాగంగా శుక్రవారం కళాయాత్ర జరిగింది. తెలంగాణా సాంస్కృతిక సారథి కళాకారుల బృందాలు జిల్లాలోని ఆల్వాల్ మండలంలోని యాప్రాల్, కౌకూర్, మహదేవ్‌పూర్, ఉప్పల్ మండలంలోని ఫతుల్లాగూడ, బండ్లగూడ, నాగోల్ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పాటలతో ప్రచారం చేసారు.




## 13,14 తేదీల్లో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/మేడ్చల్ జిల్లా ప్రతినిధి:** ఈ నెల 13,14 తేదీల్లో ఘట్‌కేసర్ మండలం కొర్రెములలోని సుప్రభాత్ వెంచర్ వన్ టౌన్‌షిప్ కమ్యూనిటీ హాల్, సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలంగాణా ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. రెనోవా ఆస్పత్రి సౌజన్యంతో ఈ శిబిరంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగులు, ఇతర రంగాల వయో వృద్దుల కుటుంబ సభ్యులకు ఉచిత గుండె, ఎముకలు, మూత్ర పిండాలు, మహిళలకు గర్భకోశ, క్యాన్సర్ పరీక్షలు జరుగుతాయన్నారు. సుప్రభాత్ వెంచర్ టౌన్‌షిప్ కమ్యూనిటీ హాలులో శుక్రవారం జరిగిన సమావేశంలో అసోసియేషన్ల ప్రతినిధులు ఆళవందార్, వేణుమాధవ్, బంగారి రాజయ్య, కంచె బీరయ్య, రాజనర్సు, మల్లయ్య, ప్రభాకర్, రఫీక్, సత్యనారాయణ, ప్రతాప్‌సింగ్, సర్జిత్ సింగ్, నర్సయ్య, అరుల్ కుమార్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఆర్ఐటి విద్యార్థి ఆత్మహత్య



**ప్రజాపక్షం/దుండిగల్ :** ఎంఎల్ఆర్ఐటి కళాశాలలో ఓ విద్యార్థిని ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే వికారాబాద్ జిల్లా మైలారం కొత్త తాండాకు చెందిన బలరాంకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు పెద్ద కుమార్తె శ్రావణి (18) దుండిగల్‌లోని ఎంఎల్ఆర్ఐటి కళాశాల మెయిన్ క్యాంపస్ లో మొదట సంవత్సరం ఇంజినీరింగ్ చదువుతూ కళాశాల హాస్టల్ లో ఉంటుంది. ఉదయం క్లాస్‌కు వెళ్లాల్సి ఉండగా కడుపు నొప్పు ఉందంటూ తోటి విద్యార్థులకు చెప్పి గదిలో ఉంది. మధ్యాన్నం క్లాస్ నుండి వచ్చిన తోటి విద్యార్థినిలు రూమ్‌కు గడియ పెట్టి ఉండగా తలుపులు కొట్టగా తెరవకపోవడంతో కళాశాల యాజమాన్యానికి సమాచారం ఇచ్చారు. తలుపు తెరిచి యాజమాన్యం అమ్మాయి ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఉండడాన్ని గమనించి దుండిగల్ పోలీస్‌లకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీస్‌లు మృతదేహాన్ని సూరారం లోని మాల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. దుండిగల్ సిఐ సతీష్ ను వివరణ కోరగా కడుపు నొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నా అమ్మా నన్ను క్షమించు అని సూసైడ్ నోట్ లభించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీస్ లు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుపారు. ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని కళాశాల నిర్లక్ష్యంవల్లే మా అమ్మాయి ఆత్మహత్య చేసుకుందని కుటుంబసభ్యులు ఆరోపించారు.

## డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/నాగారం:** మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా పనులు చేస్తున్నామని చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.శుక్రవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు బౌద్ధ నగర్ కాలనీలో మున్సిపల్ సాధారణ నిధులు 8 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల నిర్మాణానికి స్థానిక కౌన్సిలర్ అన్నంరాజు లావణ్య శ్రీనివాస్‌తో కలసి శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు,నాయకులు అన్నంరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొడంగల్ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

### పైలెట్ ప్రాజెక్టుగా కొడంగల్ ఎంపిక

### 28 వేల విద్యార్థులకు ఉచిత భోజన వసతి ఏర్పాటు

**ప్రజాపక్షం/కొడంగల్ :** మనిషి అంకితభావంతో మంచి లక్ష్యంతో పనిచేయడం ఎంతో సంతోషాన్ని కల్గిస్తుందని రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహా, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణరావులు అన్నారు. శుక్రవారం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో హరికృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ అల్పాహార వంటశాలను మంత్రుల చేతుల మీదుగా హట్టహాసంగా ప్రారంభించారు. వంటశాలలో హరికృష్ణ సభ్యుల నేతృత్వంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించిన అనంతరం వంటశాల గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫౌండేషన్ అధ్యక్షులు సత్యగౌరచంద్రదాస అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోంత నియోజకవర్గంలో అభివృద్దిలో దూసుకుపోతుందన్నారు. విద్యార్థులకు అల్పాహార భోజనం అందించేందుకు రాష్ట్రంలోనే పైలెట్ ప్రాజెక్టు కింద 6.40 కోట్లతో హరే కృష్ణ మూవ్‌మెంట్ చాటిటబుల్ ఫౌండేషన్ సమక్షంలో దేశంలోనే అతిపెద్ద కేంద్రాన్ని ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని కొడంగల్, బోంరాస్‌పేట, దుద్యాల్, దౌల్తాబాద్, కొస్గి, మద్దూర్, గుండుమాల్, కొత్తపల్లి మండల కేంద్రాలలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న దాదాపు 28 వేల మంది విద్యార్థులకు ఉదయం 9 గంటలకు అల్పాహారాన్ని అందించడంతో పాటు మధ్యాహ్న భోజనాన్ని ఉచితంగా అందించేందుకు కృషి చేయడం ఎంతో హర్షనీయమన్నారు.

కొడంగల్‌లో విజయవంతమైన తరువాత ఇది రాష్ట్ర వ్యాప్తంగా సంచరించేందుకు ఆస్కారం ఉంటుందని మంత్రులు వెల్లడించారు. అదేవిధంగా విద్యావిధానంలో ఎన్నో మార్పులు తీసుకోస్తూ విద్యాప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఆహర్నిశలు కృషి చేస్తున్నారని తెలి




పారు. రాష్ట్రభివృద్ధిలో రేవంత్‌రెడ్డి నిమగ్నమై 10 ఏళ్లలో జరగని అభివృద్ధిని చేసి చూపిస్తుంటే కొడంగల్ మాత్రం ప్రజల సహాయ సహకారాలతో ముందుకు వెళ్లడం హర్షనీయమన్నారు. దేశంలో ఎన్నో మహోత్తర కార్యక్రమాలు చేపడుతున్న హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ట్రస్ట్ కు మంత్రి కృతజ్ఞాతలు తెలిపారు.

వెనుకబడిన పాలమూర్ జిల్లాలో అత్యంత వెనుకబడిన కొడంగల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు రేవంత్‌రెడ్డి కంకణం కట్టుకుని ముందుకు సాగుతున్నారన్నారు. పారిశుద్య పనులతో పాటు రైతంగా సోదరులకు సాగునీరు అందించేందుకు నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.

రాబోయో 4 సంవత్సరాలలో అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధిలో కొడంగల్ తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్యను తీర్చాలని, అభివృద్ధి చేయాలని, ప్రతి బిడ్డకు బంగారు భవిష్త్యును అందించేలనే సంకల్పంతో రేవంత్‌రెడ్డి ఉన్నారని తెలిపారు. మీరు అందించిన బలం ... మీరు అందించిన శక్తి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీసుకుపోతుందన్నారు. గత ప్రభుత్వాలు విద్యాను మర్చిపోయి, సంక్షేమాన్ని మర్చిపోయి విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారని గుర్తుచేశారు. కాని రేవంత్‌రెడ్డి విద్యార్థులకు మంచి నైపుణ్యంతో కూడి వసతులు కల్పిస్తూ కాస్మోటిక్ చార్జిలు పెంచి, డైట్ చార్జిలు



పెంచి విద్యార్థులకు మెరుగైన రీతిలో సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయడం జరిగందన్నారు. విద్యార్థులు మంచి చదువులు చదువుకోవాలని సూచించారు.

**కొడంగల్ అభివృద్ధికి శంకుస్థాపనలు :**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోంత నియోజకవర్గం అయిన కొడంగల్‌లో అభివృద్ధి పనులకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్‌బాబు, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాలతో పాటు పరిగి ఎంఎల్‌ఏ రామ్మోహన్‌రెడ్డి, షాద్‌నగర్ ఎంఎల్‌ఏ వీర్లపల్లి శంకర్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మెన్ గురునాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమక్షంలో 24.11 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

బోంరాస్‌పేట మండలంలో 267.50 లక్షలు, దౌల్తాబాద్ మండలంలో 413.10 లక్షలు, దుద్యాల్ మండలంలో 13.54 కోట్లు, కొడంగల్ మండలంలో 376 లక్షల వ్యయంతో పాటు నూతనంగా ఏర్పాడిన మండల కేంద్రాల సముదాయాలకు 8.80 లక్షల పనులను ప్రారంబించారు. అదేవిధంగా నారాయణపేట జిల్లాలోని కోస్గి, గుండుమాల్, కొత్తపల్లి, మద్దూర్ మండల కేంద్రాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం అంబేద్కర్ వర్ధంతి కావడంతో ఫౌండేషన్ ద్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలా మాలాలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డి, ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మెన్ కల్వ సుజాత, వయట్రీస్ హెడ్ మిచెల్ డొమినికా, గ్రంథాలయ చైర్మెన్‌లు, రాజేశ్‌రెడ్డి, వార్ల విజయ్‌కుమార్, కొడంగల్ మున్సిపల్ చైర్మెన్ జగదీశ్వర్‌రెడ్డి, వైస్ చైర్మెన్ ఉషారాణి, మార్కెట్ కమిటి చైర్మెన్ పట్నం అంబయ్యగౌడ్, పిఎసిఎస్ చైర్మెన్ కట్కం శివకుమార్‌గుప్త, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా శాఖల అధికారులు, విద్యార్థిని విద్యార్థులు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

# మార్చి నాటికి ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

### తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**ప్రజాపక్షం/తాండూరు:** అడ్డంకులు ఎన్ని ఎదురైన వచ్చే మార్చి నాటికి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఇంటికి సంక్షే పథకాలు అందజేస్తామని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసికున్న సందర్బంగా తాండూరు ఎంఎల్‌ఎ బుయ్యాని మనోహర్‌రెడ్డి ఆద్వర్యంలో శుక్రవారం ఎస్‌విఎస్ గార్డన్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవ సంబరాలకు ముఖ్యఅథితిగా స్పీకర్ ప్రసాద్ కుమార్, ప్రభుత్వ మండలి చీఫ్‌విఫ్ పట్నం మహేందర్‌రెడ్డిలు హజరైనారు. ఇందులో భాగంగా తాండూరు పట్టణ శివారులోని మాత శిశు ఆసుపత్రిలో ఇందిరా మమహిళా శక్తి ద్వారా ఏర్పాటు చేసిన క్యాంటిన్ ప్రారంభించారు. అనంతరం కోడంగల్ రోడ్డు మార్గంలోని ఎస్‌విఆర్ గార్డన్‌లో పలు మహిళ సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు.ఈ సందర్బంగా పట్టణంలోని 35మహిళ పొదుపు సంఘాలకు గాను రూ.23.92కోట్ల రుణాల చెక్కును అందజేశారు. ఈ సందర్బంహగా స్పీకర్ ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ మిగులు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని అప్పచెప్పితే పదేళ్ళ అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్టాన్ని అప్పులు చేసిందని దుయ్యబట్టారు. పదేళ్ళు రాష్ట్రాన్ని పాలించిన మాజీ సీఎం కేసిఆర్ రాష్ట్రంలోని వనరులను కొల్లగోట్టారని విమర్శించారు. రెండు సార్లు మాజీ సీఎం కేసిఆర్ అధికారాన్ని అప్పచెప్పితే రూ.7లక్షల కోట్ల అప్పులు మిగిల్చారని విమర్శించారు. బిఆర్ఎస్ పాలనపై విసుగెత్తిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి అధికారం ఇచ్చారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి



వచ్చేన తరువాత బిఆర్ఎస్ చేసిన అప్పులు నెలకు వేల కోట్లు చెల్లిస్తుందన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైన సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమాన్ని అపకుండా ముందుకు సాగుతున్నారని అన్నారు. వచ్చే మార్చి నాటికి అన్ని సంక్షేమ పథకాలను ప్రతిఇంటికి అందజేస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన ఆరు గ్యారంటీలో ఫించన్లు, మహలక్ష్మి ఉచిత ప్రయాణం, గృహజ్యోతి, గ్యాస్ సబ్సిడి, రైతు రుణమాఫి, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలు, విద్యారంగ అభివృద్ధికి ఏడాది రూ. 61వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. రైతు రుణమాఫిపై, రైతు భరోసపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంచి ప్రకటన చేయబోతున్నారని అన్నారు. రెండు లక్షల పైన ఉన్న రైతులకు త్వరలోనే రుణమాఫి చేస్తామన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి, స్థానిక ఎంఎల్‌ఎ బుయ్యాని మనోహర్‌రెడ్డి,తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ బాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్, డిసిసిబి వైస్ చైర్మన్ రవిందర్‌గౌడ్, సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, మున్సిపల్ మేనేజర్ విక్రమ్‌సింహరెడ్డి, మెప్మాఅధికారులు, కౌన్సిలర్‌లు పార్టీ నాయకులు పాల్గోన్నారు.

**వినాయక సూపర్ మల్టి స్పెషాలిటి ఆసుపత్రి ప్రారంభం**
తాండూరు ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యలు సేవలు అందించాలని రాష్ట్ర అసెంబ్లి స్పీకర్ ప్రసాద్‌కుమార్, మండలి చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డిలు సూచించారు. తాండూరు పట్టణంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్,ఆసుపత్రి మేనేజింగ్ డైరక్టర్ విఠల్ నాయక్ చెందిన వినాయక సూపర్ మల్టి స్పెషాలిటి ఆసుపత్రిని శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్, మండలి చీఫ్ విఫ్



పట్నం మహేందర్‌రెడ్డి, తాండూరు ఎంఎల్‌ఎ బుయ్యాని మనోహర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన పలు విభాగాలను పరిశీలించిన ప్రారంభించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మారుమూల తాండూరు ప్రాంతంలో వినాయక మల్టి స్పెషాలిటి ఆసుపత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ బాల్‌రెడ్డి, మున్సిపాలిటి చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్, స్థానిక కౌన్సిలర్‌లు, తాండూరు పట్టణానికి చెందిన ప్రముఖులు పాల్గోన్నారు.

## ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే హౌస్‌అరెస్ట్

**ప్రజాపక్షం/దుండిగల్ :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ వద్ద గల 125అడుగుల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించనున్న వర్ధంతి కార్యక్రమంతో పాటు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై ప్రభుత్వ అక్రమ కేసులు, అరెస్టులను నిరసిస్తూ చేపట్టనున్న నిరసన కార్యక్రమానికి బయలుదేరి వెళుతున్న ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పోలీసులు చేశారు. ఈ సందర్భంగ వారు ప్రజా ప్రతినిధులపై ప్రభుత్వం అవలంబిస్తున్న నియంతృత్వ ధోరణిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిర్బంధం చేస్తూ తమ పాలన ప్రజా పాలన అంటూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తుందని, కానీ ఆచరణకు సాధ్యం కానీ అబద్ధపు హామీలతో ప్రజల్లో ప్రభుత్వంపై పెరుగుతున్న అసంతృప్తిని తగ్గించలేరని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేయడాన్ని మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బిఆర్ఎస్ పార్టీ వదలబోదని, ప్రభుత్వం పాలనను మరిచి ప్రజలను మాయ చేయాలని చూస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్సీ ఎమ్మెల్యే ఇంటికి చేరుకొని ప్రభుత్వ తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు



**ప్రజాపక్షం/బోడుప్పల్:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి బోడుప్పల్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కార్పొరేటర్ పోగుల నర్సింహ రెడ్డి, కార్పొరేటర్ చీరాల నర్సింహ, అంబేద్కర్ సంఘం ఫౌండర్ రాపోలు శంకరయ్య, మాజీ అధ్యక్షుడు కామగళ్ల నర్సింహ, బోడుప్పల్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రాపోల్ ఉపేందర్, ప్రధాన కార్యదర్శి చంటి శీను, పాల్గొని పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటరానితనం రూపుమాపడానికి కృషి చేశారని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజల కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి పౌరుడు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ అంబేద్కర్ యువజన సంఘం సలహాదారులు చిన్న గళ్ళ కుమార్, రాపోల్ రామస్వామి, మీసాల కృష్ణ, చంటి కిషన్, మీసాల యాదగిరి, సంఘ సభ్యులు, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**అల్వాల్‌లో :** భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఓల్డ్ ఆల్వాల్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరివాడని పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి, బొబ్బిలి సురేందర్ రెడ్డి, సిఎల్ యాదగిరి, బలవంత రెడ్డి, ఉదయ్ కుమార్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**మల్కాజిగిరిలో:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పిలుపిచ్చారు. ఆనంద్‌బాగ్ కూడలిలో జరిగిన కార్యక్రమం లో కాంగ్రెస్ శ్రేణు లు వెంకటేష్ యా దవ్, సతీష్ కుమార్, బికె శ్రీనివాస్, గుండ నిరంజన్, ఆర్ ప్రసా ద్, జీవన్‌రెడ్డి, బాబు, సత్యనారాయణ, రాందాస్, సంతోష్ ముదిరాజ్, సంపత్ గౌడ్, నాగరాజు, రాంచందర్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్‌లోని మౌలాలిలో, చింతలబస్తీ





ప్రాంతాల్లో కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్ అంబేద్కర్‌కు నివాళులర్పించిన కార్యక్రమంలో బ్రహ్మయ్య, రాహుల్, చరణ్‌జిత్, రాహుల్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు. గౌతంనగర్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ మేకల సునీతా రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేకల రాము యాదవ్, సిద్ధి రాములు, నరహరి, బైరు అనిల్, నగేష్ గౌడ్, అనిత, వాసు, తదితరులు పాల్గొన్నారు. బిసికుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆనంద్‌బాగ్ చౌరాస్తాలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో బిసి కులాల ఐక్యవేదిక తెలంగాణా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొయ్యల కృష్ణమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కరణం గోపి, నవీన్ గౌడ్, తదితరులు ఘనంగా నివాళులర్పించారు.

**నవాబుపేట్‌లో :** సమ సమాజ నిర్మాణ దార్శనికుడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, పిఎసిఎస్ చైర్మన్ పోలీ సు రామ్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**ప్రజాపక్షం/నాగారం:** నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం నాగారం మున్సిపాలిటీకి చెందిన సెరినిటీ స్కూల్ టీచర్ రమణమ్మకు 60 వేల రూపాయల చెక్కును వజ్రేష్ యాదవ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత శిక్షణ

**ప్రజాపక్షం/మేడ్చల్ జిల్లా ప్రతినిధి :** మహిళల సాధికారితతో ఆర్థికంగా ఎదిగేందుకు సరైన శిక్షణ పొంది నాణ్యమైన ఉత్పత్తులు అందించాల్సి ఉంటుందని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సి.శివప్రసాద్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లాలోని 30 మంది మహిళలకు బ్లౌజ్ డిజైనర్, డిజిటల్ మార్కెటింగ్‌లలో నెల రోజుల పాటు ఉచిత శిక్షణను ఆయన ప్రారంభించారు. అభయ అసోసియేషన్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్, కెనరా బ్యాంక్ సం యుక్తంగా నిర్వహిస్తున్న ఈ ఉచిత శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నారు. మహిళలకు ప్రభుత్వం సరళమైన రుణ సదుపాయాన్ని సబ్సిడీపై అందిస్తోందన్నారు.

క్రీడ

## పింక్ బాల్ టెస్టులో
# డే 1 పూర్తి

### తొలి రోజు ఆసీస్‌దే పైచేయి!



అడిలైడ్ వేదికగా భారత్ ఆస్ట్రేలియాతో మధ్య జరుగుతున్న డే/నైట్ టెస్టులో తొలి రోజు ఆట ముగిసింది. తొలి రోజు ఆట పూర్తయ్యే సమయానికి ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 94 పరుగుల వెనకంజలో ఉంది. ప్రస్తుతం ఆసీస్ స్కోర్ 861. క్రీజులో నాథన్ మెక్స్వీనే (38 పరుగులు), మార్నస్ లబుషేన్ (20 పరుగులు) ఉన్నారు. భారత బౌలర్లలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఒక్కడికే తొలి రోజు వికెట్ దక్కింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులుకే ఆలౌటైంది. నితీశ్ కుమార్ రెడ్డి (42; 54 బంతుల్లో, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) టాప్ స్కోరర్. కేఎల్ రాహుల్ (37; 64 బంతుల్లో, 6 ఫోర్లు), శుభ్‌మన్ గిల్ (31; 51 బంతుల్లో, 5 ఫోర్లు), రవిచంద్రన్ అశ్విన్ (22; 22 బంతుల్లో, 3 ఫోర్లు), రిషభ్ పంత్ (21; 35 బంతుల్లో, 2 ఫోర్లు) ఫర్వాలేదనిపించారు. కెప్టెన్ రోహిత్ శర్మ (3 పరుగులు), స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి (7 పరుగులు) నిరాశ పర్చారు. యంగ్ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ (0) పరుగుల ఖాకా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్ 6 వికెట్లతో విజృంభించాడు. ప్యాట్ కమిన్స్ , స్కాట్ బొలాండ చెరో 2 వికెట్లు దక్కించుకున్నారు. 2024లో టెస్టుల్లో 50 వికెట్ల మార్క్ అందుకున్న తొలి బౌలర్‌గా స్టార్ పేసర్ బుమ్రా నిలిచాడు. ఉస్మాన్ ఖవాజాను ఔట్ చేసిన బుమ్రా ఈ రికార్డు నెలకొల్పాడు. అలాగే ఓ క్యాలెండర్ ఇయర్‌లో టెస్టులో 50వికెట్లు పడగొట్టిన మూడో భారత పేసర్‌గా బుమ్రా చరిత్రకెక్కాడు. అంతకుముందు ఈ ఘనత కపిల్ దేవ్, జహీర్ ఖాన్ మాత్రమే అందుకున్నారు. కాగా, 31 ఏళ్ల బుమ్రా ఈ ఏడాది ఆడిన 11 టెస్టులో 50 వికెట్లు నేలకూల్చాడు. ఎకానమీ రేటు 3 మాత్రమే ఉండడం గమనార్హం.

## సిరాజ్ అత్యుత్సాహం..

### లబుషేన్‌ను బంతితో కొట్టిన డిఎస్‌పి!

టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్ హద్దులు దాటాడు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్టల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా అడిలైడ్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో సిరాజ్ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించాడు. సహనం కోల్పోయి ప్రత్యర్థి బ్యాటర్ పైకి బంతిని విసిరేసాడు. సిరాజ్ చర్య పట్ల అంపైర్ కూడా ఆగ్రహం వ్యక్తం చేశాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.



**అసలేం జరిగిదంటే..?**

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ సందర్భంగా ఈ ఘటన చోటు చేసుకుంది. మహమ్మద్ సిరాజ్ వేసిన 25వ ఓవర్ నాలుగో బంతిని ఆడేందుకు ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ మార్నస్ లబుషేన్ నిరాకరించాడు. సిరాజ్ రనప్ పూర్తి చేసి బంతి వేసే క్రమంలో క్రీజు నుంచి పక్కకు తప్పుకున్నాడు. దాంతో తీవ్ర ఆగ్రహానికి గురైన సిరాజ్.. బ్యాటర్‌వైపు బంతిని విసిరేసాడు. దాంతో సహనం కోల్పోయిన లబుషేన్.. సిరాజ్‌తో వాగ్వాదానికి దిగాడు. ఫీల్డ్ అంపైర్ జోక్యం చేసుకొని ఇద్దరికి సర్ది చెప్పాడు. సిరాజ్‌ను మందలించాడు. సైట్ స్క్రీన్‌కు అడ్డంగా ఓ అభిమాని రావడంతో లబుషేన్ బ్యాటింగ్ చేసేందుకు నిరాకరించాడు. అయితే సిరాజ్ చేసిన పనిపై సర్వత్రా విమర్శలు వ్యక్త మవుతున్నాయి. హైదరాబాద్ డీఎస్పీ అయిన సిరాజ్ ఇలా క్రమశిక్షణ లేకుండా ప్రవర్తించడం సరికా దని మండిపడుతున్నారు. ఈ మ్యాచ్ అనంతరం నిబంధనల మేరకు సిరాజ్‌పై మ్యాచ్ రిఫరీ చర్యలు తీసుకునే అవకాశం ఉంది.



## ముగిసిన జాతీయ సబ్ జూనియర్ హాకీ

### మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీలకు వేదికగా హైదరాబాద్
### స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఏడాది కాలంలోనే సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడారంగంలో సమూల మార్పులు సాధించామని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు.ఈరోజు సికింద్రాబాద్ ఆర్ ఆర్ సి గ్రౌండ్ లో జరిగిన 14వ జాతీ య సబ్ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్ షిప్ ముగింపు ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పది సంవత్సరాల నుండి నిర్వీర్యం అయిపోయిన క్రీడారంగానికి జీవసత్వాలు కల్పించే దిశగా ఈ ఏడాది కాలంలో అనేక చర్యలు చేపట్టామని అన్నారు . హైదరాబాద్ ఖ్యాతిని పెంచేందుకు జాతీయ అం తర్జాతీయ పోటీలకు ఆతిథ్యం ఇస్తామని ఆయన తెలిపారు. ఒకవైపు మెగా టోర్న మెంట్లు నిర్వహిస్తూనే గ్రామీణ క్రీడాకారులకు చేయూతని అందిం చేందుకు సిఎం కప్ 20 24 ను నిర్వహిస్తున్నామని ఆయన తెలి పారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో దా దాపు 11 రోజు లపాటు 44 మ్యాచులు నిర్వహణ జరిగిందన్నారు. శుక్రవారం మధ్యప్రదేశ్ ఝార్ఖండ్ రాష్ట్రాల మధ్య జరిగిన ఫైనల్ పోటీలను ఆయన ప్రారం భించి,మ్యాచ్ ను తిలకించారు. ఫైనల్ లో నెగ్గిన జార్ఖండ్ జట్టుకు మూడు లక్ష ల రూపాయల నగదు బహుమతి, రెండో స్థానంలో నిలిచిన మధ్యప్రదేశ్ జట్టుకు 2 లక్షల రూపాయల పురస్కారం, మూడో స్థానంలో నిలిచిన మిజోరం జట్టుకు లక్ష రూపాయలు నగదు పురస్కారాన్ని స్పోర్ట్స్ అథారిటీ అందజే సింది. విజేతలకు ట్రోఫీతో పాటు మెడల్స్ ను బహుకరించారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వ క్రీడల సలహాదారులు ఎపి జితేందర్ రెడ్డి,మైనారిటీ వి ద్యాసంస్థల వైస్ చైర్మన్ ఫహీం ఖురేషి, హాకీ ఇండియా సెక్రెటరీ భోలేనాథ్ సింగ్ జి, కోశాధికారి శేఖర్ జె.మనోహరన్, సహా య కార్యదర్శి ఫిరోజ్ అన్సారి, సౌత్ సెంట్రల్ రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్ , తెలంగాణ హాకీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కొండా విజయకుమార్ భీమ్ సింగ్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## భారతీయ సిని చరిత్రలో పుష్పగాడి రికార్డ్

టాక్ ఆఫ్ ది నేషన్‌గా మారిన 'పుష్ప2' దేశవ్యాప్తంగా సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ సినిమాతో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, క్రియేటివ్ జీనియస్ సుకుమార్ ప్రేక్షకులకు సాలిడ్ ట్రీట్ ఇచ్చారు. ఇక ఈ సినిమాలోని కథ, బన్నీ నట విశ్వరూపం తో ప్రేక్షకులకు ఫుల్ మీల్స్ లభించాయి. ఇక ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర ఎవరూ ఊహించని రికార్డులను క్రియేట్ చేస్తోంది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా తొలి రోజు ఏకంగా రూ.294 కోట్ల వసూళ్లతో సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇప్పటివరకు ఏ ఇండియన్ సినిమా కూడా ఈ స్థాయిలో ఓపెనింగ్ కలెక్షన్స్ రాబట్టలేదని మేకర్స్ తెలిపారు. దీంతో అల్లు అర్జున్ ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. ఇక ఈ సినిమాకు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే, రాబోయే రోజుల్లో ఈ కలెక్షన్స్ మరింత పెరగడం ఖాయమని సినీ సర్కిల్స్ చెబుతున్నాయి. అటు హిందీ వర్షన్‌లోనూ ఈ సినిమా తొలిరోజు ఏకంగా రూ.72 కోట్ల వసూళ్లు సాధించి మరో రికార్డు క్రియేట్ చేసింది. ఇలా పుష్ప2 రికార్డులకు ఎసరు పెడుతుండటంతో, ఈ మూవీ ఎలాంటి విధ్వంసం క్రియేట్ చేస్తుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు.

రీల్

## పవర్ ప్యాక్డ్ యాక్షన్‌తో 'జాట్' టీజర్



టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని ప్రస్తుతం బాలీవుడ్ హీరో సన్నీ డియోల్‌తో ఓ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాకు 'జాట్' అనే ఇంట్రెస్టింగ్ టైటిల్‌ను మేకర్స్ ఫిక్స్ చేశారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నుండి మేకర్స్ తాజాగా ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ రివీల్ చేశారు. 'జాట్' చిత్ర టీజర్‌ను చిత్ర యూనిట్ రిలీజ్ చేశారు. ఈ టీజర్ ఆద్యంతం పవర్ ప్యాక్డ్ యాక్షన్ ఎపిసోడ్స్‌తో నింపేశాడు దర్శకుడు గోపీచంద్ మలినేని. యాక్షన్ హీరోగా తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ఉన్న సన్నీ డియోల్‌ను విధ్వంసకరంగా ప్రెజెంట్ చేస్తున్నాడు మన తెలుగు డైరెక్టర్. హీరో ఎలివేషన్ మొదలుకొని, ఆయన చేసే యాక్షన్ సీన్స్, ఆయన చెప్పే పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో ఈ టీజర్ సాలిడ్‌గా ఉంది. ఇక ఈ టీజర్‌లో థమన్ మరోసారి తనదైన మార్క్ పవర్‌ఫుల్ బీజీఎంతో ఇంప్రెస్ చేశాడు. ఇక జాట్ చిత్రంలో మరో నటుడు రణదీప్ హుడా విలన్ పాత్రలో నటిస్తున్నాడు. ఇక ఈ సినిమాలో వినీత్ కుమార్ సింగ్, రెజీనా కాసాండ్ర, సయామీ ఖేర్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థలు సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని 2025 ఏప్రిల్ నెలలో గ్రాండ రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అయ్యారు.





## సూపర్ కూల్ లుక్స్‌తో
# రామ్ ఫస్ట్ లుక్..

మన టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో రామ్ పోతినేని హీరోగా నటించిన చిత్రం డబుల్ ఇస్మార్ట్ తో ఈ ఏడాది పలకరించిన సంగతి తెలిసిందే. మరి ఈ సినిమా అనుకున్న రేంజ్ లో సక్సెస్ కాకపోవడంతో రామ్ కం బ్యాక్ కోసం ఇపుడు తన ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక ఈ సినిమా తర్వాత తాను తన కెరీర్ 22వ సినిమా దర్శకుడు మహేష్ తో అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి తో సాలిడ్ డెబ్యూ అందుకున్న ఈ యువ దర్శకుడు కాంబినేషన్ లో రీసెంట్ గా అనౌన్స్ చేశారు. మరి దీని నుంచి రామ్ పై లేటెస్ట్ గా ఒక సూపర్ కూల్ ఫస్ట్ లుక్ పోస్టర్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో రామ్ సాగర్ అనే పాత్రలో నటిస్తుండగా ఒక సైకిల్, దానితో ఒక సింపుల్ లుక్ లో రామ్ జోవియల్ గా కనిపిస్తున్నాడు. మరి ఈ సాగర్ మీలో ఒకడు అంటూ పోస్ట్ చేశారు. మరి ఈ సినిమా ఎలాంటి ఎంటర్టైన్మెంట్ ఇస్తుందో చూడాలి. ఇక ఈ చిత్రానికి మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తుండగా షూటింగ్ పనులు జరుగుతున్నాయి.



## చిరంజీవితో సుకుమార్ టీం , నిర్మాతలు

టాలీవుడ్ ప్రెస్టీజియస్ సీక్వెల్ మూవీ 'పుష్ప2' ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర తాండవం చేస్తోంది. ఈ సినిమాతో ఐకాన్ అల్లు అర్జున్ తన యాక్టింగ్‌తో వేరే లెవెల్ ఎక్స్‌పీరియెన్స్ అందించాడని అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక ఈ సినిమాను జీనియస్ డైరెక్టర్ సుకుమార్ మలిచిన తీరుకి ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. 'పుష్ప2' మూవీకి అన్ని చోట్ల పాజిటివ్ రెస్పాన్స్ వస్తుండటంతో మేకర్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో చిత్ర దర్శకుడు సుకుమార్, మైత్రీ నిర్మాతలు రవి, నవీన్, సీఈవో చెర్రీ మెగాస్టార్ చిరంజీవిని కలిశారు. మెగాస్టార్ ఆశీస్సులు తీసుకున్న 'పుష్ప2' టీమ్‌కి చిరంజీవి తన బెస్ట్ విషెస్ తెలిపారు. తెలుగు సినిమా స్థాయిని మరింత ముందుకు తీసుకుళ్తున్నందుకు సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఈ ఫోటో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఇక సుకుమార్ తన నెక్స్ట్ చిత్రాన్ని గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌తో చేయనున్నాడు. ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్టు పనులను త్వరలోనే ప్రారంభించనున్నాడు.

## 'బ్రాహ్మణ వెల్లెముల'తో...
# లక్ష ఎకరాలకు సాగునీరు

### *ప్రాజెక్టును పరిశీలించిన మంత్రులు ఉత్తమ్, కొమటిరెడ్డి, పొన్నం ప్రభకర్



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** నల్లగొండ జిల్లాలో కరువు ప్రాంతంగా తాండవం చేస్తున్న తరుణంలో ఉదయ సముద్రం ద్వారా లక్ష ఎకరాలకు సాగు నీరు అందించే బ్రాహ్మణవెల్లెముల ప్రాజెక్టు కు శ్రీకారం చుట్టడం చారిత్రక ఘట్టమని రాష్ట్ర నీటి పారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా పర్యటన సందర్భంగా శుక్రవారం అయన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫి శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి,రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నాల ప్రభాకర్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి లతో కలిసి నార్కట్ పల్లి మండలం, బ్రాహ్మణ వెల్లెముల బాలెన్సింగ్ రిజర్వాయర్ ను సందర్శించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్న బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు పైలాన్ ను, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద నిర్వహించనున్న పూజా కార్యక్రమాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మీడియా తో ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలల ప్రాజెక్టుగా అభివర్ణించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి శనివారం బ్రాహ్మణవెల్లెముల ప్రాజెక్టుకు ఉదయ సముద్రం నుండి బ్రాహ్మణ వెల్దములకు 0.3 టిఎంసి నీటిని విడుదల చేయనున్నారని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ కు నిధులు, అనుమతులు, టెక్నికల్ శాంక్షన్ అన్నింటిని యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేస్తామని, వారం రోజుల్లో 50 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకుగాను మిగిలిపోయిన 730 ఎకరాల భూసేకరణ కూడా పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాగు నీరు ఇస్తామని ,ఈ ప్రాంతంలో మొదటి విడుతన 50వేల ఎకరాలకు సాగునీరు రావడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని ప్రాజెక్టుల పూర్తికి కంకణం కట్టుకున్నామని, ప్రత్యేకించి నల్లగొండ జిల్లా ను సస్యశ్యామలం చేసే ఎస్ఎల్ బిసీ టన్నెల్ పనులు పూర్తిచేస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభమైన బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు గత ప్రభుత్వ కాలంలో అసలు పట్టించుకోలేదని, ఇప్పుడు కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రాజెక్ట్ పూర్తి కావడం సంతోషంగా ఉందని ,పూర్తి ఎడారి ప్రాంతమైన బ్రాహ్మణ వెల్లెముల చుట్టుపక్కల 1500 ఫీట్లలో బోర్లు వేసిన చుక్క నీరు పడలేదని, అలాంటిది ఇప్పుడు ప్రాజెక్టులోకి నీరు వస్తే చుట్టుపక్కల బోర్లు రీఛార్జ్ అయ్యి 2 పంటలు పండడానికి అవకాశం ఉందని, అలాంటి ప్రాజెక్టుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టుకు పూర్తి సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ,జిల్లా ప్రాజెక్టుల సిఈ అజయ్ కుమార్, సిఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డిఓ అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మంత్రి హామీతో ఆటో కార్మికుల
# సమ్మె తాత్కాలిక విరమణ

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు, ఆటో యూనియన్ల జెఎసి నేతలు ప్రకటన
### 10వ తేదీ నాటికి ఆటో యూనియన్ల జెఎసితో చర్చలు జరుపుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ





**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఆటో కార్మికుల సమస్యల పరిష్కరిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీతో శనివారం నిర్వహించతలపెట్టిన రాష్ట్రవ్యాప్త ఆటో కార్మికుల సమ్మెను తాత్కాలికంగా విరమించినట్లు ఆటో యూనియన్ జెఎసి నేతలు ప్రకటించారు. హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో మగ్దూంభవన్‌లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావును ఆటో యూనియన్ జెఎసి కన్వీనర్ బి.వెంకటేశం (ఎఐటియుసి), పి.శ్రీకాంత్ (సిఐటియు), వి.ప్రవీణ్ (టియుసిఐ), వి.మారయ్య (బిఆర్‌టియు), ఎ.సత్తిరెడ్డి (టిఎడిఎస్), ఎం.ఎ.సలీం (యుటిఎడబ్ల్యుఎ), సి.హెచ్.జంగయ్య, ఎస్.అశోక్, ఎం.డి.ఉమర్‌ఖాన్, శ్రీనివాస్, సి.హెచ్.బాలనర్సింహ్మ తదితరులు కలిసి వారి పలు డిమాండ్లను వివరించారు. తమ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని సాంబశివరావును వారు కోరారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు స్పందించి మంత్రి పొన్నం ప్రభాకర్‌తో చర్చించారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని, అసెంబ్లీ సమావేశాల సందర్భంగా 10వ తేదీ లోపు ఆటో యూనియన్ నేతలతో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు హామీ ఇచ్చారు. దీంతో సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు కూనంనేని సాంబశివరావుతో పాటు జెఎసి నేతలు ప్రకటించారు. ఈ చర్చలలో ప్రజాప్రతినిధులుగా తనతో పాటు, ఎంఎల్‌సి కోదండరామ్, ఆటో యూనియన్ జెఎసి నాయకులు పాల్గొని సామరస్యపూరిత వాతావరంలో చర్చలు జరుపుకుంటామని కూనంనేని సాంబశివరావు ఈ సందర్భంగా విశ్వాసం వ్యక్తం చేశారు. ఆటో కార్మికుల సమస్యలు అనేకం ఉన్నప్పటికీ వాటిలో కొన్నింటికైనా పరిష్కారం లభిస్తున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. అవసరమైతే సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి దగ్గరికి కూడా వెళ్ళి చర్చలు జరుపుతామని సాంబశివరావు తెలిపారు. ఆటో కార్మికులు మహాలక్ష్మి పథకాన్ని తీసివేయాలని కోరడం లేదని, కానీ వారికి సంవత్సరానికి రూ.15 వేల ఆర్థిక సాయం చేయాలని, 50 ఏళ్లు నిండిన కార్మికులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని, వారి సంక్షేమం కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తదితర హామీలను పూర్తి చేయాలని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు.

## ఎవరికీ భయపడొద్దు

(మొదటి పేజీ తరువాయి)





నేరస్తులు, కబ్జాదారులతో ఫ్రెండ్లీగా ఉండటం కాదన్నారు. సమాజంలో అత్యధికంగా కష్టపడేది పోలీసులు అని, అత్యంత విమర్శలు ఎదుర్కునేది కూడా పోలీసులే అన్నారు. కొంతమంది పోలీసుల వలన అలాంటి చెడ్డ పేరు వస్తుందని.. పోలీసు శాఖపై ఉన్న చెడ్డ పేరును తొలగించుకోవాలని తెలిపారు. పోలీసులు ఎవ్వరికీ భయపడాల్సిన పనిలేదని, ప్రోటోకాల్స్ ఎంతవరకు పాటించాలో అంతే పాటించాలని సూచించారు. ఎవరైనా పోలీస్ స్టేషన్ కు వచ్చి హడావిడి చేయాలి అనుకుంటే ముందు వారిని లోపల వేయండని.. అలాంటి వారిని ఉపేక్షించేది లేదని వెల్లడించారు. ఏదైనా సమస్యలు వస్తే డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటాడని, ఎలాంటి సమస్యలైనా.. పరిష్కారాలు, సలహాలు, సూచనలు ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని సిఎం రేవంత్ రెడ్డి పోలీసు శాఖకు హామీ ఇచ్చారు. పోలీస్ శాఖలో దాదాపు15 వేల నియామక పత్రాలు అందించామన్నారు. డిసెంబర్ 6 హోంగార్డ్స్ రైజింగ్ డే సందర్భంగా జనవరి నుంచి హోమ్ గార్డుల దినభత్యాన్ని రూ.921 నుంచి రూ.1000కి పెంచుతున్నట్లు హోంగార్డులకు శుభవార్త చెప్పారు. అంబేడ్కర్ సాక్షిగా తెలంగాణ ప్రజలకు ఏడో గ్యారంటీగా స్వేచ్ఛను అందించామన్నారు.ట్రాన్స్ జెండర్స్ పై గత ప్రభుత్వాలు మానవీయ కోణంతో వ్యవహరించకపోవడం వల్ల వారు నిరాదరణకు గురయ్యారు.ఈ ప్రభుత్వం ట్రాన్స్ జెండర్స్ ను ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని 15 మందిని ట్రాఫిక్ విభాగంలో నియమించేందుకు నియామక పత్రాలు సైతం అందించామన్నారు. స్కూల్స్, కాలేజీల్లో డ్రగ్స్ సంబంధిత వాటిని గుర్తించేందుకు యాజమాన్యాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.

**తెలంగాణ విపత్తు నిర్వహణ దళంను ప్రారంభించిన సిఎం...**

తెలంగాణలో జాతీయ విపత్తు స్పందన దళం(ఎన్‌డిఆర్‌ఎఫ్) తరహాలో రాష్ట్ర విపత్తు స్పందన దళం రంగం(ఎస్‌డిఆర్‌ఎఫ్) అందుబాటులోకి రానుంది. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్ర విపత్తు నిర్వహణ దళాన్ని సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం ట్యాంక్‌బండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్‌డిఆర్‌ఎఫ్‌ను ప్రారంభించారు. భారీ అగ్ని ప్రమాదాలు, వరదలు, భూకంపం వంటి విపత్తులు సంభవించినప్పుడు అత్యవసర సహాయ చర్యలు చేపట్టడానికి ఈ దళం అన్ని వేళలా సిద్ధంగా ఉంటుంది. తెలంగాణ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో దాదాపు 2000 మంది సిబ్బందితో ఇది ఏర్పాటు కానుంది. అగ్నిమాపకశాఖలోని ఫైర్‌స్టేషన్లు ఇక నుంచి ఎస్డీఆర్ఎఫ్ స్టేషన్లుగా మార్పు చెందనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 137 ఫైర్‌స్టేషన్లలోని దాదాపు వెయ్యి మంది సిబ్బందితో పాటు తెలంగాణ ప్రత్యేక పోలీసు విభాగానికి చెందిన పది కంపెనీలతో కూడిన 1000 మంది సిబ్బంది ఈ దళంలో విధులు నిర్వర్తించనున్నారు. ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది కోసం కొత్తగా 20 బస్సులు, ట్రక్కులు, బొలేరోల తో పాటు 40 వాటర్‌బోట్లు కొనుగోలు చేశారు. కాగా వీటన్నిటిని కాసేప టి క్రితం సీఎం ఆవిష్కరించారు. అగ్నిప్రమాదాల్లో సహాయ చర్యల కోసం సిబ్బందికి శిరస్త్రాణాలు, చేతి గ్లౌజు, కంటి అద్దాలు, రెఫ్లెక్టివ్ , సేఫ్టీషూ, మెడికల్ ఫస్ట్ రెస్పాండర్కిట్లను కూడా సమకూర్చారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్త, డిజిపి డాక్టర్ జితేందర్, ఇంటెలిజెన్స్ చీఫ్ శి వధర్‌రెడ్డి, ఫైర్ డిజిపి వై.నాగిరెడ్డి, పోలీసు కమిషనర్ సివి ఆనంద్‌ల, మేయర్ విజయలక్ష్మి తో పాటు పలువురు అధికారులు, నేతలు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ ఎఇకి 19 బ్యాంక్ లాకర్లు

(మొదటి పేజీ తరువాయి)

బంధువుల పేర్లపై ఉన్నాయని దర్యాప్తులో తేలింది. నికేష్‌కుమార్ పేరుపై ఉన్న రెండు లాకర్లను ఎసిబి అధికారులు శుక్రవారం తెరిచారు. ఇందులో ఉన్న రెండు కిలోల బంగారు ప్లాటీనం, డైమండ్స్ ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.రెండు కోట్ల వరకు ఉంటుందని అంచనా. ఇక బినామీ పేర్లపై ఉన్న 17 బ్యాంక్ లాకర్లను తెరవాల్సి ఉంది. కోర్టు అనుమతితో త్వరలో వీటిని కూడా తెరిచి పరిశీలిస్తే నికేష్ కుమార్ లాకర్ల మొత్తం భాగోతం బయటపడుతుంది.వారం రోజుల క్రితమే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నికేష్‌కుమార్‌కు చెందిన 19 ప్రాంతాల్లో ఎసిబి అధికారులు దాడులు నిర్వహించి సోదాల్లో 5 ఇళ్ల స్థలాలు, 6.5 ఎకరాల వ్యవసాయ భూమి, 6 ప్లాట్లు, 2 వాణిజ్య స్థలాలకు సంబంధించిన ఆస్తి పత్రాలు లభ్యమయ్యాయి. సోదాల్లో నికేష్‌కుమార్ చర, స్థిరాస్తులను గుర్తించారు. వీటి విలువ బహిరంగ మార్కెట్లో సుమారు రూ.100 కోట్ల అని తేలింది. 2013 లో ఉద్యోగం పొందిన ఆయన వివిధ ప్రాంతాల్లో పనిచేశారు. నీటిపారుదల శాఖలో ఎఇగా పనిచేస్తున్న నిఖేశ్ కుమార్ బఫర్‌జోన్ పరిధిలోని నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇచ్చారు.ఈ క్రమంలోనే బఫర్ జోన్‌లో భవన నిర్మాణం కోసం ఎన్‌ఒసి జారీ చేసేందుకు నికేష్‌కుమార్ ఓ వ్యక్తి నుంచి లంచం డబ్బులు తీసుకుంటుండగా ఈ ఏడాది మే 30న ఎసిబి అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన విషయం తెలిసిందే. తాజాగా అతని అక్రమాస్తులపై నిఘా పెట్టిన ఎసిబి అధికారులు వరుస దాడులు చేశారు. కేసు ఇంకా దర్యాప్తులో ఉందని ఎసిబి అధికారులు తెలిపారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com